www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20

జగిత్యాల

శనివారం | 12-8-2017



ధర్మపురిలో గోదావరి వద్ద భక్తులు

ధర్మపురిలో శ్రావణ సందడి

- ఆలయాల్లో భక్తుల పూజలు

- ధర్మపురి 20

మా వాళ్లను కాపాడండి

- ఐదు మాసాలుగా జీతాల లేవట..
- తిండి లేక ఇబ్బందులు పడుతున్నారు
- మా కుటుంబసభ్యులు ఇంటికి క్షేమంగా వచ్చేలా చూడండి
- ఒమన్ బాధితుల కుటుంబసభ్యుల వేడుకోలు
- కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు
- జీతం లేకుండానే ఇంటికి చేరిన కొందరు బాధితులు

కూలీనాలీ చేసుకుని బతికేవాళ్లం. ఒమన్‌కు పోతే మంచి జీతంతో పాటు మా కుటుంబాలు బాగు పడతాయనుకున్నాం. ఏడెనిమిది సంవత్సరాలుగా అక్కడికే పోతుండ్రు. తక్కువ జీతమైనా కంపెనీ బాగుందని వెళ్తే ఇప్పుడు కంపెనీ యాజమానులు మా వాళ్లను మోసం చేసిండ్రు. ఐదు మాసాలుగా జీతాలు ఇస్తలేరట. తినడానికి తిండి లేక ఇబ్బందులు పడుతున్నారు. రెక్కల కష్టాన్ని నమ్ముకున్నోళ్లం. మా కష్టం మాకు వచ్చేలా చూడండి.. అంటూ ఒమన్ బాధితుల కుటుంబ సభ్యులు అధికారులను వేడుకుంటున్నారు. శుక్రవారం జగిత్యాల కలెక్టరేట్‌కు తరలివచ్చారు. కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో ఏవోకు వినతిపత్రం ఇచ్చి ప్రభుత్వానికి నివేదికలు పంపాలంటూ అధికారులను వేడుకున్నారు.



కలెక్టరేట్‌కు తరలివచ్చిన ఒమన్ బాధిత కుటుంబ సభ్యులు



ఏవోతో బాధలు చెప్పుకుంటున్న బాధిత కుటుంబీకులు

u ఆంధ్రజ్యోతి, జగిత్యాల 9

స్వచ్ఛతకు మారుపేరు

- జాతీయ స్థాయి అవార్డుకు ఎంపిక
- జిల్లాకే ఆదర్శం అంబారిపేట పాఠశాల

20

- కథలాపూర్



జాతీయస్థాయి అవార్డుకు ఎంపికైన అంబారిపేట పాఠశాల

రుణం తీరలేదు

- అందని నాలుగో విడత రుణమాఫీ నిధులు
- రెన్యువల్ చేసుకోవాలంటున్న బ్యాంకర్లు
- గడువు దాటితే రాయితీ కోల్పోనున్న రైతులు

నాలుగో విడత రుణమాఫీ నిధులు విడుదల చేస్తున్నట్లు ప్రభుత్వం గతంలోనే ప్రకటించినా అన్నదాతల రుణం తీరడం లేదు. ఇప్పటికీ జిల్లాలోని రైతులకు సుమారు రూ.16 కోట్ల మేర రుణమాఫీ నిధులు అందాల్సి ఉంది. మాఫీ డబ్బులు వస్తాయని ఎదురుచూస్తున్న అన్నదాతలకు రుణం అసలుతోపాటు వడ్డీ కట్టి రెన్యువల్ చేసుకోవాలని బ్యాంక్ అధికారులు చెబుతున్నారు. రుణం తీసుకుని సంవత్సరం దాటితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలిచ్చే రాయితీలను కోల్పోవాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు.

- జగిత్యాల అగ్రికల్చర్

9



బ్యాంకులో రుణాల కోసం వేచిఉన్న అన్నదాతలు

గడువులోగా మిషన్ భగీరథ పనులు పూర్తి చేయాలి

3

- భూసేకరణ పనులు వేగవంతం చేయండి
- అధికారులతో కలెక్టర్ శరత్

తూనికలు, కొలతలలో మోసాలకు పాల్పడితే

కఠిన చర్యలు

● ఎస్ విజయ్‌కుమార్, జిల్లా లీగల్ మెట్రోలజీ అధికారి, రాజన్న సిరిసిల్ల



ఇంటర్వ్యూ

సిరిసిల్ల రూరల్ : "రాజన్న సిరిసిల్ల జిల్లాలో తూనికలు, కొలతలలో తేడాలపై తనిఖీలు ముమ్మరం చేశాం.. వ్యాపార వాణిజ్య సముదాయాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రేషన్ గోదాములు, బంగారు దుకాణాలు, పెట్రోలు బంక్‌ల తో పాటు గ్యాస్ ఏజెన్సీలపై దాడులు చేశాం.. ఇప్పటి వరకు 300ల కేసులను నమోదు చేసి జరిమానాలు కూడా విధించాం. వాణిజ్య, వ్యాపార సముదాయాల్లో విక్రయించే ప్రతి వస్తువును ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి. ప్రతి వస్తువుపైనా కంపెనీ సంబంధించిన డిక్లరేషన్‌తో పాటు పూర్తి ఆడ్రస్ ఉంటేనే వ్యాపారులు విక్రయించాలి.. అలా లేకుండా విక్రయిస్తే చర్యలు తీసుకుంటున్నాం" అంటూ ఎస్ విజయ్ కుమార్ జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి : తూనికలు, కొలతలపై ఏవిధంగా తనిఖీలు చేస్తున్నారు.?

అధికారి : జిల్లా వ్యాప్తంగా తూనికలు కొలతలపై నిత్యం తనిఖీలు నిర్వహిస్తున్నాం. ఇప్పటి వరకు 300లకు పైగా కేసులు నమోదు చేసి జరిమానాలు విధించాం. స్టాంప్ ఫీజు కింద రూ. 4 లక్షల 20 వేల 785 వసూలు చేశాం. కేసులలో రాజీ రుసుము కింద రూ. 2లక్షల 81 వేల 375 వసూలు చేశాం.

ఆంధ్రజ్యోతి : కాంటాలు, కొలతల పాత్రలపై సీల్ వేస్తున్నారా ?

అధికారి : వాణిజ్య వ్యాపార సముదాయాలతో పాటు రేషన్ గోదాములు, దుకాణాలతో పాటు బంగారు దుకాణాలలో తూకాలు, కొలతలకు వినియోగించే వాటిని తనిఖీలు చేస్తున్నాం. మోసాలకు పాల్పడితే యజమానులపై కేసులు నమోదు చేస్తున్నాం. సీల్ లేని వాటికి సీల్ వేసి అందిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : బంకుల్లో డీజిల్, పెట్రోల్ కొలతల్లో తేడాల మాటేమిటి.?

అధికారి : జిల్లాలో ఉన్న పెట్రోల్ బంకుల్లో ప్రతినెలా తనిఖీలు చేసి కొలతల్లో తేడాలను గుర్తిస్తున్నాం. మేము ఆకస్మిక దాడులు చేయడంతో పాటు వినియోగదారులతో పెట్రోల్, డీజిలను డబ్బాల్లో కొనుగోలు చేయించి తక్కువ వస్తే యజమానులపై కేసులు నమోదు చేస్తున్నాం.

డ్యాన్స్‌పై

యువత మక్కువ

● ప్రోత్సహిస్తున్న స్టైల్ డ్యాన్స్ అకాడమీ ● 40 మందికి ఉచిత శిక్షణ



క్లాసిక్ డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

వేములవాడ టౌన్: డ్యాన్స్‌పై యువత మక్కువ పెంచుకుంటున్నారు. క్లాసికల్, హిపాప్, బ్రేక్, వెస్టర్న్, ఫోక్ డ్యాన్స్‌లను నేర్చుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. యువత అభిరుచికి అనుగుణంగా డ్యాన్స్ మాస్టర్‌లు యువతకు, చిన్నారులకు ప్రత్యేక శిక్షణను ఇస్తున్నారు. సుమారు 40 మంది విద్యార్థులకు డ్యాన్స్ మాస్టర్ హరీష్ ఉచిత శిక్షణను అందిస్తున్నాడు. వేములవాడ పట్టణం లోని సినారె కళామందిర్‌లో సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు విద్యార్థులకు వివిధ పలు డ్యాన్స్‌ల్లో మెళకువలను నేర్పుతున్నారు. ఉచితంగా శిక్షణ ఇప్పిస్తున్నారు. శిక్షణ అందించడంపై పలువురు డ్యాన్స్ మాస్టర్‌ను అభినందిస్తున్నారు. విద్యార్థులకు ముందుగా డ్యాన్స్‌పై ఆసక్తిని గమనించి వారికి ఏ డ్యాన్స్‌పై ఇష్టం ఉంటుందో వాటిపైన శిక్షణను ఇప్పిస్తున్నారు. డ్యాన్స్ చేసేటప్పుడు బాడి లాంగ్వేజ్‌ను, ఎక్స్‌ప్రెషన్స్ ఎలా ఇవ్వాలని విద్యార్థులకు ప్రయోగపూర్వకంగా చూపించడంతో వారికి తొందరగా నేర్చుకునేందుకు వీలుగా ఉంటుందని చెబుతున్నారు. స్టైల్ డ్యాన్స్ అకాడమీ నుంచి ఇద్దరు విద్యార్థులు ఢీ జోడి కార్యక్రమంలో సైడ్ డ్యాన్సర్లుగా ఎంపికయ్యారు.

● వెస్ట్రన్ డ్యాన్స్‌లపై మొగ్గు..

ప్రస్తుతం యువత ఎక్కువగా హిపాప్, బ్రేక్ వంటి వెస్టర్న్ డ్యాన్స్‌లపై మొగ్గు చూపుతున్నారు. స్టైల్ అకాడమీకి చెందిన నవీన్, లక్ష్మణ్‌లు ఇద్దరూ ఢీ జోడీలో సైడ్ డ్యాన్సర్లుగా ఎంపిక కావడంతో ఎక్కువ మంది విద్యార్థులు డ్యాన్స్‌వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రస్తుతం ఎక్కువగా హిపాప్ డ్యాన్స్‌కు ఎక్కువగా డిమాండ్ ఉండటంతో ఎక్కువ మంది విద్యార్థులు ఈ డ్యాన్స్‌పై ఆసక్తి చూపుతున్నారని డ్యాన్స్ మాస్టర్‌లు చెబుతున్నారు.

● బాలికలకు ప్రత్యేక శిక్షణ..

స్టైల్ అకాడమీలో బాలికలు, యువతులు కూడా ఉండటంతో మహిళ డ్యాన్స్ మాస్టర్ మౌనికతో ప్రత్యేక శిక్షణను ఇప్పిస్తున్నారు. సుమారు 18 మంది బాలికలు, చిన్నారులు, యువతులు ప్రతి రోజు డ్యాన్స్ నేర్చుకునేందుకు అకాడమీకి వస్తున్నారు. ఇందులో సీనియర్ గర్ల్స్, సీనియర్ బాయ్స్, జూనియర్ గర్ల్స్, జూనియర్ బాయ్స్‌లుగా ఏర్పాటు చేసి డ్యాన్స్ నేర్పిస్తున్నారు. గర్ల్స్ ఆరుగురు విద్యార్థులు క్లాసికల్ డ్యాన్స్ నేర్చుకుంటున్నారు. వారికి మౌనిక ప్రత్యేక శిక్షణను ఇస్తోంది.



ఉచితంగా శిక్షణ ఇస్తున్నాం...

● అన్నారం హరీష్, డ్యాన్స్ మాస్టర్ స్టైల్ అకాడమీ



ప్రతిరోజు 40 మందికి డ్యాన్స్ పై శిక్షణ ఇస్తున్నాం. విద్యార్థులు మొదట ఐదు గురు మాత్రమే వుండే వారు. ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య పెరిగింది. గత 9 సంవత్సరాలుగా డ్యాన్స్ చేస్తు మాస్టర్‌గా పని చేస్తున్నాను. ఎక్కువగా హిపాప్, బ్రేక్,వేస్టర్న్ డ్యాన్స్‌లను ఇష్ట పడుతున్నారు.

రాబోయే 'ఢీ' ప్రోగ్రాంకు కాంటెస్టెంట్‌గా వెళ్తాను..

● కీసరి లక్ష్మణ్, ఢీ జోడీ సైడ్ డ్యాన్సర్



ఢీ జోడి కార్యక్రమంలో సైడ్ డ్యాన్సర్‌గా ఎంపికయ్యాను. ఢీ జోడి కార్యక్రమంలో చాలా నేర్చుకున్నాను. ప్రస్తుతం రాబోయే ఢీ ప్రోగ్రాంకు కంటె స్టెంట్‌గా వేళ్లేందుకు ప్రయ త్నం చేస్తున్నాను. మా మాస్ట ర్ హరీష్ చాలా బాగా శిక్షణ ఇస్తున్నారు. కచ్చితంగా ఢీ జోడిలోకి వేళ్లేందుకే ప్రతి రోజు రిహార్సల్ చేస్తున్నాను.

డ్యాన్స్ అంటే ఇష్టం..

● అక్షయ, డ్యాన్స్ విద్యార్థి, వేములవాడ



నాకు డ్యాన్స్ అంటే చాలా ఇష్టం. ప్రతి రోజు క్రమం తప్పకుండా డ్యాన్స్ క్లాసుకు వస్తాను. నేను క్లాసిక్ డ్యాన్స్ నేర్చుకుంటున్నాను. మా మా స్టర్ మౌనిక క్లాసిక్ డ్యాన్స్‌పై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. గణేష్ వేడుకల్లో ప్రోగ్రాంలు చేసేందుకు రిహార్సిల్ చేస్తున్నాం.

కొండగట్టు ఆలయ సమాచారం

కొండగట్టు శ్రీఆంజనేయస్వామి దేవస్థానంలో పూజల వివరాలు

మల్యాల:

1) ఉదయం 4 గంటలకు సుప్రభాతం
2) ఉదయం 4 గంటల నుంచి 5గంటల 30 నిమిషముల వరకు ఆరాధన
3) ఉదయం 5.30 నిమిషముల నుంచి 6 వరకు బాల బోగ నివేదన, హారతి అనుసంధానం.
4)ఉదయం 6 నుంచి సాయంత్రం 4 వరకు ధర్మదర్శనం.
5)ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ఆర్జిత సేవలు, నిత్యహారతులు, అభిషేకాలు, అష్టోత్తర శతనామార్చన, సత్యనారాయణస్వామి వ్రతాలు.
6)మధ్యాహ్నం 12గంటల నుంచి 12గంటల 30 నిమిషముల వరకు మహానివేదన, రాజబోగం.
7) మధ్యాహ్నం 12గంటల 30 నిమిషముల నుంచి ఒంటిగంట 30 నిమిముల వరకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ.
8) మధ్యాహ్నం ఒంటి గంట 30 నిమిషముల నుంచి సాయంత్రం



4గంటల 30 నిమిషముల వరకు అష్టోత్తర శతనామార్చన, ధర్మదర్శనం.
9)సాయంత్రం 4గంటల 30 నుండి 6గంటల వరకు స్వామి వారి ఆరాధన, నివేదన అనుసందానం.
10) సాయంత్రం 6నుంచి రాత్రి 8గంటల వరకు ధర్మదర్శనం, కుంకుమార్చన.
11) రాత్రి 8గంటల 30 నిమిషములకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ, కవట బందనం, ఆలయం మూసివేత.

సర్వీస్ రూల్స్ లేక కుంటుపడిన విద్యా వ్యవస్థ

● బోయన్నగారి నారాయణ, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

సిరిసిల్ల టౌన్ : ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్య 18 సంవత్సరాల నుంచి న్యాయస్థానంలో ఉండడం మూలంగా రాష్ట్రంలోని విద్యా వ్యవస్థ కుంటుపడింది. దీని మూలంగా విద్యా వ్యవస్థలో పదోన్నతులకు అవకాశం లేకుండా పోయింది.మండల విద్యాధికారి, జూనియర్ కళాశాలల అధ్యాపకులు, ఉప విద్యాధికారులు, ఎడ్యూకేషన్ అధికారులు, డైట్ కళాశాలఅధ్యాపకులు, ప్యానల్ గ్రేడ్ హెడ్‌మాస్టర్స్‌గా పదోన్నతులు పొందే అవకాశం లేకుండా పోయింది. ప్రభుత్వ పాఠశాలల, పంచాయతీ రాజ్ ఉపాధ్యాయుల మధ్య పదోన్నతుల గొడవలు న్యాయస్థానంలో ఉండడం ప్రభుత్వాలు చొరవ తీసుకోలేకపోవడం మూలంగా ఉపాధ్యాయుల్లో నైరాశ్యం నెలకొంది. ఉపాధ్యా యులుగా ప్రారంభమైన జీవితం అదే కేడర్‌లోనే పదవీ విరమణ పొందుతున్నారు.ఉపాధ్యాయుల జీవితాల్లో ఎలాంటి ఎదురుఒదుగు లేకపోవడం వలన వృత్తిపరమైన జీవితం సంతృప్తి కరంగా ఉండడం లేదు. పర్యవేక్షణ చేయాల్సిన డీఈవో, జేఎల్ఎస్ పోస్టులు ఖాళీగానే కొనసాగడంతో పర్యవేక్షణ కరువైంది. ఇప్పటికైనా ప్రభుత్వాలు చొరవ తీసుకొని ఉమ్మడి సర్వీస్ రూల్స్‌పై కోర్టుల పేరుతో కాలయాపన చేయకుం డా విద్యావ్యవస్థను బాగుపరచాల్సిన బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలి.



ఉద్యోగ వాయిస్

మూనాళ్ల ముచ్చటేనా?

● రోడ్డు భద్రతపై అనుమానాలు
● పట్టించుకోని అధికారులు



కొద్దిపాటి వర్షానికే కోతకు గురైన సైడ్‌బర్మ్



వెల్గటూర్‌లో కొట్టుకుపోయిన సైడ్‌బర్మ్

వెల్గటూర్: వెల్గటూర్ నుంచి కల్లెడ వరకు నిర్మిస్తున్న డబుల్ రోడ్డు భద్రతపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. 14 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో వెల్గటూర్ నుంచి జగిత్యాల మండలం కల్లెడ వరకు నిర్మిస్తున్న 15కిలోమీటర్ల డబుల్ రోడ్డు పనులపై అధికారుల పర్యవేక్షణ కొరవడింది. వెల్గటూర్ నుంచి 4 కిలో మీటర్లు పెద్దపెల్లి డివిజన్ పరిధి వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి 5 కోట్ల రూపాయలు కేటాయించారు. ఇక్కడి వరకు రోడ్డు నిర్మాణం కూడా పూర్తయింది. సైడ్‌బర్మ్‌లు సక్రమంగా నిర్మించకపోవడంతో కొద్ది పాటు వర్షానికే కోతకు గురవుతోంది. రోడ్డు చాలా చోట్ల కోతకు గురై గుత్తేదారు, అధికారుల నిర్లక్ష్యాన్ని కళ్లకుకడుతోంది. కొన్ని సంవత్సరాలు పాటు మన్నికగా ఉండాల్సిన రోడ్డు కొద్ది రోజులకే చెడిపోయే ప్రమాదం పొంచిఉంది. మొత్తం రోడ్డు 10 మీటర వెడెల్పు ఉండాలి. ఇరువైపులా మీటరున్నర చొప్పున మూడు మీటర్లు సైడ్‌బర్మ్ ఉండాలి. కానీ కొన్ని చోట్ల కనీస నిబంధనలు పాటించలేదు. అసంపూర్తిగా సైడ్ బర్మ్ నిర్మించడంతో ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయి. డబుల్ రోడ్డు నిర్మాణంలో నిర్లక్ష్యంతో ప్రయాణికుల భద్రతపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అంబేద్కర్ చౌక్ నుంచి ఎల్లమ్మ గుడి వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులు అసంపూర్తిగానే కొనసాగుతున్నాయి.

సీసీ రోడ్డు నిర్మాణ సమయంలో సరియైన క్యూరింగ్ చేయడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. సైడ్‌బర్మ్‌కు పోసిన మొరం చిన్నపాటి వర్షానికే కోతకు గురై ప్రమాదకరంగా మారింది. ఒకేవైపు సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి కావడం, రెండవ వైపు ఈ మధ్యనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతగా ఉండేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

అంజన్నకు లక్ష తమలపాకుల అర్చన

● అధికారిక పూజల్లో లేనివి నిర్వహించడంపై భక్తుల అభ్యంతరం

మల్యాల : ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీఆంజనేయస్వామి సన్నిధిలో శుక్రవారం నిర్వహించిన లక్ష తమలపాకుల అర్చనపై పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కొందరు ప్రముఖులు నిర్వహిస్తున్న ఈ పూజలు వివాదస్పదం అవుతున్నాయి. దేవస్థానం ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించే పూజా కార్యక్రమాల్లో లేనటువంటివి నిర్వహించడం ఏమిటని కొందరు భక్తులు ప్రశ్నిస్తున్నారు. గత రెండేళ్లుగా అంజన్న సన్నిధిలో కొందరు శ్రీస్వామి వారి పుట్టిన నక్షత్రం సందర్భంగా లక్ష తమలపాకుల అర్చన నిర్వహిస్తున్నారు. ఈ పూజ అధికారికంగా నిర్వహించే వాటిలో లేదు. అయితే ఎలాంటి విమర్శలు రావద్దని అధికారికంగా లేకపోయినప్పటికీ పూజ నిర్వహించే భక్తునికి రూ.5116లతో రసీదు ఇస్తున్నారు. శుక్రవారం పెద్దపల్లి ప్రాంతానికి చెందిన ఒకరు ఈ పూజ నిర్వహించగా, శనివారం కూడా ఇలాంటి పూజలో పాల్గొనడానికి మరో భక్తుని కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. ఇటీవల దేవస్థానం అధికారులు అష్టోత్తర శతనామావళి అర్చన పూజను అధికారిక పూజల్లో చేర్చారు. అదే విధంగా లక్ష తమలపాకుల అర్చనను చేర్చితే నిర్వహణతో పాటు దేవస్థానానికి ఆదాయం సమకూరే అవకాశం ఉంది.

ఆలయ పూజా కార్యక్రమాల్లో చేర్చుతాం..
పి. అమరేందర్, ఈవో

లక్ష తమలపాకుల అర్చనను ఆలయ పూజా కార్యక్రమాల్లో చేర్చేందుకు పరిశీలిస్తున్నాం. ఈ పూజకు వినియోగించే వ్యయాన్ని పరిశీలించడం ద్వారా పూజ టికెట్లను ఖరారు చేస్తాం. ప్రతినెలా స్వామివారి పుట్టిన నక్షత్రం సందర్భంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నాం. నూతన పూజలను ప్రవేశపెట్టడానికి ముందు ఇలా నిర్వహిస్తున్నాం.

గుడుంబా విక్రయం మానేసిన వారికి రుణాలు

మల్యాల : గుడుంబా విక్రయిస్తూ ఎక్సైజ్ అధికారులకు పట్టుబడిన వారికి ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో కూడిన రూ. 2లక్షల రుణం అందిస్తోంది. ఈ పథకంలో జగిత్యాలకు చెందిన నలుగురికి, మేడిపల్లి మండలానికి చెందిన ఇద్దరికి, కొడిమ్యాల, మల్యాల మండలాలకు చెందిన ఒక్కొక్కరికి బీసీ అభివృద్ధి సంస్థ ద్వారా రూ. 2లక్షల రుణాలు మంజూరు అయ్యాయి. మల్యాలకు చెందిన రాజేశ్వరి అనే మహిళలకు రూ. 2లక్షలు కిరాణం షాపు నిర్వహణకు మంజూరు కాగా గొర్రెలను పెంచుకుంటానని అధికారులకు తెలుపడంతో ఆ రుణాలను మండల పరిషత్ నుంచి పశుసంవర్ధక శాఖకు బదలాయించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు మనూష



వెల్గటూర్: ఎండపెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సబ్బ మనూష రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైంది. అథ్లెటిక్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలో నిర్వహించిన 2 కిలో మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ నెల 12, 13న హైదరాబాద్ గచ్చిబౌలీ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఉమ్మడి జిల్లాకు ప్రాతినిథ్యం వహించనుంది. మనూషను ఎంఈవో చంద్రయ్య, ఇంచార్జి హెచ్‌ఎం శ్రీపతిరావు, సర్పంచ్ గంగాధర్, ఎస్ ఎంసీ చైర్మన్ నాగరాజు అభినందించారు.

గడువులోగా మిషన్ భగీరథ పనులు పూర్తి చేయాలి

● కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : మిషన్ భగీరథ పనులను గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ అన్నారు. శుక్రవారం జగిత్యాల ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పనులు ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. ఇంట్రా విలేజ్ పైపులైన్ పనులు, నల్లాల బిగింపు, ఇంటింటికీ కనెక్షన్‌ల ప్రక్రియ చేపట్టి పూర్తి చేయాలన్నారు. పైపులైన్ వేసిన తర్వాత వ్యవసాయ క్షేత్రమైనా, రోడ్డయినా తిరిగి పూర్వ స్థితికి తేవాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఇది వరకే నీటి సరఫరాకు ఉన్న ఏర్పాట్లలో ఏవి అవసరం పడతాయో ఇంకా కావాల్సిన సంపులు, పైపులైన్, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ వగైరాలపై ఖచ్చితమైన నివేదిక సమర్పించాలన్నారు. పట్టణాల్లో స్మృతి వనాల ఏర్పాటుపై చర్యలు వేగవంతం చేయాలని, స్థలాల గుర్తింపు చేపట్టాలని అన్నారు. 79 ప్యాకేజీల కింద 329 ఓహెచ్‌ఎస్ఆర్‌లుగా 45 ప్యాకేజీలు 206 ఓహెచ్ఆర్ఎస్‌ల పనులు అప్పగించామని మిగులు పనులు ఈ నెలాఖరులోగా అప్పగించాలన్నారు. పూర్తయిన పనులను వెంటనే రికార్డు చేసి బిల్లుల చెల్లింపునకు చర్యలు చేపట్టాలన్నారు. కాంట్రాక్టర్లతో సమావేశమై సమస్యలుంటే పరిష్కరించాలని, పనులు వేగవంతం చేసి, నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఇన్‌ఛార్జి జేసీ ముషారఫ్ ఫారూఖీ, జగిత్యాల ఆర్డీవో డాక్టర్ జి.నరేందర్, డీఆర్‌వో టి.శ్యాంప్రకాశ్, ఆర్‌డబ్ల్యూ ఎస్ ఎస్ఈ ప్రకాశ్ రావు, ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ ఈఈలు, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

భూ సేకరణ పనులు వేగవంతం చేయాలి

జిల్లాలో చేపడుతున్న ప్రాజెక్టుల ఆధునికీకరణకు భూ సేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ అన్నారు. శుక్రవారం జగిత్యాల ఆర్డీవో కార్యాలయంలో అధికారులతో భూ సేకరణ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోళ్లవాగు భూ సేకరణకు చర్యలు తీసుకోవాలి పట్టా భూమి, ప్రభుత్వ భూమి గుర్తింపు పూర్తయిం దని, ఫారెస్ట్ భూమి గుర్తింపును జాయింట్ తనిఖీ ద్వారా చేపట్టాలన్నారు. రంగదాముని పల్లె బొల్లిచెరువు ప్రాజెక్ట్ భూ సేకరణ అవార్డు దశకు వచ్చాయన్నారు. ఫీడర్ ఛానల్ నుంచి ఎర్ర చెరువు వరకు శాస్త్రీయంగా సర్వే చేసి ఆవశ్యకత ఉన్నది, లేనిది నివేదించాలన్నారు. శ్రీపాద ఎల్లంపెల్లి ప్రాకేజీలో 72 ఎకరాల సర్వే పూర్తయిందని, మిగులు సర్వే వేగంగా పూర్తి చేయాలన్నారు. ప్యాకేజీ-2లో సబ్ డివిజన్ సర్వే పూర్తయిన ట్లు అవార్డు పాస్‌కు చర్యలు తీసుకోవాలన్నారు. సదర్‌మాట్ అవార్డుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జగిత్యాల ఆర్డీవో డాక్టర్ జి.నేరేందర్, జిల్లా అటవీ అధికారి రమేష్, ఈఈలు రాజేశ్వర్‌రెడ్డి, సాంబశివ, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు

అందరూ ఉన్నా అనాథగా..

● ధర్మపురి బస్‌స్టేషన్‌లో తలదాచుకుంటున్న వృద్ధురాలు

ధర్మపురి: మండల కేంద్రానికి చెందిన కనపర్తి వరమ్మ అనే వృద్ధురాలు అందరు ఉన్నా అనాథగా మారింది. అయిన వారు పట్టించుకోక పోవడంతో రెండు వారాలుగా బస్‌స్టేషన్‌లో తలదాచుకుంటోంది. వచ్చిపోయే వారందరూ ఆమె దీనస్థితి చూలి చలించిపోతు న్నారు. కొందరు అన్నం, నీరు అందిస్తున్నారు. ధర్మపురికి చెందిన వరమ్మకు ఇద్దరు కొడుకులు, ముగ్గురు కూతుర్లు ఉన్నారు. ఒక కొడుకు సాంబయ్య ఉపాధి నిమిత్తం జగిత్యాలకు వెళ్లగా, రెండవ కొడుకు సూర్యనారాయణ సింగరేణిలో ఉద్యోగం చేసి ప్రస్తుతం కరీంనగర్‌లో ఉంటు న్నారు. ఏళ్ల తరబడి నుంచి వేరే చోట ఇళ్లలో పనిచేసి పొట్టవెళ్ల దీసుకుంది. వృద్ధాప్యం తోడు కావటం, చేతకాని స్థితిలో జీవనోపాధి కష్టంగా మారింది. దేవాలయం వెనుక గల ఆమె ఇళ్లు కూలిపోవటంతో అక్కడ ఉండలేక రెండు వారాలుగా బస్‌స్టేషన్‌లోనే ఉంటోంది. ఆమె దీనస్థితి చూసి నిత్యం కొందరు యాత్రికులు, స్థానికులు తిండి పెట్టుతున్నారు.



ధర్మపురి బంస్టాండ్‌లో తలదాచుకున్న వృద్ధురాలు

విషయం తెలుసుకున్న మండల తహసీల్దార్ నవీన్‌కుమార్ వెంటనే స్వర్ణకారుల సంఘం నేతలను పిలిపించి వివరాలు సేకరించారు. జగిత్యాల, కరీంనగర్‌లో ఉంటున్న కొడుకులకు సమాచారం అందించారు. వారితో మాట్లాడి విషయం తెలుసుకున్నారు. రెండు రోజుల్లో సమస్య పరిష్కరించి కొడుకుల వద్దకు పంపిస్తానని తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కోసం విద్యాసంస్థల బంద్

మల్యాల: ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతపై ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ శుక్రవారం మల్యాలలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యాసంస్థలను బంద్ చేశారు. వెంటనే పార్లమెంట్లో బిల్లును ప్రవేశ పెట్టి మాదిగలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ నాయకులు మల్యాల రమేష్, గణేష్, అశోక్, సురేష్, అలంకార్, ప్రసాద్, తిరుపతి, చైతన్య, నివాస్ పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి


వెల్గటూర్ మండలంలో పంపిణీ చేస్తున్న ఎస్సై


బుగ్గారంలో ర్యాలీలో విద్యార్థులు


గొల్లపల్లిలో పంపిణీలో నాయకులు

వెల్గటూర్: ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతలు చేపట్టాలని ఎస్సై వెంకటేశ్వర్ రావు పేర్కొన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ప్రజా ప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెట్ల యొక్క ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌రాందేని కొటయ్య, ఎంపీటీసీ రాంచందర్‌గౌడ్, ప్రధానోపాధ్యాయుడు సంతోష్‌కుమార్, వీపీవో దేవేందర్, ఉప సర్పంచ్ మొగిలి, గంగాధర్, మహేష్, సత్యం, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

ఐదు చెట్లు నాటాలని ర్యాలీ

బుగ్గారం: మండల కేంద్రంలో శుక్రవారం హరితహారం మూడో విడతలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ర్యాలీ నిర్వహిస్తూ ప్రతి ఇంటికి ఐదు చెట్లు నాటి వాటిని కాపాడాలి అనే నినాదంతో ప్రజలలో చైతన్యం కల్గిస్తూ ర్యాలీ నిర్వహించారు. హెచ్ఎం లక్ష్మీనారాయణ మాట్లాడారు. ర్యాలీలో ఉపాధ్యాయులు రవీందర్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జోగినిపల్లి సురేందర్, మార్కెట్ డైరెక్టర్ పొన్నం సత్యయ్యగౌడ్ పాల్గొన్నారు.

గొల్లపల్లిలో..

ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా మొక్కలు నాటడమే కాకుండా వాటిని చెట్లుగా ఎదిగేంత వరకు నీరు పోసి సంరక్షించాలని సర్పంచ్ భీమ సంతోష్, ఎంపీటీసీ భీమ సత్తయ్య గ్రామస్థులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మల్లన్నపేట గ్రామంలో తెలంగాణకు హరితహారం పథకంలో స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామస్తులకు ఇంటికి ఐదేసి మొక్కల చొప్పున వివిధ రకాల పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. పంచాయతీ ఆవరణలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద తవ్విన గుంతల్లో మొక్కలను నాటి నీరు పోశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాదం గంగన్న, నోడల్ అధికారి దొనకొండ మల్లేశం, పంచాయతీ కార్యదర్శి రాసమల్ల తిరుపతి, ఫీల్డ్ అసిస్టెంట్ బండారి మహేష్, గ్రామస్థులు తపాల్గొన్నారు.

కోటిలింగాలలో నెలకొన్న శ్రావణ సందడి


కోటిలింగాలలో గంగాదేవి, శివ లింగానికి పూజలు

వెల్గటూర్: మండలంలోని చారిత్రక శైవ క్షేత్రం కోటిలింగాలలో శుక్రవారం శ్రావణ సందడి నెలకొంది. కోటేశ్వర స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అభిషేకం, అర్చనలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం శివ నామస్మరణతో మారుమ్రోగింది. ఆలయ పూజారులు సంజీవ్ శర్మ, నాగరాజు శర్మ, అన్వేష్ శర్మలు నివేదన, మంత్ర పుష్పార్చన, తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం


అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

గొల్లపల్లి : తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని అంగన్‌వాడీ కార్యకర్తలు అన్నారు. శుక్రవారం శ్రీరాములపల్లె, శంకర్రావుపేట, మల్లన్నపేట, వెంగళాపూర్, నందిపల్లె, రాపల్లె, ఇస్రాజ్ పల్లె, బొంకూర్, అబ్బాపూర్ లొత్తునూర్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలతో పాటు ప్రీ ప్రైమరి స్కూల్ పై తల్లులకు, గర్భిణీలకు అవగాహన సదస్సులను స్త్రీ శిశు మహిళ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. సుఖ ప్రసవాలకు ప్రభుత్వాసుపత్రులనే ఆశ్రయించాలని సూచిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో లభించే సంక్షేమ పథకం గూర్చి అవగాహన కల్పించారు. అనంతరం తల్లులకు, గర్భిణీలకు, చిన్నారులకు పౌష్టికాహారంను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఆయా గ్రామాల్లోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

నాటిన మొక్కలను పరిశీలించిన ఎంపీడీవో


పరిశీలిస్తున్న ఎంపీడీవో

కొడిమ్యాల: గౌరాపూర్‌నుంచి నర్సింహులపల్లికి వెళ్లే దారిలో మూడో విడత హరితహారంలో నాటిన మొక్కలను ఎంపీడీవో రమేష్ శుక్రవారం పరిశీలించారు. మొక్కలను పశువులు తినకుండా తీసుకోవాలిసిన జాగ్రత్తలను ఈజీఎస్ కూలీలకు సూచించారు. మొక్కల చుట్టు తప్పకుండ కంచెను ఏర్పాటు చేయించాలన్నారు.

వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

వెల్గటూర్: వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఏవో సత్యం తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల కోసం మండలానికి 78.035 లక్షలు కేటాయించినట్లు పేర్కొన్నారు. 27.65 లక్షల 2 డబ్బూడీ ట్రాక్టర్లు జనరల్‌కు 6, ఎస్సీలకు ఒకటి, 3.5 లక్షల మినీ ట్రాక్టర్ ఎస్సీలకు ఒకటి, 20 లక్షల విలువ గల వరి నాటు యంత్ర ప్యాకేజీ జనరల్‌కు ఒకటి, 12.5 లక్షల వరి హార్వెస్టర్ ప్యాకేజీ జనరల్‌కు ఒకటి, 0.59 లక్షల పంట కోత తరువాత వాడు పరికరాలు ఎస్సీలకు ఒకటి, 4.5 లక్షల అధిక ధర యంత్రాలు జనరల్‌కు 2, ఎస్సీలకు ఒకటి, 0.51 లక్షల ట్రాక్టర్‌తో లాగబడు యంత్రాలు జనరల్ 2, ఎస్సీలకు ఒకటి , 0.135 లక్షల స్ప్రేయర్లు జనరల్‌కు 2, ఎస్సీలకు ఒకటి, 7.65 లక్షల టార్పాలిన్ కవర్లు జనరల్‌కు 456, ఎస్సీలకు 98, ఎస్టీలకు 58, లక్ష రూపాయల సోలార్ ఫెన్సింగ్ జనరల్ ఒకటి, ఎస్సీలకు ఒకటి కేటాయించినట్లు వివరించారు. 20లోగా ఏవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఆదర్శ పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మెన్‌గా సలాం

కొడిమ్యాల: శుక్రవారం కొడిమ్యాలలోని ఆదర్శ పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మెన్‌గా అబ్దుల్ సలాంను ఎన్నుకున్నట్లు ఆదర్శ ప్రిన్సిపాల్ సత్యనారాయణగౌడ్ తెలిపారు. వైస్ చైర్మెన్‌గా వజ్ర, సభ్యులుగా కైసాని సత్యనారాయణ, ఆసియా, జల లను ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, ఉపసర్పంచ్ నసీరొద్దీన్, సీఆర్పీ చంద్రమోహన్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాల మహానాడు జిల్లా అధ్యక్షుడిగా మద్దులపల్లివాసి

పెగడ పెల్లి: మద్దులపెల్లి గ్రామానికి చెందిన అరికట్ల సంజీవ్‌ను మాల మహానాడు జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు నల్లల కనకరాజు శుక్రవారం నియామక పత్రం అందించారు. నియామాకానికి సహకరించిన నాయకులు మెరుగు శ్రీనివాస్, రాజయ్య, సుధీర్, బత్తుల ప్రదీప్, తదితరులకు తెలిపారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేక అర్థం లేని విమర్శలు

-టీఆర్ఎస్ మండల నాయకులు


మాట్లాడుతున్న టీఆర్ఎస్ నాయకులు

గొల్లపల్లి : సీఎం కేసీఆర్ నేతృత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసీ ఓర్వలేకనే అఖిల పక్షం నేతలు అర్థం పర్థం లేని విమర్శలతో తమ ఉనికిని చాటుకోవాలని చూస్తున్నారని పార్టీ స్థానిక నాయకులు ఆరోపించారు. శుక్రవారం గొల్లపల్లి మండల కేంద్రంలో టీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు ఎల్లాల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా పోచంపాడ్ వద్ద ఏర్పాటు చేసిన సీఎం బహిరంగ సభ పార్టీ సభ కాదని, అది రైతులకు భరోసా యాత్ర అని, కనీస రాజకీయ అవగాహన లేకుండా అఖిల పక్షం స్థానిక నాయకులు మాట్లాడ్డం విడ్డూరంగా ఉందని ఎద్దెవా చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ఏజెండాగా పాలనలో ముందుకుసాగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు కాంపెల్లి హన్మాండ్లు, వైస్ ఎంపీపీ ఎల్లాల నారాయణ రెడ్డి, సర్పంచ్ సత్తయ్య, సింగిల్‌విండో అధ్యక్షుడు ముస్కు నారాయణ రెడ్డి, నాయకులు బొల్లం రమేష్, వరద రవి, పాదం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ శుద్ధీకరణ కోసం ఇంటింటా సర్వే


తిమ్మాపూర్‌లో ఇంటింటా సర్వే చేస్తున్న తహసీల్దార్

ధర్మపురి: ధర్మపురి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో రెవె న్యూ రికార్డుల శుద్ధీకరణ కోసం మండల తహసీల్దార్ నవీన్‌కుమార్ శుక్రవారం ఇంటింటా సర్వే జరిపారు. ఈ సందర్భంగా ఆయన రెవె న్యూ రికార్డుల శుద్ధీకరణ కోసం మ్యాన్‌వల్, కంప్యూటర్ పహనీలను పరిశీలన చేసి పట్టాదార్ నుంచి సంతకాలు తీసుకున్నారు. ఈ తప్పు ల సవరణ చేసిన అనంతరం తిరిగి పట్టాదార్ ఇళ్ల వద్దకు వీఆర్వో వచ్చి సవరణ ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందని ఆయన వివరిం చారు. రైతులు ఈ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో స్వప్న, రైతులు పాల్గొన్నారు.

రాంసాగర్‌లో విద్యార్థులకు వైద్య పరీక్షలు


వైద్య పరీక్షలుచేస్తున్న డాక్టర్లు

కొడిమ్యాల: రాంసాగర్‌లోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఆర్‌బీఎస్‌కె ద్వారా జగిత్యాల వైద్యుడు పుల్లారావు పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను అందించారు. సుమారు 80 మంది విద్యార్థులకు పరీక్షలను నిర్వహించినట్లు హెచ్ఎం దేవ య్య తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

గౌరాపూర్‌లో ఉపాధికూలీల ఆధార్‌కార్డుల సేకరణ


పరిశీలిస్తున్న ఎంపీడీవో

కొడిమ్యాల: మండలంలోని గౌరాపూర్ గ్రామంలోని ఉపాధి కూలీల ఆధార్ కార్డులను శుక్రవారం ఎంపీడీవో రమేష్ సేకరించారు. కూలీలకు నేరుగా కూలీ రూపాయలు రావటానికి ఆధార్‌కార్డు, బ్యాంక్ పాస్ బుక్, జిరాక్స్‌లను సేకరించారు. కూలీ రూపాయలను బ్యాంక్‌కు నేరుగా పంపటానికి బ్యాంకు ఖాతాతో ఆధార నంబరును అనుసంధానం చేస్తారన్నారు. దీని వల్ల కూలీలకు డబ్బులు తొందరగా చేతికి అందుతాయన్నారు. ఉపాధి హామీ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రతి ఒక్కరికి బ్యాంకులో ఖాతా ఉండలన్నారు. ఆయన వెంట ఉపాధి సిబ్బంది, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

బుగ్గారం: గోపులాపూర్ గ్రామంలో విద్యుదాఘాతంతో గేదె మృతి చెందింది. ట్రాన్స్‌ఫార్మర్ పక్కనే నీటి ప్రవాహం ఉండటంతో అటుగా వెళ్లిన గేదె షాక్‌కొట్టడంతో మృతి చెందింది. ఇది వరకే నాలుగు గేదెలు విద్యుదాఘాతానికి గురికాగా రెండు చనిపోయాయని, రెండు తీవ్ర గాయాలతో బయటపడ్డాయని రైతు గోవిందుల లచ్చయ్య ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు చెప్పినా పట్టించుకో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గేదె విలువ సుమారు 50వేలు ఉం టుందని అధికారులు నష్టపరిహారం అందించాల్సిందిగా లచ్చయ్య కోరారు.

గృహ రుణాలను మంజూరు చేయాలని వినతి



లేబర్ అఫీసర్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

మెట్‌పల్లి: బీడీ కార్మికులు దరఖాస్తులు చేసుకున్న గృహ రుణాలను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని కోరుతూ మెట్‌పల్లి లేబర్ ఆఫీసర్‌కు శుక్రవారం కోరుట్ల ఇస్లామిక్ ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు వినతిపత్రం సమర్పించారు. మెట్‌పల్లి పట్టణంలో అధికారిని కలిసి సమస్యను విన్నవించారు. బీడీ కార్మికులకు గృహ నిర్మాణాల నిమిత్తం 1.50 లక్షల రుణాలను అందించాలని కోరుతూ దరఖాస్తులు చేసుకున్నప్పటికీ ఇప్పటి వరకు స్పందించకపోవడం సరికాదని పేర్కొన్నారు. అర్హులైన వారికి రుణాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మామిడి మొక్కలను పరిశీలించిన అధికారులు



మొక్కలను పరిశీలిస్తున్న అధికారులు

ఇబ్రహీంపట్నం: హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటడానికి తీసుకవచ్చిన మామిడి మొక్కలను శుక్రవారం మండల స్థాయి అధికారులు పరిశీలించారు. మెదక్ జిల్లా నర్సాపురం నుంచి మండలంలోని బండలింగాపూర్ గ్రామంలో గల నర్సరీకి 4,500 మొక్కలను అధికారులు తెప్పించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో మొక్కలను నాటడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శశికుమార్, ఏపీవో సతీశ్‌తో పాటు పలువురు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దుస్తుల పంపిణీ



దుస్తులను పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ గజం లక్ష్మీ రవికాంత్

మెట్‌పల్లి: పట్టణంలోని రెండో వార్డులో గల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమానికి వార్డు కౌన్సిలర్ గజం లక్ష్మీ - రవికాంత్ హాజరై విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన బోధన అందుతోందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బెజ్జారపు మురళీ, ఉపాధ్యాయులు సాగర్, తిరుకోవెల శ్యామ్ సుందర్, రామస్వామి, సుశీల విద్యార్థులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో..

మండలంలోని యామాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్ర వారం విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. సర్పంచ్ ఎలాల దశరథరెడ్డి విద్యార్థులకు దుస్తులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ విజయ, వైస్ చైర్మన్ పెండాల రాములు,హెచ్‌ఎం వెంకటరత్నం పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నంలో దుస్తులను పంపిణీ చేస్తున్న సర్పంచ్ దశరథరెడ్డి

శ్రావణ మాసపు పూజలు



మహాలక్ష్మి దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



హోమంలో పాల్గొన్న భక్తులు

మెట్‌పల్లి: పట్టణంలోని వట్టివాగు సమీపంలో గల మహాలక్ష్మీ దేవాలయంలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని పట్టణంలోని పలు ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో ఉదయం నుంచి భక్తులు అమ్మవారి దర్శనం కోసం బారులు తీరారు.

అయ్యప్ప దేవాలయంలో సంకటహర చతుర్థి వేడుకలు

పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో శుక్రవారం సంకటహర చతుర్థి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో లక్ష్మీ గణపతి హవనం నిర్వహించారు. పట్టణానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కోట బుచ్చి గంగాధర్, ఉపాధ్యక్షులు దేవరాజం, ప్రధాన కార్యదర్శి అనంతుల రమేశ్, కోశాధికారి శ్రీనివాస్, అర్చకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇచ్చిన హామీని సీఎం కేసీఆర్ నిలబెట్టుకోవాలి

- టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జీ సాంబారి ప్రభాకర్



మాట్లాడుతున్న సాంబారి ప్రభాకర్

మెట్‌పల్లి: జిల్లాలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేస్తామని సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని నెలబెట్టుకోవాలని తెలుగుదేశం పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జీ సాంబారి ప్రభాకర్ డిమాండ్ చేశారు.

శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో బాబ్లి ప్రాజెక్టు నిర్మాణం ఆపడం కోసం టీడీపీ పోరాటం చేసిందని, ప్రస్తుతం కేసీఆర్ దీనితో నష్టం లేదని పేర్కొనడం సరికాదన్నారు. పునర్జీవ సభకు అధిక సంఖ్యలో ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలను తరలించి పాఠశాలలను మూసి వేయించడం విడ్డూరంగా ఉందన్నారు. మహిళా సంఘాల సభ్యులను బెదిరించి సభకు తరలించారని ఆరో పించారు. సమావేశంలో టీడీపీ నాయకులు పెద్దగొండ పో శయ్య, గుంటుక రమేశ్, జెర్రిపోతుల చందు, లక్ష్మీ, చింత కింది అంజయ్య, శేఖర్, కారం శివకుమార్ పాల్గొన్నారు.

సబ్‌కోర్టు ఏర్పాటు చేయాలని హైకోర్టు న్యాయమూర్తికి వినతి

మెట్‌పల్లి: మెట్‌పల్లి డివిజన్ కేంద్రంలో సబ్ కోర్టును ఏర్పాటు చేయాలని కోరుతూ హైకోర్టు న్యాయమూర్తి రమేశ్ రంగనాథంకు శుక్రవారం మెట్‌పల్లి బార్ అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర రాజధానిలో హైకోర్టు న్యాయమూర్తి రమేశ్, కరీంనగర్ పోర్టుపోలియో న్యాయమూర్తి రాజశేఖర్‌రెడ్డిలకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు కంతి మోహన్‌రెడ్డి, కమటాల వేణుమాదవ్, రాజ్‌మహ్మద్, మగ్గిడి వెంకటనర్సయ్య, వెంకటేశ్వర్లు, ఏలేటి రాంరెడ్డి పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న న్యాయవాదులు

'నులి పురుగు నివారణ'పై అవగాహన ర్యాలీలు

మెట్‌పల్లి: నులి పురుగు నివారణ దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్ర వారం విద్యార్థులచే అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఆరపేట, మెట్ల చిట్టాపూర్ గ్రామాల్లో అవగా హన ర్యాలీలు నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని కోరుతూ నినాదాలు చేశారు. ఆరపేటలో విద్యార్థులకు టీకాల ను వేశారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు సింగిరెడ్డి రాజేందర్‌రెడ్డి, క్యాతం అంజమ్మ, ఉపాధ్యాయులు దామోదర్, విజయలక్ష్మీ, ప్రశాంత వర్ధన్, రాజేంద్ర ప్రసాద్, పాల్గొన్నారు.



ఆరపేటలో ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

రేషన్ బియ్యం పట్టివేత

మెట్‌పల్లి: పట్టణంలోని సాయిరాం నగర్‌లో అక్రమంగా నిలువ ఉంచిన రేషన్ బియ్యాన్ని శుక్రవారం అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తిరుపతి అను వ్యక్తి నివాసంలో సుమారు 40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని నిలువ ఉంచినట్లు అధికారులు గుర్తించారు. ఈ మేరకు బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తహసీల్దార్ సుగుణాకర్‌రెడ్డి, ఎస్ఐ అశోక్‌లు తెలిపారు.



బియ్యాన్ని పరిశీలిస్తున్న అధికారులు

గుండెనొప్పితో
మత్స్య కార్మికుని మృతి

మల్లాపూర్: మండలంలోని వేంపల్లి గ్రామానికి చెందిన రొడ్డ నర్సయ్య(59) అను మత్స్య కార్మికుడు శుక్రవారం గుండె నొప్పితో మృతిచెందాడు. నర్సయ్య ఎప్పటి మాదిరిగానే చేపలు పట్టేందుకు చెరువులోకి దిగాడు. కాగా గుండె నొప్పి రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య గంగామణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సతీశ్ తెలిపారు. శవపంచనామ నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని పంపించి కుటుంబ సభ్యులకు అందించినట్లు తెలిపారు.

శాంతి ర్యాలీని
విజయవంతం చేయాలి

మెట్‌పల్లి: జమియతే ఉలేమా-ఏ-హింద్ ఆధ్వర్యంలో 13న నిర్వహించనున్న శాంతి ర్యాలీని అన్ని వర్గాల ప్రజలు విజయవంతం చేయాలని ఉలేమా-ఏ-హింద్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ముఫ్తి మొయిజ్ షాంజీ అన్నారు. శుక్రవారం పట్టణంలో సంబంధిత కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ముఫ్తి మొయిజ్ మాట్లాడారు. మతాల కన్నా మానవత్వం గొప్పదని, భారతదేశంలో అనేక మతాలు, కులాలు మర సామరస్యంగా ఉండి తమ జీవనాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మౌలానా సజ్జాద్ హుస్సేన్, హమేముదుల్ హసన్, హఫీజ్ హమిద్, హఫీజ్ ఉస్మాన్, జాహెద్, అజ్మత్, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం జిల్లా క్రీడాశాఖ
కన్వీనర్‌గా నాగరాజు



మెట్‌పల్లి టౌన్: బీజేవైఎం జిల్లా క్రీడాశాఖ కన్వీనర్‌గా మారంపల్లి నాగరాజును నియామకం చేసినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు బాజోజి భాస్కర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంద్భంగా నాగరాజు నియామకం పట్ల నాయకులు గాజెంగి జయకృష్ణ, మారంపల్లి శ్రీనివాస్, వివేక్‌రెడ్డి, కిరణ్ రాజు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

యూనిఫాం పంపిణీ



యూనిఫాం అందజేస్తున్న ఉపాధ్యాయులు

సారంగాపూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2017-18 సంవత్సరానికి విద్యార్థులకు వైస్ ఎంపీపీ కోండ్ర రాంచందర్ రెడ్డి, ఎంఈవో కాంతయ్య శుక్రవారం యూనిఫాం అందజేశారు. ప్రధానోపాధ్యాయులు పూసా రం, ఎస్ఎంసీ చైర్మన్ ముంతాజ్ పాల్గొన్నారు.

భూ పత్రాల పరిశీలన

సారంగాపూర్: కలెక్టర్ ఆదేశాల మేరకు జరుగుతున్న రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణలో భాగంగా శుక్రవారం మండలంలోని లచ్చక్క-పేటలో తహసీల్దార్ వసంత ఇంటింటికి తిరుగుతూ భూపత్రాలను పరిశీలించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని అధికారులకు సహకరించాలని కోరారు. సర్పంచ్ కృష్ణాష్టారెడ్డి, ఉపసర్పంచ్ తిరుపతి, వీఆర్వో సత్యనారాయణ పాల్గొన్నారు.

బీర్‌పూర్: మండలంలోని కొల్వాయి గ్రామంలో శుక్రవారం నయాబ్ తహసీల్దార్ హరికిరణ్ ఆధ్వర్యంలో భూపత్రాల పరిశీలన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రైతుల పాసు పుస్తకాలు, ఆధార్‌కార్డు, బ్యాంక్ పాసుపుస్తకాలను పరిశీలించి సరిచేశారు. సర్పంచ్ రంగు సులోచనమల్లేశం, ఆర్ఐ ముక్తారలీ, వీఆర్వో సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

రాయికల్: మండలకేంద్రంలోని వివేకవర్ధిని విద్యాలయంలో విద్యార్థులకు శుక్రవారం స్థానిక ప్రభుత్వాసుపత్రి సిబ్బంది నులిపురుగుల నివారణ మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కైరం సత్యంగౌడ్, ప్రధానోపాధ్యాయులు కలువకోట స్వామి, వైద్యులు వెంకన్న పాల్గొన్నారు.

నేడు సీపీఎస్ ఉద్యోగుల రౌండ్ టేబుల్ సమావేశం

జగిత్యాల అర్బన్: నూతన పెన్షన్ విధానం రద్దు కోసం టీఎస్‌సీపీఈఎస్ఎ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎస్ఎస్‌వీ డిగ్రీ కళాశాలలో అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు మహేష్, ప్రధాన కార్యదర్శి సతీష్, కోశాధికారి మహేష్ గౌడ్ తెలిపారు. ఉదయం 9 గంటలకు జరిగే కార్యక్రమానికి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

పోచంపాడ్‌కు తరలివచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు

సారంగాపూర్: పోచంపాడ్‌లో నిర్వహించిన ఎస్సారెస్పీ పునరుజ్జీవ మహాసభకు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యురాలు కవిత, జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో సారంగాపూర్ మండలం నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన రైతులు, మహిళా సంఘసభ్యులు, కార్యకర్తలకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అధ్యక్షుడు గుర్రాల రాజేందర్ రెడ్డి, నారపాక రమేష్, ఎంపీపీ కొల్మూల శారధ, సీనియర్ నాయకులు ముప్పాల రాంచందర్‌రావు, సాగి సత్యంరావు, కొల్మూల రమణ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సర్పంచులు, ఎంపీటీసీలు ఉన్నారు.

పెరిగిన ప్లాస్టిక్ వినియోగం

- నియంత్రించని అధికారులు
- బల్దియాలో ప్లాస్టిక్‌తో పేరుకుపోయిన డ్రైనేజీలు
- నిలిచిన మురుగునీటితో తిప్పలు
- పట్టించుకోని అధికారులు



డ్రైనేజీ నుంచి తొలగిస్తున్న ప్లాస్టిక్ కవర్లు



ప్లాస్టిక్ నిండడంతో తవ్విన గుంత



ప్లాస్టిక్ కవర్‌లో సరుకులు

జగిత్యాల టౌన్: జిల్లా కేంద్రంలో ప్లాస్టిక్ వినియోగం రోజురోజుకు పెరుగుతోంది. అధికారుల నియంత్రణ కరువవడంతో ప్లాస్టిక్ కవర్ల వ్యాపారం జోరుగా సాగుతోంది. ప్రజలు ప్లాస్టిక్ వస్తువులను వాడుతూ డ్రైనేజీలలో పడేస్తు న్నారు. డ్రైనేజీలు ప్లాస్టిక్ కవర్లతో నిండి మురుగునీరు నిలిచిపోతోంది. పారిశుధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు తొలగించకపోవడంతో కొన్ని ప్రాంతాలలో మురుగునీరు రోడ్లపైన ప్రవహిస్తోంది. వర్షాకాలం కావడంతో సమస్య జగిత్యాల పట్టణంలో తీవ్రతమైంది.

● నిబంధనలు తూచ్

నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ కవర్లను వినియోగించడంతో పట్టణంలోని డ్రైనేజీల్లో కవర్లు చేరి మురుగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతోందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం 51మైక్రాన్ల కన్నా తక్కువ ఉన్న ప్లాస్టిక్ కవర్లను సీజ్ చేయాలని బల్దియాల అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. జగిత్యాలలో టవర్, కొత్తబస్టాండ్, పాతబస్టాండ్, తహసీల్ చౌరస్తా, గొల్లపల్లి రోడ్, ధర్మపురి రోడ్, రాం బజార్, సార్గమ్మవీధి, బ్రాహ్మణవాడ వ్యాపారాలకు కేంద్రాలుగా మారాయి. ఈ ప్రాంతాల్లో వస్త్రవ్యాపారంతో పాటు కూరగాయల విక్రయాలు, కిరాణ దుకాణాలు, జూవెల్లరీలతో పాటు పలు రకాల దుకాణాల సముదాయాలు ఉన్నాయి. దుకాణాల్లో ఎక్కడ చూసినా ప్లాసిక్ కవర్ల వినియోగంతోనే వ్యాపారం కొనసాగిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల తనిఖీలు నామామాత్రంగానే కొనసాగడంతో ప్లాస్టిక్ కవర్ల విక్రయాలు మరింత పెరుగుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. బల్దియా అధికా రులు కేవలం ఇప్పటి వరకు 500కిలోల కవర్లను సీజ్ చేసి రూ. లక్ష వరకు జరిమానా విధించి చేతులు దులుపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు దాడులు చేపడితే 51మైక్రాన్ల కన్నా తక్కువగా ఉండే కవర్లు వివిధ షాపుల్లో అనేకం లభిస్తాయని పేర్కొంటున్నారు.

● బల్దియాలో పెరుగుతున్న సమస్య

జగిత్యాల పట్టణం జిల్లాగా మారడంతో పాటు జనాభా రోజురోజుకు పెరిగిపోతోంది. లక్షా 20వేలకు పైగా జనాభా ఉండి పట్టణం 38వార్డులతో విస్తరించింది. వర్షాకాలంలో చెత్త, చెదారంతో పాటు ప్లాస్టిక్ వస్తువులు చేరి డ్రైనేజీలు కంపుకొడుతున్నాయి. ఇటీవల తహసీల్ చౌరస్తాలో ఏకంగా ప్రధాన రహదారిపై ఉన్న డ్రైనేజీ ప్లాస్టిక్ కవర్లతో నిండుకుపోవడంతో వర్షపు నీరు రోడ్లమీదనే ప్రవహించి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గుర్తించిన బల్దియా రూ. లక్ష వెచ్చించి ప్రధాన రహదారిపై పెద్ద గోతిని తవ్వి అందులో ఉన్న ప్లాస్టిక్ కవర్లను తొలగించడంతో సమస్య సర్దుమనిగింది. అనంతరం ప్రత్యేకంగా ఆ ప్రాంతంలో ప్లాస్టిక్ కవర్లను తొలగించేందుకు చాంబర్‌ను ఏర్పాటు చేశారు. దీంతో పాటు పాతబస్టాండ్‌లోని ప్రభుత్వ ప్రధాన వైద్యశాల ఎదుట ప్రధాన డ్రైనేజీ ఇదే సమస్యతో పేరుకుపోయింది. పారిశుధ్య సిబ్బంది ప్రధాన రహదారిని తవ్వి కవర్లు తొలగించడంతో సమస్యకు తాత్కాలికంగా పరిష్కారమైంది. దీంతోపాటు 38వార్డుల్లోని అన్ని డ్రైనేజీలలో ఇదే పరిస్థితి ఎదురవుతోందని కౌన్సిలర్లతో పాటు ప్రజలు పేర్కొంటున్నారు.

డ్రైనేజీలు నిండుతున్నాయి..

-శ్రీనివాస్‌రావు, సామాజిక కార్యకర్త, జగిత్యాల



జగిత్యాలలో ఎక్కడ చూసిన ప్లాస్టిక్ కవర్లే కనిపిస్తున్నాయి. అధికారుల నియంత్రణ కొరవడడంతో వ్యాపారం జోరుగా సాగుతోంది. డ్రైనేజీలు నిండి మురికినీరు రోడ్లపైనే పారుతోంది. అధికారులు పట్టించుకోవాలి.

అవగాహన కల్పిస్తున్నాం..

-విజయలక్ష్మి, చైర్ పర్సన్, జగిత్యాల బల్దియా



జిల్లా కేంద్రంలోని ప్రజలకు ప్లాస్టిక్ బదులు జూట్ వస్తువులు వినియోగించాలని అవగాహన కల్పిస్తున్నాం. 51మైక్రాన్ల కన్నా తక్కువ ఉన్న ప్లాస్టిక్ కవర్లను సీజ్ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశాం.

దాడులు నిర్వహిస్తున్నాం..

-వేణుమాదవ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్



నిబంధనల ప్రకారం 51మైక్రాన్ల కన్నా తక్కువ ఉన్న ప్లాస్టిక్ కవర్లు విక్రయించొద్దు. దుకాణాలపై దాడులు చేసి సీజ్ చేస్తున్నాం. ప్రతీ ఒక్కరు నిబంధనలు పాటించాలి. ప్లాస్టిక్ కవర్ల నిషేధానికి ప్రజలు సహకరించాలి.

శాంతి ర్యాలీని విజయవంతం చేయాలి

జగిత్యాల టౌన్: జిల్లా కేంద్రంలో ఈ నెల 13న జమాతే ఉల్మా ఆధ్వర్యంలో నిర్వహించనున్న శాంతి ర్యాలీని విజయవంతం చేయాలని సిటీ జమాత్ ఉల్ ఉల్మా జగిత్యాల ప్రెసిడెంట్ మహ్మద్ ఖలీలొద్దీన్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ముస్లిం కమ్యూనిటీ హాల్‌లో జమాత్ ఉల్ ఉల్మా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఈ నెల 13న జామ మసీద్ నుంచి ఓల్డ్ బస్టాండ్ వరకు భారీ ర్యాలీ చేపడుతున్నట్లు వివరించారు. ప్రతీ ఒక్కరు పాల్గొనాలని కోరారు. అనంతరం శాంతి ర్యాలీ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమర్ అలీబేగ్, అమీనొద్దీన్, తబ్రెజ్ అబ్రార్, షరీఫ్, మజీద్ పాల్గొన్నారు.

సబ్సిడీ గొర్రెల మృతి

సారంగాపూర్: పెంబట్ల గ్రామానికి చెందిన ఒగ్గరిమల్లుకు చెందిన గొర్రె, జోగిని రాజేందర్‌కు చెందిన రెండు గొర్రెలు మృతి చెందాయి. శుక్రవారం వాటిని పశువైద్యాధికారి శిరీషా పరిశీలించారు. గొర్రెల ఫోటోలు, ట్యాగ్ నెంబర్ లబ్ధిదారుల ఆధార్‌కార్డ్, బ్యాంక్ ఖాతానెంబర్ తీసుకున్నామని, లబ్ధిదారులకు బీమా డబ్బులు అందేలా కృషి చేస్తామని తెలిపారు.

పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని వినతి



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

రాయికల్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని ఏబీవీపీ నాయకులు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ భాస్కర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ కట్కం లవకుమార్ మాట్లాడుతూ మండలంలో నూతనంగా ప్రారంభించిన ఉన్నత పాఠశాలలకు ఇప్పటివరకు పాఠ్యపుస్తకాలు రాలేదన్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు అజయ్, ప్రశాంత్, రాకేష్, కిరణ్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ



టై,బెల్ట్ అందజేస్తున్న సుదర్శన్

జగిత్యాల రూరల్: జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు జూపాక సుదర్శన్ శుక్రవారం పాఠశాల ఆవరణలో అనాథ, నిరుపేద విద్యార్థులకు రూ. 7500 విలువ చేసే నోట్‌పుస్తకాలు, విద్యాసామగ్రి పంపిణీ చేశారు. ఇప్పటి వరకు 75మంది విద్యార్థులకు సొంత ఖర్చులతో పంపిణీ చేసినట్లు చెప్పారు. సర్పంచ్ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి, ఎంపీటీసీ దొంగ సునితమోహన్‌రెడ్డి, ఉపసర్పంచ్ రాజశేఖర్, ఎస్ఎంసీ చైర్మన్ శ్యామల, హెచ్ఎంలు శ్రీనివాస్‌మూర్తి, మురళీ మనోహరాచారి పాల్గొన్నారు.

దుబాయ్‌లో యువకుల రక్తదానం



రక్తదానం చేసిన జగిత్యాల యువకులు

జగిత్యాల టౌన్: భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70ఏళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం దుబాయ్‌లోని తెలుగు ఫ్రెడ్స్ అఫ్ ఇండియా, భారత రాయబార సంస్థ, బిల్వ ఇండియన్ స్కూల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 225 మంది భారతీయులు రక్తదానం చేశారు. జగిత్యాలకు చెందిన 15 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు ప్రముఖ్ నర్సింగంజీ, వొర్రె గంగారాం, గోస్కుల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవోపేతంగా సంకష్టహర చతుర్థి


కోరుట్లలో హోమంలో పాల్గొన్న భక్తులు


కోరుట్లలో పూజలందుకుంటున్న వినాయకుడు


వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలు

కోరుట్ల: పట్టణంలోని సంకల్ప విఘ్నేశ్వర దేవాలయంలో శుక్రవారం సంకష్టహర చతుర్థి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రావణ మాసం పురస్కరించుకొని ఉదయం నుంచి దేవాలయంలో పలు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలను నిర్వహించారు. సామూహిక హోమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నిర్వాహకులు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు.

కనుల పండువగా సామూహిక వరలక్ష్మీ వ్రతం

కోరుట్ల: పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాల ఆవరణలో శుక్రవారం శిశుమందిర్ కమిటీ ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని కనుల పండువగా నిర్వహించారు. శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని వేదపండితుల సమక్షంలో పాఠశాల ఆవరణలో పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సామూహిక కుంకుమ పూజ, వరలక్ష్మీ వ్రతంలో పలువురు మహిళలు, యువతులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, భక్తులు పాల్గొన్నారు.

సబ్సిడీ గొర్రెల పరిశీలన


గొర్రెలను పరిశీలిస్తున్న అధికారులు

కోరుట్లరూరల్: మండలంలోని ఎకిన్‌పూర్, సంగెం గ్రామాల్లో ఇటీవల ప్రభుత్వం పంపిణీ చేసిన సబ్సిడీ గొర్రెలను శుక్రవారం మండల స్థాయి అధికారులు పరిశీలించారు. కోరుట్ల ఎంపీడీవో సంతోష్ కుమార్, తహసీల్దార్ సత్యనారాయణ, పశువైద్యాధికారి ధీరజ్‌లు గొర్రెల మందల వద్దకు వెళ్లి పరిశీలించారు. సబ్సిడీ గొర్రెలను విక్రయిస్తే క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. గొర్రెలకు రోగాలు రాకుండా ఎప్పటికప్పుడు పశువైద్యాధికారి వద్దకు తీసుకెళ్లి చికిత్సను అందించాలని సూచించారు.

నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే నిరంతర కృషి
- మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్

కోరుట్ల: కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు నిరంతరం కృషి చేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అన్నం అనిల్‌లు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పోచంపాడ్ వద్ద నిర్వహించిన శ్రీ రాంసాగర్ పునరుజ్జీవ బహిరంగ సభ విజయవంతం చేయడంలో నియోజకవర్గ ప్రజల పాత్ర అభినందనీయమని పేర్కొన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీటిని అందించ డానికి విశేష కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కొందరు నాయకులు పార్టీ ప్రతిష్టలకు భంగం కలిగిస్తూ ప్రజల్లో దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు గుడ్ల మనోహర్, యాటం చిట్టి, గడ్డమీది పవన్, అన్వర్, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, ఫయీం, టీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుడ్ల మనోహర్, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు గంటేడి కిరణ్మయి, నాయకులు ఆడెపు మధు, పుప్పాల ప్రభాకర్, జక్కుల జగదీశ్వర్, కస్తూరి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలంటూ బంద్

కోరుట్ల: ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ కోరుట్లలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఒక రోజు బంద్ నిర్వహించారు. కార్యక్రమంలో చెట్‌పల్లి లక్ష్మణ్ మండల అధ్యక్షుడు శనిగారపు వినోద్, నల్ల శేఖర్, బొమ్మెన రమేశ్, లింగంపల్లి నరేశ్, నల్ల సంజయ్, దాసరి భూమేశ్, కోట రాకేశ్, బూర్గుల అంజయ్య, నల్ల సంజీవ్, జాగర్ల మధు, శనిగారపు మనోజ్, సరద మహేశ్, అరవింద్, రాము, రవి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయికి గురుకుల విద్యార్థుల ఎంపిక

కోరుట్లరూరల్: పెద్దాపూర్ గురుకుల పాఠశాలకు చెందిన ఇరువురు విద్యార్థులు అథ్లెటిక్స్‌లో రాష్ట్ర స్థాయిలో ఎంపికైనట్లు శుక్రవారం పాఠశాల ప్రిన్సిపాల్ భద్రాచలం తెలిపారు. ఇటీవల కరీంనగర్ జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు జరగగా పెద్దాపూర్ క్యాంపునకు చెందిన దిలీప్ 100 మీటర్ల పరుగు పందెంలో ప్రతిభ కనబరిచాడు. రాకేశ్ షాట్‌పుట్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకును కైవసం చేసుకున్నాడు. ఈ నెల 12 నుంచి 14వ తేదీల్లో రాష్ట్ర రాజధానిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

ర్యాలీని విజయవంతం చేయాలి

కోరుట్ల: కోరుట్లలో ఈ నెల 13వ తేదీన జమాతే- ఉల్లమ-హింద్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న శాంతి ర్యాలీని అన్ని వర్గాల ప్రజలు విజయవంతం చేయాలని సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ముఫ్తి మొయిజ్ షాంజీ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మొయిజ్ షాంజీ మాట్లాడుతూ మతాల కన్న మానవత్వం ఎంతో గొప్పదని పేర్కొన్నారు. జమాతే సంస్థ 1880లో ఏర్పాటు చేయబడి భారతదేశ స్వాతంత్ర్యం కోసం రక్తాన్ని ధారపోసినట్లు గుర్తు చేశారు. సమావేశంలో నాయకులు పేట భాస్కర్, ఇలియాస్ ఖాన్, మౌలాన మజూర్ ఖసీ, అబ్దుల్ మోయిస్, గౌసుర్ రహ్మాన్, నజీబోద్దీన్, ఇలియాస్ ఖాన్, పేట భాస్కర్ పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయాన్ని మార్చాలి


వినతిపత్రం అందిస్తున్న నాయకులు

కోరుట్ల: పట్టణానికి దూరంగా ఉన్న తహసీల్దార్ కార్యాలయాన్ని పట్టణ నడిబొడ్డున పాత మున్సిపల్ భవనంలోకి మార్చాలని కోరుట్ల తహసీల్దార్‌కు శుక్రవారం కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. పట్టణంలోని రెవెన్యూ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించిన అనంతరం పలువురు నాయకులు మాట్లాడారు. పట్టణంలోని బస్టాండు నుంచి తహసీల్దార్ కార్యాలయానికి చేరుకోవడానికి ప్రజలకు దూరభారమవుతోందని వాపోయారు. పట్టణ ప్రజలు ఆటోలు, ఇతర వాహనాలపై తహసీల్దార్ కార్యాలయానికి చేరుకోవాలంటే ఆర్థికంగా సైతం భారం పడుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి పాత మున్సిపల్ భవనంలోకి తహసీల్దార్ కార్యాలయాన్ని మార్చి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏఆర్ అక్బర్, నాయకులు ఆకుల ప్రవీణ్, పొట్ట ప్రేమ్‌కుమార్, మొబిన్, మన్సూర్, సమీర్, సల్మాన్, కొమిరెడ్డి శేష, పవన్, క్రాంతి కుమార్, చందు, తిరుపతి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి'

కోరుట్ల: పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా రెండో శనివారం ప్రైవేటు పాఠశాలలను నిర్వహిస్తున్న నిర్వాహకులపై చర్యలు తీసు కోవాలని కోరుతూ తెలంగాణ ప్రైవేటు టీచర్స్ ఫోరం ఉపాధ్యాయు లు శుక్రవారం మండల విద్యాధికారి నరేశంకు వినతిపత్రం సమర్పించారు. కోరుట్ల పట్టణంలో ఎంఈవో నరేశంను కలిసి పలు సమస్యలను విన్నవించారు. పట్టణంలో కొందరు ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులు నిబంధనలను అతిక్రమిస్తూ రెండో శనివారం సైతం పాఠశాలలను కొనసాగిస్తున్నట్లు ఆరోపించారు. అలాంటి నిర్వాహ కులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలంగాణ ప్రైవేటు టీచర్స్ ఫోరం ఉపాధ్యా యులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


ఎంఈవోకు వినతిపత్రం అందిస్తున్న సంఘ నాయకులు

వేంకటేశ్వర దేవాలయ హుండీ ఆదాయం రూ. 17,342


హుండీ లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

కోరుట్ల: పట్టణంలోని అతిపురాతనమైన వేంకటేశ్వర స్వామి దేవాలయ హుండీ రూ. 17,342 సమకూరినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని వేంకటేశ్వర దేవాలయంలో హుండీ ఆదాయాన్ని సిబ్బంది లెక్కించారు. దేవాలయ శాఖ పరిశీ లకుడు శ్రీనివాస్, ఆలయ ఈవో శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ కిరణ్‌ల సమక్షంలో సిబ్బంది హుండీని లెక్కించారు. కార్యక్రమంలో ధర్మకర్తలు గోపాల్, శ్రీపతి, వెంక టేశ్వర్లు, సుకన్య అశోక్, రమేశ్, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, పూజారి నర్సింహాచారి, భక్తులు భూమానందం, దామోదర్ పాల్గొన్నారు.

ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు


ఉట్టికొడుతున్న చిన్నికృష్ణులు

కథలాపూర్: మండలంలోని అంబారిపేట ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ముం దస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపిక వేషాధారణలతో నృత్యాలు ప్రదర్శించి కృష్ణాష్టమి విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ వేతనాలు 3 లక్షలు విడుదల

కథలాపూర్: మండలంలోని 14 మంది ఎంపీటీసీల వేతనాలు నాలుగు నెలలకు గానూ 3 లక్షలు విడుదలయినట్లు సూపరింటెండెంట్ కట్కం ప్రభు తెలిపారు. ఒక్కో ఎంపీటీసీ, కోఆప్షన్ సభ్యునికి నెలకు 5 వేలు, ఎంపీపీకి 10 వేల చొప్పున ప్రభుత్వం విడుదల చేసిందని పేర్కొన్నారు. ఎంపీటీసీలకు వేతనాలను చెక్కులరూపంలో అందిస్తామన్నారు.

రాం యువసేన అధ్యక్షుడిగా రాజేశ్

కోరుట్ల: 26వ వార్డులో గల రాంనగర్ రాం యువసేన యూత్ అధ్యక్షుడిగా బండారి రమేశ్,ప్రధాన కార్యదర్శిగా మామిడిపల్లి విజయ్, ఉపాధ్యక్షులుగా తూం ప్రవీణ్, బొట్ల శివ, దేశవేని శ్రీకాంత్, కేలేటి రంజీత్, కోశాధికారిగా బెజ్జారపు రాజు, కార్యదర్శులుగా రాజారపు చింటు, దాసరి పవన్, చెట్లపల్లి శ్రీనివాస్, ఆకుల శివ, మరిపెల్లి అక్షయ్, మచ్చ విజయ్, రంజీత్, రాజ్, కార్యవర్గ సభ్యు లుగా పల్లికొండ అనిల్, మొండెద్దల వినయ్, సాయికుమార్, గజ్జి రాహూల్, గాలి వంశీ, రాకేశ్ ఎన్నికైనట్లు ప్రకటించారు.

జిల్లా ఉపాధ్యక్షుడిగా మాడవేని నరేశ్



కోరుట్ల: గంగపుత్ర సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా కోరుట్లకు చెందిన మాడవేని నరేశ్‌ను నియమించిట్లు శుక్రవారం జిల్లా అధ్యక్షుడు నాచుపెల్లి రెడ్డి ప్రకటించారు.



విద్యార్థులకు యూనిఫాం అందజేస్తున్న సర్పంచ్

యూనిఫాం అందజేత

రాయికల్: మండలంలోని ఆలూరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ప్రభుత్వం పంపిణీ చేసిన యూనిఫాంను సర్పంచ్ మెక్కొండ రాంరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాజన్న, ప్రధానోపాధ్యాయులు గంగాధర్, విద్యాకమిటీ చైర్మన్ జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో డీపీవో కార్యాలయం

- వర్షాలకు ఉరుస్తున్న భవనం
- రికార్డుల నిల్వకు ఇబ్బందులు
- ఉన్నవి రెండే గదులు
- ఒకే గదిలో సిబ్బంది అవస్థలు



వర్షపు నీటితో తడుస్తున్న రికార్డులు



డీపీవో గదిలో ఊరుస్తున్న నీరు

జగిత్యా అగ్రికల్చర్: జిల్లా కేంద్రంలోని పాత డివిజనల్ పంచాయతీ అధికారి కార్యాలయంలో ప్రస్తుతం జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం ఏర్పాటు చేశారు. రెవెన్యూ, విద్యాశాఖ మాదిరిగానే జిల్లా పంచాయతీ కార్యాలయం కూడా ప్రధానమైంది. జిల్లాలోని మొత్తం 330 గ్రామ పంచాయతీలకు సంబంధించిన సంక్షేమ పథకాలు, సమస్యలు ఇక్కడే పరిష్కారమవుతాయి. ఇంతటి ప్రాధాన్యం ఉన్న జిల్లా పంచాయతీ కార్యాలయ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. వర్షాలకు భవనం ఉరుస్తుండడంతో కార్యాలయంలోని రికార్డులు తడిసిపోతున్నాయి. సిబ్బంది కార్యాలయంలో కూర్చొని విధులు నిర్వహించడానికి జంకుతున్నారు. కార్యాలయంలో ఉన్నవి రెండు ఇరుకు గదులు. అందులో ఒక గదిలో డీపీవో ఉంటారు. మరో గదిలో సిబ్బంది, వారికి సంబంధించిన రికార్డులు ఉన్నాయి. దీంతో ఇబ్బందులు తప్పడం లేదు. పక్కనే ఉన్న ఎంపీడీవో కార్యాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన భవనానికి నిధులు మంజూరయ్యాయి. అదే కార్యాలయాన్ని అనుకొని ఉండడంతో ఆ ఎంపీడీవో భవనాన్ని తొలగించే క్రమంలో డీపీవో కార్యాలయ భవనానికి ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంది. పునర్విభజనలో భాగంగా జిల్లాగా ఏర్పడిన జగిత్యాలలో ప్రత్యేకంగా అన్ని విభాగాలకు కార్యాలయాలను కేటాయించారు. ఇందులో భాగంగా డీఆర్‌డీఏ కార్యాలయం ఆవరణలో ఒక గదిని కూడా డీపీవో కార్యాలయానికి కేటాయించారు. రికార్డులు, కంప్యూటర్‌లు అన్ని పాత కార్యాలయంలోనే ఉండడంతో ఇరుకుగా ఉందని, రికార్డులను కొత్తగా కేటాయించిన గదిలో భద్రపరుచునేందుకు ప్రయత్నాలు చేశారు. మిగతా కార్యాలయాలకు గదులు సరిపోవడం లేదని, డీపీవో కార్యాలయానికి కేటాయించిన గదిని తీసుకున్నారు. పాత కార్యాలయంలో ఒకే గదిలో సిబ్బంది కూర్చోవడానికి స్థలం లేక ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికే డీపీవో కార్యాలయానికి మరో చోట కార్యాలయాన్ని కేటాయించాలని ఉన్నతాధికారులకు నివేదికను సమర్పించినట్లు వివరించారు. కార్యాలయానికి వచ్చే సిబ్బంది, ప్రజలు కనీసం కూర్చోవడానికి, నిల్చోవడానికి ఇబ్బందులు తప్పడం లేదు.

ఉన్నతాధికారులకు నివేదించాం

-రాజన్న, డీపీవో, జగిత్యాల



కార్యాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. ఉన్న రెండు గదులు సరిపోవడం లేదు. కార్యాలయానికి వచేవారు కూర్చోవడానికి స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారు. కార్యాలయం ఇరుకుగా ఉండడం, శిథిలావస్థకు చేరుకోవడం వంటి పరిణామాలను ఉన్నతాధికారులకు నివేదించాం.

నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

జగిత్యాల అర్బన్: జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పలు ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం డీఈవో వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 8 గంటల నుంచి రాత్రి 7వరకు పాఠశాలలను నిర్వహిస్తూ విద్యార్థులను, ఉపాధ్యాయులను మానసికంగా ఒత్తిడికి గురిచేస్తున్నారని అన్నారు. సెలవులను పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రభుత్వ టీచర్లను పార్ట్‌టైం టీచర్లుగా వినియోగించకుంటున్నారన్నారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గడప చంద్రశేఖర్‌రావు, ఉపాధ్యక్షులు గంగాధర్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌చంద్ర, కోశాధికారి కృపాకర్, ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అంజన్న ఆలయ ఈవో పదవీకాలం

మల్యాల: కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం కార్య నిర్వాహణాధికారి పరకుశం అమరేందర్ పదవీకాలం గురువారంతో ముగిసింది. తిరిగి దేవస్థానంలో అమరేందర్‌నే నియమించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. రెవెన్యూశాఖలో డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేసిన అమరేందర్‌ను 2015 ఆగస్టు 8న ప్రభుత్వం కొండగట్టు దేవస్థానం ఈవోగా రెండేళ్ల కాలపరిమితితో నియమించాలి. అమరేందర్ అదే సంవత్సరం ఆగస్టు11న ఈవోగా బాధ్యతలు చేపట్టారు. చివర్లోనే తిరిగి నియామకంపై ఉత్తర్వులు జారీ అవుతాయని అందరూ ఎదురు చూశారు. రెండు రోజులు గడిచినా ఉత్తర్వులు రాలేదు. అమరేందర్‌నే తిరిగి ఈవోగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించాలి

జగిత్యాల టౌన్: ఎమర్జన్సీకి వ్యతిరేకంగా పోరాడిన వారిని స్వాతంత్ర్య సమర యోధులుగా గుర్తించాలని భారత్ సురక్షా సమితి జగిత్యాల జిల్లా శాఖ నాయకుడు రాచకొండ రాజయ్య కోరారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్‌లో చట్టం తీసుకువచ్చి సమరయోధులకు ఫించన్‌తో పాటు ఉచిత రైల్వేపాస్ ఇవ్వాలని కోరారు. భారత్ సురక్షా సమితి సభ్యులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ స్కాలర్ షిప్‌లకు విద్యార్థుల ఎంపిక

జగిత్యాల అర్బన్: కేంద్ర ప్రభుత్వం అందించే ఎక్సలెన్స్ స్కాలర్‌షిప్‌లకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్వీ జూనియర్ కళాశాలకు చెందిన 24 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కరస్పాడెంట్ మ్యాన మహేష్ శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులకు రూ.80 వేలు ప్రభుత్వం అందజేస్తుందని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ సంతోష్, ఏవో రాజయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

పుస్తె, మట్టెలు అందజేత

రాయికల్: మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన మారాసు గంగరాజం-దేవక్కల కూతురు లక్ష్మీ వివాహానికి శుక్రవారం కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పుస్తె, మట్టెలు అందజేశారు. గంగరాజం కరీంనగర్ డైరీలో సభ్యుడు కావడంతో పుస్తె, మట్టెలు అందించారు. సూపర్‌వైజర్ రమేష్, అధ్యక్షులు అంజిరెడ్డి, కార్యదర్శి శేఖర్ పాల్గొన్నారు.

స్పేస్ స్కూల్‌లో స్కూల్ ప్రెసిడెంట్ ఎన్నికలు



ఓటు హక్కును వినియోగించుకుంటున్న విద్యార్థులు

జగిత్యాల అర్బన్: గంజ్‌రోడ్‌లోని ఐఐటీ చుక్కారామయ్య స్పేస్ స్కూల్‌లో శుక్రవారం స్కూల్ ప్రెసిడెంట్ ఎన్నికలను నిర్వహించారు. విద్యార్థులకు దేశ రాజ్యంగ విధి విధానాలు, ప్రజాస్వామ్య పద్దతిలో నేతల ఎన్నికపై వివరించారు. పది మంది విద్యార్థులు పోటీ పడ్డారు. 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. గెలుపొందిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాడెంట్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, పన్నాల రాజిరెడ్డి, గడ్డం రామకృష్ణారెడ్డి, జీవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సామూహిక వరలక్ష్మీ వ్రతం



వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలు

జగిత్యాల అర్బన్: శ్రావణ మాసం సందర్భంగా జిల్లా కేంద్రంలోని గీతా విద్యాలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. బల్దియా చైర్‌పర్సన్ విజయలక్ష్మీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 75 మంది మాతలతో సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలు



గోపికల వేషధారణలో చిన్నారులు

జగిత్యాల అర్బన్: జిల్లా కేంద్రంలోని పోచమ్మవాడ శ్రీచైతన్య కాన్సెప్ట్ స్కూల్‌లో శనివారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కృష్ణుడు, గోపిక వేషధారణతో ఆకట్టుకున్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన ఆకట్టుకుంది. పాఠశాల కరస్పాడెంట్ గంగారెడ్డి, డైరెక్టర్ గోవర్ధన్, ప్రిన్సిపాల్ వినోద పాల్గొన్నారు.

రాయికల్: మండలంలోని ఇటిక్యాల మోడల్‌స్కూల్‌లో శుక్రవారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఉట్టికొట్టడానికి చిన్నారులు పోటీపడ్డారు. అంతకముందు పాఠశాలలో ఫ్రెషర్స్‌డే ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిభ పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవాలి

జగిత్యాల టౌన్: 2016-17 విద్యాసంవత్సరంలో పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ సంబంధిత పరీక్షల్లో 90శాతంపైగా ఉత్తీర్ణత మార్కులు సాధించిన యాదవ విద్యార్థులు శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవాలని యాదవ మహాసభ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ అధ్యక్షుడు వేల్పుల స్వామియాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 94402 36817లో సంప్రదించాలని సూచించారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు

- దంపతులకు తీవ్ర గాయాలు..
- చికిత్స పొందుతూ వివాహిత మృతి
- భర్త పరిస్థితి విషమం

చిగురుమామిడి: విధి వారిపట్ల చిన్నచూపు చూసింది. అప్పటివరకు వ్యవసాయ పనులు చేసుకుని ఇంటికి తిరుగుముఖం పట్టిన ఆ దంపతుల్లో ఇకరిని కారు రూపంలో మృత్యువు కబళించింది. అమ్మానాన్న ఇంటికొస్తారని ఎదురు చూస్తున్న వారి పిల్లలకు చేదు కబురందింది. ప్రమాదంలో తల్లిదండ్రులు గాయపడ్డారని.. ఆస్పత్రికి ఉన్న ఫలంగా చేరుకున్నారు. కానీ అప్పటికే అమ్మ ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోయింది. మరోవైపు చావుబతుకుల మధ్య ఉన్న నాన్నను చూసి పిల్లలు తట్టుకోలేకపోయారు. అమ్మ చివరి చూపు కూడా దక్కకపోవడంతో ఆ పిల్లల రోధనలు ఆపడం ఎవరి తరమూకాలేదు. తీవ్ర విషాదం మిగిల్చిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు.. చిన్నములుకనూర్ మండలంలోని గ్రామ శివారులోగల సబ్‌స్టేషన్ వద్ద శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓవివాహిత మృతి చెందింది. మరొకరికి తీవ్రగాయాలై పరి స్థితి విషమంగా ఉంది.

చిన్నముల్కనూర్‌కు చెందినమర్రి కొంరయ్య(45), మర్రి కళావతి (35)ఇద్దరు దంపతులు. వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. శుక్రవారం వారి వ్యవసాయ పొలంలోనే పనులు ముగించుకుని టీఎస్ 02 ఈ 5517 నెంబర్ గల ద్విచక్ర వాహనంపై ఇంటికి బయల్దేరారు. ఇదే క్రమంలో టీఎస్ 02ఈయూ 3717 నెంబర్ గలకారు సబ్‌స్టేషన్ వద్దకు రాగానే వీరి కొంరయ్య వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో ద్విచక్ర వాహనంపై ఉన్న దంపతులిద్దరికీ తీవ్రగాయాలయ్యాయి.వెంటనే ఇద్దరినీ కరీంనగర్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. కళావతికి చికిత్స అందిస్తుండగానే మృతి చెందింది. ఆమె భర్త కొంరయ్య పరిస్థితి విషమంగా ఉంది. మృతురాలికి ముగ్గురు కుమార్తెలున్నారు. రెండు సంవత్సరాల క్రితం పెద్ద కుమార్తెకు వివాహం చేశారు. ఇంకా ఇద్దరు కుమార్తెలు పెళ్లీడు కొచ్చారు. కళావతి మృతి చెందిన సంఘటనతో గ్రామంలో విషాదచాయలు నెలకొన్నాయి.స్థానిక ఎస్సై సంఘటన స్థలానికి చేరుకుని చర్యలు తీసుకున్నారు. ప్రమాదానికి కారణమైన కారుతో పాటు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.


ప్రమాదానికి కారణమైన కారు, నుజ్జునుజ్జయిన బైక్ (ఇన్‌సెట్లో మృతి చెందిన మర్రి కళావతి)


గాయపడిన కొంరయ్య

ఆస్పత్రిలో భార్య శవం.. ప్రాణాపాయ స్థితిలో భర్త

చిన్నములుకనూర్‌లో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదం విషాదం నింపింది. ప్రమాదంలో దంపతులిద్దరికీ గాయాలు కాగా భార్య మృతి చెందింది. భర్త ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. ఆస్పత్రిలో భార్యమృత దేహం, మరో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న భర్త పరిస్థితిని చూసిన వారందరూ కన్నీటి పర్యంతమయ్యారు.

ప్రమాదంలో గాయపడ్డ యువకుడి మృతి


బంగారి అవినాష్(ఫైల్)

కోల్‌సిటీ: అంతర్గాం మండలం బుగ్గరామస్వామి దేవాలయం వద్ద గతనెల 23న జరిగిన కారుబోల్తా ప్రమాదంలో గాయపడిన గోదావరిఖని గాంధీనగర్‌కు చెందిన బంగారి అవినాష్(27) హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. కారు ప్రమాదం జరిగిన రోజు ముగ్గురు మృతి చెందగా అవినాష్ తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. గాంధీనగర్‌లో నివాసముండే అవినాష్ తండ్రి శ్రీనివాస్ జీడీకే వన్‌ఇంక్లైన్‌లో పనిచేస్తున్నాడు. 20 రోజుల చికిత్స అనంతరం అవినాష్ మృతి చెందడం ఆకుటుంబం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈప్రమాదంలో ఇప్పటికీ నలుగురు మృతి చెందగా మరోయువకుడు చావుబతుకుల మధ్య పోరాటం చేస్తున్నాడు.

టైర్ చక్రం విరిగి ఆటో బోల్తా

- పలువురికి గాయాలు

క్యాలశ్రీరాంపూర్: టైర్‌చక్రం విరిగి ఆటో బోల్తా పడగా విరిగిన టైర్‌చక్రం ఎగిరివచ్చి ఎదురుగా వస్తున్న కారుకు తగలడంతో పలువురు గాయాలైన సంఘటన మండలంలోని ఇప్పలిపల్లిలో చోటు చేసుకుంది. కాల్వశ్రీరాంపూర్ మండలానికి చెందిన ఆటో జమ్మికుంట నుంచి కాల్వశ్రీరాంపూర్‌కు వస్తుండగా మార్గమధ్యలో ఇప్పలపల్లి గ్రామంలో టైర్‌చక్రం విరిగి ఆటోనుంచి ఊడిపోయి ఆటో బోల్తా పడింది. ఊడిపోయిన టైరు వేగంగా వచ్చి రహదారిపై పోతున్న కారుకు ఢీ కొనడంతో కారు అద్దాలు పగిలి కారులో ఉన్న నూకల తిరుమల తలకు తీవ్రగాయాలైనాయి.ఆటోలో ఉన్న జాలిగం లావణ్య నడుముకు, కన్నూరి ఎల్లమ్మ నడుముకు, చేతికి తీవ్రగాయాలు వారిని స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్సలు జరిపి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌కు తరలించారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

ముంజంపల్లిలో ట్రాక్టర్ దహనం


దహనమైన ట్రాక్టర్

పాలకుర్తి: మండలంలోని ముంజంపల్లి గ్రామంలో వ్యవసాయపొలంలో ఉన్న ట్రాక్టర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం తెల్లవారుజామున నిప్పంటించి దహనం చేశారు. గ్రామనికి చెందిన యాళ్ల దేవేందర్‌రెడ్డి ట్రాక్టర్‌ను ఐదురోజుల క్రితం బొమ్మసాని మొగిలి పొలం దున్నేందుకు కిరాయికి తెచ్చుకున్నాడు. గురువారం సాయంత్రం తన పొలంలో పనులు ముగిసిన తరువాత ట్రాక్టర్‌ను వదిలి ఇంటికి వచ్చాడు. శుక్రవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు పొలంలోనే ట్రాక్టర్‌కు నిప్పుపెట్టి తగులబెట్టారు. వ్యవసాయ పనులకు వెళ్లిన కూలీలు ట్రాక్టర్ మంటలను చూసి బాధితునికి సమాచారం అందించారు. మొగిలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బసంత్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జిల్లా ఎస్పీ సహా మిగతా 17 మందిని సస్పెండ్ చేయాలి

● నేరెళ్ల బాధితుల డిమాండ్

వేములవాడ: తమను చిత్రహింసలకు గురిచేసిన జిల్లా ఎస్పీ విశ్వజిత్ కంపాటి సహా మొత్తం 17 మంది పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని నేరెళ్ల బాధితులు డిమాండ్ చేశారు. వేములవాడలోని ఓప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెంట బానయ్య, పసుల ఈశ్వర్, కోల హరీశ్, చెప్యాల బాలరాజు, గందం గోపాల్, బత్తుల మహేశ్ శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. పోలీసులు పెట్టిన కరెంటు షాకులు, చిత్రహింసలకు తాము ఇప్పటికీ నడవలేకపోతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. నేరెళ్ల సంఘటన జరిగి 40 రోజులు గడిచిన అనంతరం కేవలం ఎస్ఐ రవీందర్‌ను సస్పెండ్ చేశారని, తమను చిత్రహింసలు పెట్టిన ఎస్పీపైనా, ఇతర పోలీసులపైనా చర్యలు తీసుకోలేదని అన్నారు. మంత్రి కేటీఆర్ తమతో చెప్పిన విషయాలకు, విలేకరుల సమావేశంలో మాట్లాడిన విషయాలకు పొంతన లేదని, కేవలం ఒక ఎస్ఐని సస్పెండ్ చేసి చేతులు దులుపుకుందామని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు.జిల్లా ఎస్పీతో పాటు మిగతా 17 మంది పోలీసులను సస్పెండ్ చేసి వారిపై హత్యాయత్నం కేసు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, తమపై నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. తమకు మెరుగైన వైద్యం అందించాలని, పునరావాసం కల్పించి, నష్టపరిహారం అందజేయాలని కోరారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఒకరికి జైలు శిక్ష

పెద్దపల్లిటౌన్: మద్యం సేవించి వాహనాలు నడిపిన పలువురికి జూనియర్ సివిల్ జడ్జీ రాజేందర్ జైలుశిక్ష , జరిమానాలు విధించారు. ఈ నెల తొమ్మిదిన ట్రాఫిక్ ఎస్సై రవికుమార్ బస్టాండ్ వద్ద డ్రంకన్ డ్రైవ్ చేపట్టారు. బ్రీత్ ఎన్‌లైజర్ ద్వారా పరీక్షలు చేస్తుండగా ముగ్గురు పట్టుబడినట్లు తెలిపారు. వారిని జడ్జీ ముందు హాజరుపరచగా పెద్దపల్లికి చెందిన బండారి వెంకన్నకు 10 రోజులుజైలు శిక్ష, పెద్దకల్వలకు చెందిన దేవనందుల శ్రీదర్, బొంపెల్లికి చెందిన అరికిల్లా నవీన్‌కు పదిహేను వందల రూపాయల జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ పేర్కొన్నారు. వాహన చోదకుడు వెంట డ్రైవింగ్ లెసెన్స్‌తో పాటు అన్ని పత్రాలు ఉండాలన్నారు. హెల్మెట్ వాడటం అలవాటు చేసుకోవాలని సూచించారు.

పురుగుల మందుతాగి యువకుడి ఆత్మహత్య

కాల్వ శ్రీరాంపూర్: పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కునారం గ్రామ పరిధిలోని జాఫర్‌ఖాన్‌పేటలో చోటుచేసుకుంది. మృతుని కుటుంబసభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆగ్రామానికి చెందిన యాదగిరి రాజేందర్(21) వివాహం చేసుకునే ఆలోచనతో రెండు లక్షలు ఖర్చు పెట్టి ఇంటికి మరమ్మతులు చేయించారు. ఈమధ్యలో రాజేందర్‌కు కిడ్నీలో రాళ్లు రావడంతో కొద్ది రోజులుగా ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నాడు. రాళ్లు కరగకపోవడంతోపాటు శస్త్ర చికిత్స చేసుకునేందుకు డబ్బులులేక తీవ్ర మనస్థాపానికిగురై శుక్రవారం పురుగుల మందు డబ్బాతో చేను వద్దకు వెళ్లాడు. సాయంత్రం చేనులో పడిఉన్న రాజేందర్‌ను చుట్టుపక్కలవారు, గొర్రెల కాపరులు చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు వచ్చి చూసేసరికి రాజేందర్ అప్పటికే మృతి చెందాడు. మృతుని కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

కోల్‌సిటీ: గోదావరిఖనిలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలోఓయువకుడు తీవ్రగాయాలపాలయ్యాడు. గోదావరిఖని మార్కండేయకాలనీకి చెందిన నంద నవీన్(35) ఫైవింక్లయిన్ నుంచి పెద్దంపేటకు వెళుతుండగా ముందు వెళుతున్న ట్రాక్టర్ ట్రాలీని వెనుక నుంచి ఢీకొట్టడంతో నవీన్‌కు తీవ్రగాయాలయ్యాయి.నవీన్‌ను గోదావరిఖని ప్రభుత్వాసుపత్రికి తరలించి పరిస్థితి విషమంగా ఉండడంతో కరీంనగర్‌కు తరలించారు

వైద్యుల నిర్లక్ష్యంతో మహిళ మృతి

● 10 గంటల పాటు మృతదేహంతో ఆందోళన


ఆసుపత్రి ఆవరణలో రోధిస్తున్న బంధువులు (సుజాత మృతదేహం)

జమ్మికుంట: జమ్మికుంటలోని ఆస్పత్రికి గర్భసంచి ఆపరేషన్ కోసం వచ్చిన ఓమహిళ శుక్రవారం మృతి చెందింది. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే మృతి చెందిందని మృతురాలి బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆస్పత్రిలోని ఫర్నీచర్ ధ్వంసం చేసి మృతదేహంతో ఆందోళనకు దిగారు. జయశంకర్ జిల్లా మొగుళ్లపల్లి మండలం పెద్దకోమటిపల్లి గ్రామానికి చెందిన మెరుగు తిరుపతి, సుజాత (35) దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. తిరుపతి గీత కార్మికుడిగా పనిచేస్తున్నాడు. కొద్ది రోజుల క్రితం సుజాతను గర్భసంచి ఆపరేషన్ కోసం జమ్మికుంటలోని మల్టీస్పెషాల్టీ ఆసుపత్రికి వచ్చారు. వైద్యులు గర్భసంచి ఆపరేషన్ చేశారు. ఆపరేషన్ తర్వాత నుంచి సుజాతకు వాంతులు అయ్యాయి. ఈ విషయాన్ని బంధువులు వైద్యుల దృష్టికి తీసుకువెళ్లినా వారు ఏం కాదని సమాధానం ఇచ్చినట్లు తెలిపారు. ఐదురోజుల తర్వాత ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. ఇంటికి వెళ్లిన తర్వాత సుజాతకు పొట్ట ఉబ్బడంతో తిరిగి ఆసుపత్రికి తీసుకువచ్చారు. పొట్టలో పేగు మలక పడిందని, చిన్న ఆపరేషన్ చేస్తే సరిపోతుందని వైద్యులు తెలిపారు. గురువారం సాయంత్రం ఆపరేషన్ థియేటర్‌లోకి తీసుకువెళ్లారు. కొద్దిగంటల తర్వాత రక్తం అవసరం ఉందని, హన్మకొండకు వెళ్లి తీసుకురావాలని బంధువులకు సూచించారు. రక్తం తీసుకుని వస్తున్న బంధువులకు ఆసుపత్రి నిర్వాహకుల నుంచి ఫోన్ వచ్చింది. సుజాతను హన్మకొండ ఆసుపత్రికి అంబులెన్స్‌లో పంపిస్తున్నామని, ప్రాణానికి ప్రమాదం లేదని బంధువులకు తెలిపారు. అక్కడి వైద్యులు సుజాతను పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహంతో తెల్లవారు జామున ఆసుపత్రికి చేరుకున్న బంధువులు ఆందోళనకు దిగారు. అప్పటికే ఆసుపత్రి నిర్వాహకులు అక్కడి నుంచి జారుకోవడంతో ఆగ్రహం పట్టలేక బంధువులు ఫర్నీచర్ ధ్వంసం చేశారు. ఆసుపత్రి ఆవరణలో మృతదేహంతో 10గంటల పాటు ధర్నా, రాస్తారోకో చేపట్టారు. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'ఖని'లో గుట్కా పట్టివేత.. ముగ్గురి అరెస్టు


సమావేశంలో మాట్లాడుతున్న సీఐ గజ్జి కృష్ణ

కోల్‌సిటీ: నిషేధిత గుట్కా, అంబార్‌ను విక్రయిస్తున్న ముగ్గురిని పట్టుకుని వారివద్ద నుంచి భారీ ఎత్తున అంబార్, ఎంసీలను స్వాధీనం చేసుకున్నట్టు వన్‌టౌన్ సీఐ గజ్జి కృష్ణ తెలిపారు. శుక్రవారం గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కర్ణాటక రాష్ట్రం బీదర్ నుంచి భారీ ఎత్తున గోదావరిఖనికి గుట్కా వచ్చిందనే సమాచారంతో వన్‌టౌన్ ఎస్ఐ మహేందర్ ఆధ్వర్యంలో క్రైమ్ పార్టీ బృందం మారుతినగర్‌లోని పెండం సదానందంలో ఇంట్లో సోదాలు చేయగా 350 ఎంసీ, 100ప్యాకెట్ల అంబార్లను, చంద్రశేఖర్‌లో నివాసముండే మట్టపర్తి శ్రీనివాసరావు ఇంట్లో 250 ఎంసీ గుట్కా, 300 అంబార్ ప్యాకెట్లను, మార్కండేయకాలనీలో నివాసముండే తలకోట సాంబయ్య ఇంట్లో ఆరు ఎంసీ, ఆరు అంబర్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్టు, వీటి విలువ రూ.2,54, 880ఉంటుందన్నారు. వీరు కొద్దిరోజులుగా బీదర్ నుంచి ఇక్కడికి నిషేధిత గుట్కాలను, అంబర్‌లను తీసుకువస్తున్నారని, ఎవరు ఇస్తున్నారనే కోణంలో విచారణ జరుపుతున్నామని,అసలు సూత్రదారుడిని త్వరలోనే పట్టుకుంటామని సీఐ తెలిపారు. గుట్కానుపట్టుకున్న ఎస్ఐ మహేందర్, కానిస్టేబుల్ జంపయ్య, రాములుగౌడ్, సదానందం, ఏలియాలను సీఐ అభినందించారు. సమావేశంలో ఎస్ఐలు రమేష్‌బాబు, దేవయ్య, మహేందర్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేరెళ్ల ఘటనపై

డీజీపీ విచారణకు ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఆదేశం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

నేరెళ్ల సమీపంలో ఇసుక లారీ ఢీకొని ఒకరు మృతి చెందడం, ఆగ్రహించిన ప్రజలు పలు లారీలను దహనం చేయడంతో పోలీసులు నేరెళ్ల, జిల్లెల్ల గ్రామస్థులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ తెలంగాణ డీజీపీచే విచారణకు ఆదేశించింది. పారదర్శకంగా విచారణ జరిపించి నాలుగు వారాల్లో నివేదిక సమర్పించాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ తెలంగాణ డీజీపీని ఆదేశించడం కలకలం సృష్టిస్తున్నది. కమిషన్ ఆదేశాలతో అటు బాధితులు ఇటు విపక్షాల నేతలు సంతోషాన్ని వ్యక్తం చేస్తుంటే అధికారపక్షంలో ఏం జరగబోతున్నదోనన్న కలకలం బయల్దేరింది. ఇప్పటికే ఈ ఘటనపై ప్రభుత్వ ఆదేశాల మేరకు కరీంనగర్ రేంజ్ డీఐజీ సి రవివర్మ విచారణ జరిపి సమర్పించిన నివేదిక మేరకు సిరిసిల్ల సీసీఎస్ ఎస్ఐ రవీందర్‌ను సస్పెండ్ చేశారు.

ఎస్పీని సస్పెండ్ చేయాలని డిమాండ్

రవీందర్‌తోపాటు థర్డ్ డిగ్రీలో పాల్గొని విచక్షణ రహితంగా బాధితులను చితకబాదిన ఎస్పీ విశ్వజిత్, మరో 18 మంది పోలీసులను సస్పెండ్ చేయాలని బాధిత కుటుంబాల నుంచే కాకుండా విపక్షాలు, వివిధ ప్రజా సంఘాల నుంచి డిమాండ్ వస్తున్నది. కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ, సీపీఎంతోపాటు టీజేఏసీ, ఇతర ప్రజా సంఘాలు, దళిత సంఘాలు ఈ సంఘటనపై 20 రోజులపాటు ఆందోళనలు నిర్వహించి అధికార టీఆర్ఎస్ పార్టీపై, ప్రభుత్వంపై ఆరోపణల దాడిని చేసి దోషిగా ప్రజల్లో నిలిపే ప్రయత్నం చేయడంతో తెలంగాణ సర్కార్ ఇప్పటికే ఇరకాటంలో పడింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ఇసుక మాఫియా అధికారాన్ని చెలాయిస్తూ తామే ప్రభుత్వమన్నట్లుగా వ్యవహరిస్తున్నదని సీఎంవోలో ఉన్న ఒక కీలక వ్యక్తి ఈ ఇసుక వ్యాపారం వెనుక ప్రధాన పాత్రధారిగా ఉన్నారని, మంత్రి కేటీఆర్‌కు, ప్రభుత్వ పెద్దలకు తెలియకుండా ఈ వ్యవహారం నడవడం లేదని రాజకీయ పక్షాలు ఆరోపించాయి. కాంగ్రెస్ పార్టీ తాజాగా ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు చేసింది. అయితే ఇంతకు ముందే జాతీయ ఎస్సీ కమిషన్‌కు కూడా ఫిర్యాదు చేసి కమిషన్ సభ్యుడు వచ్చి స్వయంగా విచారణ జరిపేలా చూసింది.

బాధితులను పరామర్శించిన వివిధ పార్టీల సీనియర్ నేతలు

మాజీ లోక్‌సభ స్పీకర్ మీరాకుమార్ కూడా వచ్చి బాధితులను, బాధిత కుటుంబాలను స్వయంగా కలిసి పరామర్శించారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు వీ హన్మంతరావు, మల్లు భట్టివిక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ మొదట ఈ సంఘటనను వెలుగులోనికి తీసుకొనివచ్చి ఉద్యమంగా రూపొందడానికి క్రియాశీల పాత్ర వహించింది. ఆ పార్టీకి చెందిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు తదితరులు కూడా బాధితులను పరామర్శించి వారికి అండగా నిలిచారు. టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి, మోత్కుపల్లి నర్సింహులు, సీపీఐ నాయకుడు చాడ వెంకట్‌రెడ్డి, ప్రజాఫ్రంట్ నాయకురాలు విమలక్క, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ, తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం బాధితులను పరామర్శించి ఇసుక మాఫియా వ్యవహారాలు, పోలీసుల థర్డ్ డిగ్రీ ప్రయోగంపై విచారణకు డిమాండ్ చేశారు. దళిత సంఘాలు, ప్రజా సంఘాలు, మావోయిస్టు పార్టీ కూడా ఇసుక మాఫియాకు వ్యతిరేకంగా ప్రకటనలు చేస్తూ టీఆర్ఎస్ నేతలే ఈ ఇసుక అక్రమ రవాణా వెనుక ఉన్నారంటూ ఆరోపించారు. అధికారంలో ఉన్న పార్టీ పెద్దల ఆదేశాల మేరకే ఇసుక రవాణాను ఇక ముందు ఎవరు అడ్డుకోకుండా చూసేందుకు ప్రజలను బెదిరించడానికే నేరెళ్ల, జిల్లెల్ల ఘటనకు బాధ్యులుగా ఆరోపిస్తూ పలువురిపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ప్రజల్లో ప్రచారం జరుగుతోంది. ఈ ఘటన అధికార టీఆర్ఎస్ పార్టీకి ముఖ్యంగా రాష్ట్ర మంత్రి వర్గంలో సిరిసిల్ల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి కేటీఆర్‌కు రాజకీయంగా తీవ్ర నష్టం కలిగించడంతో ఎట్టకేలకు అధికార పార్టీ రంగంలోకి దిగింది.

ఎంపీ వినోద్ కుమార్ పరామర్శ

వేములవాడ శాసనసభ్యుడు, కరీంనగర్‌ఎంపీ వినోద్ కుమార్ బాధితులను పరామర్శించారు. ఆ మరుసటిరోజు మంత్రి కేటీఆర్ కూడా బాధితులను కలిసి వారికి జరిగిన కష్టనష్టాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సంఘటన విచారణ జరిపించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ డీఐజీ రవివర్మ విచారణ జరిపి నివేదిక ఇవ్వగా వెంటనే సీసీఎస్ ఎస్సైని సస్పెండ్ చేశారు. అయినా ఆందోళనలు సద్దుమణగలేదు. స్వయంగా బాధితులే మంత్రి ప్రకటనతో సంతృప్తి చెందలేదని తమను థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఎస్పీతోపాటు పోలీసులందరిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు కూడా వారిపై నమోదు చేయాలని డిమాండ్‌ను రాజకీయపక్షాలు బలంగా ముందుంచుతున్నాయి. ఇవే డిమాండ్లతో కాంగ్రెస్ పార్టీ ఎన్‌హెచ్‌ఆర్‌సీ కడపతట్టి విచారణ జరిపించాలని కోరగా కమిషన్ కూడా తీవ్రంగా స్పందించింది. తెలంగాణ డీజీపీని విచారణ జరిపించి నివేదిక సమర్పించాలని ఆదేశించడంతో ఏం జరగబోతుందోనని అటు టీఆర్ఎస్‌లోనూ, ఇటు పోలీసు వర్గాల్లోనూ కలకలం బయల్దేరింది. పోలీసుల థర్డ్ డిగ్రీ వ్యవహారం ప్రధానాంశంగా మారి ఇసుక అక్రమ రవాణా వ్యవహారం తెరమరుగవుతున్నదనే భావన కూడా ప్రజల్లో కలుగుతున్నది. అసలు ఇసుక అక్రమ రవాణా కారణంగానే ప్రజల ప్రాణాలు పోతున్నాయని ప్రభుత్వానికి 3వేల కోట్ల ఆదాయం వచ్చినా అంతకు పదింతలు అక్రమ రవాణాదారులు సంపాదిస్తున్నారని ఇందులో అధికారపక్ష నేత ప్రమేయమే అధికంగా ఉందని వీటన్నింటిపై విచారణ జరుగుతుందా లేదా కేవలం నేరెళ్ల, జిల్లెల్ల ఘటన నేపథ్యంలో 8 మందిని పోలీసులు చిత్రహింసలు పెట్టిన సంఘటనే విచారణకు నోచుకొని బాధ్యులైన పోలీసులు బలిపశువులుగా మారతారా అనేవి ఇప్పుడు ప్రజల్లో చర్చనీయాంశాలుగా మారాయి.

ఎస్పీపై చర్యలు తీసుకోవాలి

● న్యాయం కోసం ఎక్కడికైనా వెళ్తాం ● డీజీపీని కలిసిన అఖిలపక్షం

హైదరాబాద్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : నేరెళ్ల ఘటనకు బాధ్యుడైన ఎస్పీపై చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష నేతలు డీజీపీ అనురాగ్ శర్మను కోరారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన ప్రతి పోలీస్‌పై చట్టప్రకారం చర్యలు తీసు కోవాలని, న్యాయంకోసం తాము ఎక్కడికైనా వెళ్లేందుకు సిద్ధమని డీజీపీకి చెప్పామన్నారు. అఖిలపక్ష నేతలు డీజీపీ అనురాగ్ శర్మను ఆయన కార్యాలయంలో శుక్రవారం కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు.

అనంతరం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెండ్ భట్టివిక్రమార్క మాట్లాడుతూ నేరెళ్ల ఘటన జరిగి దాదాపు 40 రోజులు అవుతున్నా ఇప్పటి వరకు బాధ్యులైన పోలీస్ అధికారులు, సిబ్బందిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని డీజీపీని అడిగామన్నారు. ఎస్పీ తోసహా బాధ్యులైన సిబ్బందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశామన్నారు.

పోలీస్ అధికారులు కేటీఆర్ చెప్పినట్లు చేస్తున్నారని టీటీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఎస్సైని సస్పెండ్ చేసిన విషయం కేటీఆర్‌కు అందరికంటే ముందుగా ఎలా తెలిసిందని ఆయన ప్రశ్నించారు. నేరెళ్ల బాధితులకు న్యాయం చేసేందుకు గవర్నర్, రాష్ట్రపతి, ఉన్నత న్యాయస్థానం వరకు వెళ్తామని రేవంత్ రెడ్డి చెప్పారు. బాధితుల్లో దళితులే ఎక్కువగా ఉన్నారని, వారి ఫిర్యాదుపై ఇప్పటి వరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదన్నారు. స్థానిక పోలీస్‌ల నిర్లక్ష్యంపై డీజీపీకి ఫిర్యాదు చేశామని ఆయన చెప్పారు. సీఎం నియోజకవర్గంలో ఏం జరిగినా పోలీసులు పట్టించుకోరా అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడా వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. ఘటనపై సిట్టింగ్ హైకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి ప్రొ. విశ్వేశ్వర్‌తోపాటు డీజీపీని కలిసిన వారిలో ఉన్నారు.

'ప్రాజెక్టులు కట్టిందెక్కడ.. అడ్డుకున్నదెప్పుడు..?'

కరీంనగర్ టౌన్: కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రాజెక్టులు కట్టకుండా కోర్టుల్లో కేసులు వేసి అడ్డుపడుతున్నారంటూ పదేపదే చెబుతున్న కేసీఆర్ అసలు మూడేళ్ళలో మీరు ప్రాజెక్టులు కట్టింది ఎక్కడ, మేము అడ్డుకున్నదెప్పుడని, కేవలం వైఫల్యాలను, తప్పులను కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ శాసనసభాపక్ష ఉపనేత, జగిత్యాల ఎమ్మెల్యే టీ.జీవన్‌రెడ్డి సీఎం కేసీఆర్‌పై మండిపడ్డారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మూడేళ్ళలో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చకుండా తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే శ్రీరాంసాగర్ పునరుజ్జీవ పథకానికి శంకుస్థాపన చేశారని ఆరోపించారు. శుక్రవారం కరీంనగర్ ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మల్లన్న ప్రాజెక్టును పూర్తి చేయలేమని, 2019 ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ప్రజలను మభ్యపెట్టేందుకే ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకమని ఎద్దేవా చేశారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు నిర్మాణం చేసిన 32 ఏళ్ళలో ఆయకట్టు కింద ఏ ఒక్కపంటకు నీరు ఇవ్వని సందర్భం లేదని అన్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నాలుగేళ్ళు ఖరీఫ్ పంటకు నీరు ఇచ్చి రబీకి వదలలేదని, మరో నాలుగు సంవత్సరాలు కేవలం రబీకి మాత్రమే ఎస్సారెస్పీ నీరు అందిందని చెప్పారు. 2014-15, 2015-16లో సీజన్ అనుకూలించక ఆయకట్టు చివరి భూములకు నీరందించలేనిది వాస్తవమని అన్నారు. ఎస్సారెస్పీని బలోపేతం చేసేందుకు వర్షాధారంతో కాకుండా అదనంగా నీటిని చేకూర్చాలని భావిస్తే



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

సంతోషిస్తామన్నారు. మల్లన్నసాగర్ నీరు మెదక్‌కు పరిమితం కాదని హల్దీవాగు ద్వారా నిజాంసాగర్ వరకు తీసుకెళ్తామని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పుడు ఒక మెట్టుదిగొచ్చి ఫ్లడ్‌ఫ్లో కెనాల్ ద్వారా ఎస్సారెస్పీకి 60 టీఎంసీల నీటిని తరలించాలనే సంకల్పంతో పునరుజ్జీవంకు శంకుస్థాపనచేశారని చెప్పారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్ బేషజాలకు పోకుండా గోదావరి జలాలను సద్వినియోగం చేసుకునేందుకు కడెం ప్రాజెక్టు కింద నాలుగైదు బ్యారేజీలను నిర్మించి నీటిని నిల్వ చేయాలని, అలాగే పాత డిజైన్ ప్రకారంగా ఎల్లంపల్లి నుంచి ఎస్సారెస్పీకి రివర్స్‌నీటిని పంపింగ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కర్ర రాజశేఖర్, టీపీసీసీ మహిళాకాంగ్రెస్ కార్యదర్శి గందెమాధవి మహేశ్, నాయకులు బండ శంకర్, చాడగొండ బుచ్చిరెడ్డి, గందె మహేశ్, బాశెట్టి కిషన్, తాటికొండ భాస్కర్, సుంకరి గణపతి తదితరులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సంకల్పం నెరవేరుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృందకార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారు కీలక పదువులు అందుకుంటారు. కీలక పత్రాలు అందుకుంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు. మనసు ఉల్లాసంగా ఉంటుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సంస్మరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): గృహావసరాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకర సమయం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రుల కలయిక ఆనందం కలిస్తుంది. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మా వాళ్లను కాపాడండి



కలెక్టరేట్‌కు తరలివచ్చిన ఒమన్ బాధిత కుటుంబసభ్యులు

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : కూలీనాలీ చేసుకుని బతికేవాళ్లం. ఒమన్‌కు పోతే మంచి జీతంతో పాటు మా కుటుంబాలు బాగు పడతాయనుకున్నాం. తక్కువ జీతమైనా కంపెనీ బాగుందని వెళ్తే ఇప్పుడు కంపెనీ యాజమానులు మా వాళ్లను మోసం చేసిండ్రు. ఐదు మాసాలుగా జీతాలు ఇస్తలేరట. తినడానికి తిండి లేక ఇబ్బందులు పడుతున్నారు. గంజి మెతుకులు తాగుతున్నారు.. జీతం ఇవ్వమని గట్టిగా అడిగితే టిక్కెట్ చేతిలో పెట్టి ఖర్చుల కోసమంటూ ఏడు రియాల్‌లు ఇస్తూ ఇంటికి పంపుతున్నారు. రెక్కల కష్టాన్ని నమ్ముకున్నోళ్లం. మా కష్టం మాకు వచ్చేలా చూడండి.. మా వాళ్లను క్షేమంగా ఇంటికి చేర్చాలని ఒమన్‌లో ఇబ్బందులు పడుతున్న జగిత్యాల జిల్లాలోని బాధితుల కుటుంబసభ్యులను వేడుకుంటున్నారు. జగిత్యాల జిల్లాలోని దాదాపు 30 మందికి పైగా బాధితులు ఒమన్‌లో ఇబ్బందులు పడుతుండగా, వారి కుటుంబ సభ్యులంతా శుక్రవారం జగిత్యాల కలెక్టరేట్‌కు తరలివచ్చారు. కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో ఏవోకు వినతిపత్రం ఇచ్చి ప్రభుత్వానికి నివేదికలు పంపాలంటూ ప్రాధేయపడ్డారు.

ఒమన్‌లో అష్టకష్టాలు..

జగిత్యాల జిల్లా నుంచి ఉపాధి నిమిత్తం అనేక ఏళ్లుగా గల్ఫ్ బాట పడుతున్నారు. దుబాయ్, మస్కట్, సౌదీకి ఈ ప్రాంతానికి చెందిన వేలాది మంది వెళ్తుంటారు. ఒమన్‌లో 'పేరొందిన పెట్రోఫ్ కంపెనీలో మంచి ఉద్యోగాలు ఉండటంతో జగిత్యాల జిల్లా నుంచి దాదాపు 30 మందికి పైగా ఏడెనిమిది సంవత్సరాలకు పైగా వెళ్తున్నారు. రోజుకు ఒమన్ 90 రియాల్ (రోజుకు రూ.162)ల జీతం ఉండి. మంచి కంపెనీ కావడంతో పాటు పని కూడా సులువుగా ఉండటంతో జిల్లా నుంచి వెళ్లినవారు రెండు, మూడేళ్లకోసారి ఇంటికి వచ్చి, మళ్లీ అదే కంపెనీలో పని చేసేందుకు వెళ్లారు. నెలనెలా జీతం ఇచ్చిన ఆ కంపెనీ ఏడాదికోసారి అదనంగా ఒక నెల జీతం కలిపిస్తూ వచ్చింది. అయితే ఐదారు మాసాలుగా జీతాలు ఇవ్వడం నిలిపివేసింది. ఇదేమిటంటే కంపెనీలో పని లేదని, ఇంటికి వెళ్లాలని కంపెనీ ప్రతినిధులు పేర్కొనడంతో చాలా కాలంగా పని చేస్తున్న కార్మికులు గందరగోళంలో పడ్డారు. ఐదు మాసాలుగా జీతాలు ఇవ్వకపోగా, ఏడెనిమిది సంవత్సరాలుగా చేసిన గ్రాట్యుటీ డబ్బులు కూడా ఇవ్వకుండా ఇంటికి వెళ్లాలని పేర్కొనడంతో కంపెనీ ప్రతినిధులను నిలదీశారు. దీంతో వారందరిని రూమ్‌లో బంధించడంతో కొద్ది రోజులుగా జిల్లావాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆంధ్రజ్యోతి మెయిన్, టాబ్లాయిడ్‌లో శుక్రవారం 'ఒమన్‌లో తెలుగువారి కష్టాలు' శీర్షికన ప్రత్యేక కథనం ప్రచురితమైంది. ఇది చూసిన ప్రవాసీ మిత్ర నిర్వాహకులు మంద భీంరెడ్డి, కడార్ల రంజిత్‌లు బాధితులను కలిసి వివరాలు సేకరించారు. రాయికల్ మండలం మైతాపూర్‌కు చెందిన బాలపెల్లి గంగారెడ్డి, కథలాపూర్‌కు చెందిన బొక్క రాజన్న, ఇటిక్యాలకు చెందిన గుగ్గిల్ల స్వామి, ఊట్నూరి అశోక్, పోరుమల్లకు చెందిన జంబుక సాయిలు, కొడిమ్యాలకు చెందిన చెన్న వెంకటేశ్వర్లు, గంగాపూర్‌కు చెందిన చెనవేని గంగయ్యతో పాటు మరికొందరు ఒమన్‌లో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసింది.

కలెక్టరేట్‌కు తరలివచ్చిన కుటుంబసభ్యులు

ఒమన్‌లో ఇబ్బందులు పడుతున్న వారి కుటుంబసభ్యులు శుక్రవారం జగిత్యాల కలెక్టరేట్‌కు తరలివచ్చారు. ఇంటికి వద్దామంటే చేతిలో డబ్బులు లేక ఆందోళనలో ఉన్నారని వారి కుటుంబసభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. గంగారెడ్డి సతీమణి భార్య మమత, రాజన్న భార్య సుజాత, స్వామి భార్య లత, కొడుకు రమేష్, అశోక్ భార్య సత్య, సోదరుడు నరేష్, సాయిలు భార్య కవిత, కుమారుడు సాకేత్, వెంకటేశ్వర్లు భార్య రాణి, కూతురు శిరీషా, గంగయ్య భార్య కళ్యాణి, కూతురు శిరీషా, అక్క-బావ గంగవ్వ, లింబాద్రి, కొడుకు శివసాయి, అమ్మ రాజవ్వలు తరలివచ్చి కలెక్టరేట్ ఎదుట నిరీక్షించారు. జిల్లా కలెక్టర్ శరత్ అందుబాటులో లేదని తెలియడంతో కలెక్టరేట్ ఏవో మహేశ్వర్‌కు వినతిపత్రం సమర్పించారు. కూలీనాలీ చేసుకుని బతుకుతున్నామని, ఒమన్‌లో కంపెనీవాళ్లు మోసం చేయడంతో రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని ఆవేదన చెందారు. ఎలాగైనా మీరు ప్రభుత్వానికి పంపి, మా కుటుంబ పెద్దలు క్షేమంగా ఇంటికి వచ్చేలా చూడాలని, ఐదు మాసాల జీతంతో పాటు ఇతర డబ్బులు ఇప్పించాలని వేడుకున్నారు.



కంపెనీ వాళ్లు ఇబ్బందులు పెట్టారు

ఉప్పులూటి రమేష్, ఇటిక్యాల

మాది రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామం. 8 సంవత్సరాలుగా ఒమన్‌కు పోతున్నాం. పెట్రోఫ్ కంపెనీలో తక్కువ జీతమైనా బాగుందనుకుని పని చేసినా. మూడు నెలల జీతాలు ఇవ్వకుండా నిలిపివేశారు. కంపెనీలో పని లేదని, జీతాలు ఇవ్వలేమన్నారు. నాకు రావాల్సిన గ్రాట్యుటీ కూడా ఇవ్వలేదు. చేతిలో డబ్బులు లేక తినడానికి కష్టమైంది. చేసేదేమీ లేక ఇంటికి పోతానని చెప్పినా. ఖర్చుల కింద ఏడు రియాల్‌లతో పాటు ఫ్లైట్ టిక్కెట్ ఇచ్చి ఇంటికి పొమ్మన్నారు. వచ్చాను.



మా ఆయన ఇంటికి వచ్చేలా చూడండి..

బాలపెల్లి మమత, మైతాపూర్

మా ఆయన గంగారెడ్డి ఒమన్‌లో ఇబ్బందులు పడుతున్నాడు. తినడానికి తిండి లేక ఎన్నో అవస్థలు ఎదురవుతున్నాయి. ఏడుసుకుంటూ బాధతో ఇంటికి ఫోన్ చేసిండు. సార్లూ.. మా ఆయన క్షేమంగా ఇంటికి వచ్చేలా చూడండి. జీతాలు ఇవ్వక పోవడంతో చేతిలో డబ్బులు లేక కష్టంగా కాలం వెల్లదీస్తున్నారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి అక్కడి వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి.



ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు..

చెన్న వాణి, కొడిమ్యాల

ఒమన్‌కు పోతే మా కుటుంబం బాగుపడుతుందనుకున్నాం. ఎన్నో కష్టాలు పడి అప్పు చేసి పోయిండు. ఇప్పుడు అక్కడ జీతం ఇస్తలేరట. ఐదు నెలల నుంచి పైసలు లేకపోవడంతో తినడానికి కష్టమవుతుందట. పెద్ద సార్లు చొరవ చూపి మా ఆయన వెంకటేశ్వర్లు ఇంటికి వచ్చేలా చూడాలి. అక్కడ పనిచేసిన కార్మికులకు న్యాయం జరిగేలా అధికారులు కృషి చేయాలి. తక్కువ జీతమైనా కంపెనీ బాగుందని వెళ్తే ఇప్పుడు కంపెనీ యాజమానులు మా వాళ్లను మోసం చేసిండ్రు. న్యాయంగా రావాల్సిన డబ్బులు అందేలా చూడాలి.

రైతన్నల రుణం తీరలేదు



● అందని నాలుగో విడత రుణమాఫీ నిధులు ● నిధులు విడుదల చేయని ప్రభుత్వం

జగిత్యాల అగ్రికల్చర్ : రైతు రుణమాఫీలో భాగంగా ప్రభుత్వం చివరి నాలుగో విడత రుణమాఫీ ప్రకటించినా రైతులకు అందలేదు. జిల్లాలో సుమారు రూ.16 కోట్ల మేర మాఫీ నిధులు రావాల్సి ఉంది. ఈ నిధులు వస్తే రీషెడ్యూల్‌ను చేసుకునేందుకు అన్నదాతలు ఎదురు చూస్తున్నారు. మరోవైపు తీసుకున్న రుణం అసలుతోపాటు వడ్డీ కట్టి రెన్యువల్ చేసుకోవాలని బ్యాంక్ అధికారులు చెబుతున్నారు. రుణం తీసుకుని సంవత్సరం దాటితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలిచ్చే రాయితీలను కోల్పోవాల్సి వస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

జిల్లాలో 1,01,176 మంది రైతులకు లబ్ధి..

జగిత్యాల జిల్లా పరిధిలో మొత్తం 1,55,181 మంది రైతులు ఉండగా టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.లక్షలోపు తీసుకున్న పంట రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించింది. ఈ మేరకు జిల్లాలో మొత్తం 1,01,176 మంది రైతులను రుణమాఫీ కోసం అర్హులని అధికారులు తేల్చారు. మూడు విడతలుగా మాఫీ డబ్బులు విడుదల చేశారు. నాలుగవ విడతలో పూర్తిస్థాయిలో విడుదల చేయలేదు. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే రుణమాఫీ నిధులను రైతుల ఖాతాలో జమచేయాల్సి ఉంది. దాదాపు రైతులంతా ఆగస్టు నెలలోపుగానే పంట రుణాలను తీసుకుని పెట్టుబడులకు ఉపయోగించుకుంటారు. కానీ ఈ సారి నాలుగవ విడత రుణమాఫీ నిధులు మంజూరు అందకపోవడంతో వడ్డీ కూడా భారంగా మారుతుందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

నిలిచిపోయిన చెల్లింపులు

జిల్లాలో రుణమాఫీలో అర్హత పొంది, గత మూడు సార్లు మాఫీ డబ్బులను పొందిన రైతులు ఈసారి ఆలస్యం అవుతుండటంతో ఆందోళన చెందుతున్నారు. అయితే కొందరికి ఈ డబ్బులు జమ అయి, మరికొందరికి కాకపోవడంతో ఆవేదన గురవుతున్నారు. జిల్లాలోని ఎస్బీహెచ్, హెచ్‌డీఎఫ్‌సీ, ఎస్‌బీఐ, యూబీఐ బ్యాంకులలో పంట రుణాలు పొందిన 11,588 మంది రైతులకు ఇంకా రూ.16 కోట్ల చెల్లింపులు నిలిచిపోయాయి. సంబంధిత అధికారులను సంప్రదిస్తే ఒకటి, రెండు రోజులు అంటూ దాటవేస్తున్నారని బాధిత అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ రైతుల కోసం విడుదలైన నిధులలో నుంచి కొన్ని నిధులు మిగిలినప్పటికీ వాటిని, ఇతర రైతులకు చెల్లించే అవకాశం లేకపోవడంతో ఆ నిధులు మళ్లీ తిరిగి ప్రభుత్వ ఖజానాకు చేరాయని సమాచారం. మిగిలిన రైతులకు సాధారణ నిధులను కేటాయించాలని ఉన్నతాధికారులకు నివేదికలు పంపినప్పటికీ రేపు మాపు అంటూ దాటవేస్తూ వస్తున్నారు. అయితే రైతులకు సమాధానం చెప్పలేక వ్యవసాయాధికారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం విడుదల చేయగానే రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తామని అధికారులు పేర్కొంటున్నారు.

రెన్యువల్ చేసుకోవాలంటున్న బ్యాంకర్లు....

పంట రుణాలను రెన్యువల్ చేసుకోవాలని బ్యాంక్ అధికారులు రైతులకు సూచిస్తున్నారు. ప్రస్తుతానికైతే తీసుకున్న రుణం, వడ్డీ కలిపి చెల్లించాలని, రుణమాఫీ డబ్బులు రాగానే రైతుల ఖాతాల్లో జమచేస్తామని చెబుతున్నారు. పెట్టుబడులు లేక రైతులు ఇబ్బందులు పడుతుండగా రెన్యువల్ చేసుకోవాలంటుండటంతో ఆందోళన చెందుతున్నారు. రుణమాఫీ నిధులు వస్తే వాటిని మళ్లీ బ్యాంకులు తమ వడ్డీల కిందనే జమ చేసుకుని తమ చేతికి చిల్లిగవ్వ కూడా ఇవ్వవని రైతులు పేర్కొంటున్నారు. తీసుకున్న రుణం ఏడాది దాటితే మరింత నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిధుల కోసం ప్రభుత్వానికి నివేదించాం

భాగ్యలక్ష్మి, జిల్లా వ్యవసాయాధికారి, జగిత్యాల.

జిల్లాలోని నాలుగు బ్యాంకులలో పంట రుణాలు తీసుకున్న కొంత మంది రైతులకు నాలుగవ విడత రుణమాఫీ నిధులు రావాల్సి ఉంది. జిల్లాలో ఇంకా 11,588 మంది రైతులకు రూ.16 కోట్ల నిధులు రావాల్సి ఉంది.


పసుపు బోర్డుకు కేంద్రం సానుకూలం

● పసుపు రైతుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోటపాటి

మెట్‌పల్లి: ప్రత్యేక పసుపు బోర్డు ఏర్పాటుకు కేంద్ర వాణిజ్య శాఖ సహాయమంత్రి నిర్మల సీతారామన్ సానుకూలంగా స్పందించినట్లు పసుపు రైతుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటపాటి నర్సింహానాయుడు పేర్కొన్నారు. శుక్రవారం దేశ రాజధాని ఢిల్లీలో కేంద్ర వాణిజ్య శాఖ సహాయమంత్రి నిర్మల సీతారామన్‌ను పసుపు బోర్డును ఏర్పాటు చేయడానికి సహకరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఫోన్‌ద్వారా వివరాలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్, ఆల్ ఇండియా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పొలసారి సుగుణాకర్‌రావు, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి, కిషన్ మోర్చా నాయకులు పాపయ్య గౌడ్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

గొర్రెలను కోల్పోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

గొల్లపల్లి : కుక్కల దాడుల్లో, ఇతర కారణాలతో అర్ధంతరంగా మృత్యువాత పడ్డ గొర్రెలు, మేకల బాధిత కుటుంబాలకు ప్రభుత్వమే నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, టీడీపీ ధర్మపురి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ జాడి బాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గొల్లపల్లి మండలం రాపల్లె గ్రామంలో గురువారం కుక్కల దాడిలో 20 గొర్రెలను కోల్పోయిన యాదరవేణి కోమురయ్యను స్థానిక నాయకులతో కలిసి వారు వేరువేరుగా పరామర్శించారు. కాంగ్రెస్, టీడీపీ మండల శాఖ అధ్యక్షులు సురేందర్, చౌట్‌పెల్లి తిరుపతి, సర్పంచ్‌లు జక్కుల మురళీధరరావు, గుగ్గిళ్ల రమాదేవిరాజమౌళి ఉన్నారు.



అంజన్న భక్తులకు ఆదరణ కరువు

● నిత్యం 50 మంది భక్తులకే అన్నదానం ● వెనుదిరుగుతున్న వందలాది మంది ● రూ.కోట్లాది ఆదాయం ఉన్నా అందని అన్నప్రసాదం

మల్యాల: భక్తుల పాలిట కొంగు బంగారంగా విలసిల్లుతున్న రామ భక్తుడు.. ఆపదలు గట్టెక్కించే కొండగట్టు అంజన్న అన్నప్రసాదం దొరకక భక్తులు వెనుదిరుగు తున్నారు. రూ.కోట్లాది ఆదాయం సమకూరుతున్నప్పటికీ కొందరికే అన్న ప్రసాద భాగ్యం లభించడంతో నిత్యం వందలాది మంది భక్తులు నిరాశతో వెనుదిరుగుతున్నారు.

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం రాష్ట్రంలోనే అతి పెద్ద 4వ ఆలయంగా నిత్యం భక్తులతో రద్దీగా ఉంటుంది. దేవస్థానం పరిధిలో భక్తుల దర్శనానంతరం 50 మందికి అన్న ప్రసాదం అందజేస్తుంటారు. ప్రతి మంగళ, శనివారల్లో 100 మందికి, మిగతా రోజుల్లో 50 మందికి అన్నదాన సౌకర్యం కల్పించారు. వేలాదిగా వచ్చే భక్తులకు ఈ సౌకర్యం ఏమాత్రం సరిపోవడం లేదు. భక్తులకు అందజేసే అన్నదాన టిక్కెట్లలో దాదాపుగా 15 నుంచి 20 టికెట్లు ప్రతిరోజు అక్కడ పనిచేసే సిబ్బందికే కేటాయిస్తారు. దీని ప్రకారం ప్రతి మంగళ, శనివారాల్లో 80 నుంచి 85, మిగతా రోజుల్లో 30 నుంచి 35 మంది భక్తులకే అన్న ప్రసాదం అందుతుంది. ఈ అన్న ప్రసాదం కోసం ఉదయం 8 గంటల నుంచి వేచి చూస్తే 11 గంటల తరువాత టిక్కెట్లు అందజేస్తుండటంతో ఇబ్బందులు పడక తప్పడం లేదు.



అన్నదాన టికెట్ల కోసం వేచి ఉన్న భక్తులు

అన్నదానం పరిమితి పెంచే ఆలోచన ఉంది..: పి.అమరేందర్, కార్య నిర్వాహణాధికారి



అన్నదానం పరిమితి పెంపు ఆలోచనలో ఉన్నాం. అన్నదానం కోసం భక్తులు సమర్పించే విరాళాలకు ఆదాయపు పన్ను మినహాయింపు 80(జి) కోసం ప్రయత్నిస్తు న్నాం. త్వరలోనే ఆదాయపు పన్ను మినహాయింపు వచ్చే అవకాశం ఉంది. అది రాగానే విరాళాలు విరివిగా వస్తాయని అంచనా వేస్తున్నాం. అన్నదాన పరిమితి పెంచుతాం.

అన్నదానం కోసం రూ.కోటిపైనే డిపాజిట్లు..

కొండగట్టు అంజన్న దేవస్థానంలో నిర్వహించే అన్నదానం కోసం బ్యాంకుల్లో దాదాపు రూ.కోటికిపైనే డిపాజిట్లు ఉన్నాయి. ఆ డిపాజిట్లపై వచ్చే వడ్డీల సొమ్ముతోనే ప్రస్తుతం భక్తులకు అన్నదానం అందిస్తున్నారు. ప్రతి నెలా రూ.1 లక్షా 50 వేలు ఖర్చు అవుతుండగా, దేవస్థానానికి మాత్రం రూ.లక్షల్లో ఆదాయం సమకూరుతున్నప్పటికీ అన్నప్రసాదం అందని ద్రాక్షలా మారింది.

అన్నప్రసాదం పరిమితి పెంచాలి...

ప్రస్తుతం భక్తులకు అందిస్తున్న అన్న ప్రసాదం కొందరికే లభిస్తుండటంతో మరింత పెంచాలని భక్తులు కోరుతున్నారు. ప్రతి మంగళ, శనివారాల్లో 200లు, ఆపై నిత్యం వంద మందికి ఆలయ సిబ్బంది కాకుండా పెంచాల్సిన అవసరం ఉంది. ఇలా పరిమితి పెంచడం వల్ల విరాళాలు కూడా ఎక్కువగా ఇచ్చే అవకాశం ఉంది. దేవస్థానం అధికారులు దీనిపై దృష్టిసారించాని అంజన్న భక్తులు కోరుకుంటున్నారు.





అన్నదాన సత్రం

మేడారం చెరువు వద్ద పనులు వేగవంతం

చెరువులో నీరు ఖాళీ

తవ్విన రోడ్డు పూడ్చివేత

మేడారం చామనపల్లి రాకపోకలు ప్రారంభం

ఎల్లంపల్లి పైపులైన్ నిర్మాణానికి కసరత్తు...

ధర్మారం: ధర్మారం మండలం మేడారం చెరువు కట్ట సమీపంలో అసంపూర్తిగా వదిలేసిన ఎల్లంపల్లి ప్రాజెక్ట్ పైపులైన్ నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. చెరువు సమీపంలో గతంలో వేసిన పైపులైన్‌ను వెలికితీశారు. అక్క డి నుంచి నేరుగా చెరువులోకి ఎల్లంపల్లి నీటిని నింపడానికి అధికారులు కస రత్తు చేస్తున్నారు. 2005లో ఎల్లంపల్లి పైపులైన్ నిర్మాణంలో భాగంగా చెరు వు కట్ట వద్ద పైపులైన్ నిర్మాణాన్ని నిలిపివేశారు. ఆ సమయంలో చెరువులో నీటి సామర్థ్యం అధికంగా ఉండడంతో కట్ట వరకు నిర్మాణం పూర్తి చేసి వదిలేశారు. చెరువు అవతలి నుంచి ఎల్లంపల్లి పంప్‌హౌస్ నుంచి పైపులైన్ నిర్మాణాన్ని చేపట్టారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ కింద ఆరు పంప్‌హౌస్ నిర్మాణాల పనులకు శ్రీకారం చుట్టారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి రామగుండం మండలం వేంనూర్, ధర్మారం మండలం మేడారం, గంగాధర మండలం నారాయణాపూర్, కొడిమ్యాల మైసమ్మ చెరువు, పోతారం, సూరంపేట చెరువు నుంచి కొడిమ్యాల షాజుల్‌నగర్, జోగాపూర్, బండపల్లి, రుద్రంగి, చందుర్తి వరకు పైపులైన్ ద్వారా నీటిని సరఫరా చేస్తారు. గతేడాది అక్టోబర్, నవంబర్‌లో ఎల్లంపల్లి నీటిని విడుదల చేసి చెరువులను నింపారు. చెరువులన్నీ నీటితో కళకళలాడాయి. చెరువు కింద బీడుగా ఉన్న పంట పొలాలను రైతులు సాగులోకి తీసుకువచ్చారు. వర్షాలు కూడా అనుకూలించడంతో రైతులు అధిక దిగుబడిని సాధించారు. అనంతరం ప్రాజెక్ట్ పరిధిలోని చెరువుల వద్ద పలు మరమ్మతు పనులు ఉండడంతో నీటిని నిలిపివేసి పనుల పూర్తిపై అధికారులు దృష్టి సారించారు.

ధర్మారం మండలం మేడారం చెరువు వద్ద అసంపూర్తిగా వదిలేసిన పైపులైన్ నిర్మాణ పనులను చేపట్టారు. అధికారులు చెరువుకు గండి పెట్టి నీటిని తొలగించారు. పనులు వేగవంతంగా సాగుతున్నాయి. బాలింత గండి వద్ద నేరుగా ఎల్లంపల్లి నీటిని పైపుల ద్వారా చెరువులో నింపడం, అసంపూర్తి పనుల పూర్తికి అధికారులు కసరత్తులు చేస్తున్నారు. మేడారం చెరువులోకి నేరుగా నీటిని పంపింగ్ చేయడానికి పైపులైన్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.



చెరువు కట్ట మట్టిని తొలగిస్తున్న ఎక్స్‌కావేటర్

ప్రారంభమైన రెండు గ్రామాల రాకపోకలు

మేడారం వద్ద ఎల్లంపల్లి పైపులైన్ నిర్మాణాన్ని చెరువు పక్క నుంచి చేపట్టారు. ఇటు వైపు నుంచి నేరుగా ఎల్లంపల్లి నీటిని మేడారం చెరువులోకి మళ్లించడానికి పైపులైన్‌ను రెండు వరుసలుగా వేశారు. అదే మార్గంలో మేడారం, చామనపల్లి రోడ్డును తవ్వారు. గతేడాది చెరువును ఎల్లంపల్లి నీటితో నింపారు. ప్రస్తుతం గతంలో పైపులైన్ డిజైన్ ప్రకారంగానే అసంపూర్తిగా చేసి వదిలేసిన పైపులైన్ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు అధికారులు పనుల చేపట్టారు. చెరువులోకి నీటి వదలడానికి తీసిన రోడ్డును అధికారులు పూడ్చి వేసి రోడ్డును బాగు చేశారు. దీంతో మేడారం, చామనపల్లి గ్రామాల ప్రజల రాకపోకలు ప్రారంభమయ్యాయి. ఏడాది కాలంగా మేడారం, చామనపల్లి గ్రామాలకు వెళ్లే ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రోడ్డు ప్రమాదకరంగా ఉండడంతో ధర్మారం, కటికెనపల్లి మీదుగా వెళ్లారు. ప్రస్తుతం గతంలో ఉన్న రోడ్డు బాగు చేయడంతో రెండు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



మేడారం వద్ద అసంపూర్తి పైపులైన్ పనులు

ప్రజలకు అందని సేవలు

● గ్రామపంచాయితీల్లో కార్యదర్శుల కొరత
● 28 గ్రామాలకు 8 మంది కార్యదర్శులే
● ఇబ్బందులు పడుతున్న ప్రజలు
● ప్రజల సమస్యలు పట్టించుకోని పాలకులు

వేములవాడ టౌన్ : కొత్త రాష్ట్రం వచ్చింది, కొత్త జిల్లాలు వచ్చాయి కానీ ప్రజల సమస్యలు, బాధలు మాత్రం తగ్గలేదు. కొత్త రాష్ట్రంలో ప్రజల కష్టాలు తీరుతాయి అనుకున్న ప్రజలకు నిరాశ ఎదురైంది. పంచాయతీల్లో కార్యదర్శుల కొరతతో క్షేత్రస్థాయిలో పాలన పడకేసింది. వేములవాడ పాత మండలంలోని 28 గ్రామ పంచాయతీలకు గాను 8 మంది కార్యదర్శులు మాత్రమే ఉండటంతో వారు ఏ గ్రామంలో ఉంటారో తెలియక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల కు ప్రతి రోజు రాక పోవడంతో గ్రామాల్లో పారిశుధ్యం, వీధి దీపాలు, తాగు నీటి సమ స్యలు పేరుకుపోయి పల్లెల ప్రగతి కనిపించకుండా పోతోంది. దీంతో పల్లెల్లో ప్రజలు పుట్టెడు సమస్యలతో సతమతమవుతు న్నారు. ముందస్తు ఎన్నికలు నిర్వహిస్తానంటున్న గ్రామాల సమస్యలు మాత్రం పట్టించుకోకపోవడం విస్మయం కలిగిస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం పల్లెలపై దృష్టి పెట్టి కార్యదర్శుల కొరతను తీర్చాల్సిన అవసరం ఎంతైన ఉందని ప్రజలు కోరుకుంటున్నారు.

ఒక్కో కార్యదర్శికి 3 గ్రామాలు...

వేములవాడ పాత మండలవ్యాప్తంగా మొత్తం 28 గ్రామా లున్నాయి. 28 గ్రామాలకుగాను 8 మంది కార్యదర్శులు మాత్రమే ఉన్నారు. ఒక్కో కార్యదర్శికి 3 నుంచి 4 గ్రామాలు ఇన్‌చార్జి ఇవ్వడంతో కార్యదర్శులు గ్రామాల్లోని సమస్యలపై సరైన దృష్టి పెట్టక పనిభారం పెరిగి సతమతమవుతున్నారు. గ్రామాల్లో పాలన వ్యవహారాలు పర్యవేక్షించడంలో కార్యదర్శులు విఫలమవుతున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. పలు గ్రామాల్లో ఇప్పటివరకు ప్రజలు తమ కార్యదర్శి ఎవరో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నా.. సమస్యలు చెప్పుకో వాలన్న కార్యదర్శులు అందుబాటులో లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షకాలం కావడంతో గ్రామాల్లో పారి శుధ్యం అస్తవ్యస్తంగా మారింది. మురుగు కాలువలు, క్లోరినేషన్, పన్నుల వసూలు, తాగునీటి సరఫరా వంటి సమస్యలపై కార్యదర్శులు దృష్టి సారించలేకపోతున్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి ఒక్క కార్యదర్శిని నియమిస్తే పల్లెల్లో అనుకున్న ప్రగతి సాధించవచ్చని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ప్రతి గ్రామంలో పుట్టెడు సమస్యలు...

వేములవాడ మండలంలోని 28 గ్రామాల్లో ప్రతి గ్రామంలో పుట్టెడు సమస్యలున్నాయి. ము ఖ్యంగా పారిశుధ్యంపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. జిల్లా స్థాయి ఉన్నతాధికారులు మాత్రం చుట్టపు చూపుగా వచ్చి గ్రామాల్లో క్లోరినేషన్, పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చెబుతున్నా అవేవీ నెరవేరడం లేదు. కొన్ని గ్రామాల్లో చిన్న పాటి వర్షానికి కూడా రోడ్లపై నీరు నిలువడంతో కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా వేసేవారు కరువయ్యారు. అధికారులు ప్రతి రోజు ఒక్క గ్రామాన్ని విజిట్ చేస్తే సమస్యలు తెలిసే అవకాశం ఉంటుంది. కార్యాలయంలో కూర్చుంటే తమ సమస్యలు పరిష్కారం కావని ప్రజలు ఆరోపిస్తున్నారు.

20 మంది కార్యదర్శులను నియమించాలి...

● బుర్ర శేఖర్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి, సంకెపెల్లి



సమైక్యపాలనలో కూడా 28 గ్రామాలకు 9 మంది కార్యదర్శులు ఉండేవారు. కానీ టీఆర్ఎస్ పాలనలో గ్రామానికో కార్యదర్శి వస్తాడని అనుకున్నాము. సంకెపెల్లి గ్రామానికి చెందిన కార్యదర్శికి కూడా 3 గ్రామాలు ఇన్‌చార్జీగా ఉండటంతో పని భారం ఎక్కువగా ఉంటోంది. ప్రతి గ్రామానికి ఒక్క కార్యదర్శిని తప్పకుండా నియమించాలి. టీఆర్ఎస్ నాయకులు ప్రజల్లోకి వచ్చి ఓట్లు ఎలా అడుగుతారో చూస్తాం. ప్రజా సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసింది. మండలంలోని పలు గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. పాలకులు దృష్టి పెట్టి ప్రజా సమస్యలను పరిష్కరించాలి.



కార్యదర్శుల కొరతపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం..

● వేణుగోపాల్, ఎంపీడీవో వేములవాడ



వేములవాడ మండలంలోని గ్రామ పంచాయతీల్లోని కార్యదర్శుల కొరతపై పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ముఖ్యంగా గ్రామ పంచాయతీల్లో సఫాయిల కొరత ఎక్కువగా ఉంది. సరైన సమయంలో వేతనాలు అందకపోవడంతో సఫాయి వాళ్లు పనికి రావడం లేదు. దీంతో గ్రామాల్లో పారిశుధ్యం కుంటుపడుతోంది. 28 గ్రామాలకు 8 కార్యదర్శులు ఉన్నారు. ఒక్కరికి 3, 4 గ్రామాలు ఉండటంతో పనిభారం పెరిగింది. హరితహారంలో మొక్కలు నాటేందుకు వెళ్లిన ప్రతి గ్రామంలో పారిశుధ్యంను పరిశీలిస్తున్నాం.

ప్రత్యేక తరగతులతో 'క్రీ'డల్'

● ఆగస్టు 1 నుంచి 3 ఆర్స్(రీడింగ్,రైటింగ్,ఆర్థోమెటిక్)పై తరగతులు
● ఈ రెండు నెలల పాటు పీఈటీలకు పీరియడ్లు ఉండవని ఆదేశాలు
● ఇదే సమయంలో ఎస్‌జీఎఫ్ క్రీడలు



ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులకు 3 ఆర్స్ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

కరీంనగర్ స్పోర్ట్స్: వ్యాయామ విద్యను ఎప్పుడు ఏదో ఒక సమస్య పట్టిపీడిస్తూనే ఉంది. ఈసారి ప్రత్యేక తరగతులు క్రీడా పోటీలకు ఆటంకంగా మారుతున్నాయి. ఈ ఏడాది నుంచి రాష్ట్ర వ్యాప్తంగా చదవలేని విద్యార్థుల కోసం ఆగస్టు 1 నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని విద్యా శాఖ ఆదేశించింది. 6 నుంచి 9వ తరగతి విద్యార్థులకు ఈ తరగతులు నిర్వహించనున్నారు. ఇదే ఆగస్టు నుంచి సెప్టెంబర్ వరకు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల్లో అండర్-14, 17 పాఠశాలల క్రీడలను నిర్వహించాలని రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్ణయించింది. ఈ క్రమంలో క్రీడా పోటీలు నిర్వహించి జిల్లా, రాష్ట్ర స్థాయి జట్లను ఎంపిక చేయాలి. మరో వైపు ప్రత్యేక తరగతులపేరుతో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను క్రీడలకు అనుమతించేది లేదని చెబుతున్నారు. దీంతో పీఈటీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

● పాఠశాలల్లో క్రీడలు ఆడేదేట్లా..?

ఉన్నత పాఠశాలల్లో అండర్-14, 17 విభాగాల్లో బాల బాలికలు అధికంగా 6 నుంచి 9వ తరగతి వరకు ఉంటారు. వీరికి మధ్యాహ్నం 2.45 గంటల నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఆ సమయంలో పాఠశాలల్లో క్రీడలు ఆడించొద్దని ఆదేశించడంతో సమస్య ఏర్పడింది. వివిధ పోటీలకు విద్యార్థులను సిద్ధం చేయాల్సిన సమయంలో పీడీలు, పీఈటీలు క్రీడా పీరియడ్‌లు లేక ఖాళీగా ఉండాల్సి వస్తుంది. పాఠశాల సమయం ముగిసిన తర్వాత విద్యార్థులకు ఆడించడం ఇబ్బందికరంగా ఉంటుందని పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. పాఠశాలకు సమీప గ్రామాల నుంచి విద్యార్థులు వస్తుంటారని, పాఠశాల సమయం తర్వాత క్రీడల్లో శిక్షణనిస్తే వారు ఇంటికి వెళ్లే సరికి రాత్రి అవుతుందని చెబుతున్నారు. పాఠశాలల క్రీడా సమాఖ్య (ఎస్‌జీఎఫ్) మండల, జోన్ స్థాయి క్రీడా పోటీలను ఈ నెల చివరి నాటికి పూర్తి చేయాలని, జిల్లా స్థాయి పోటీలను సెప్టెంబర్ 15వ తేదీ లోపు నిర్వహించాలని జిల్లా పాఠశాలల క్రీడల సమాఖ్య నిర్ణయించింది. ప్రత్యేక తరగతులు, క్రీడా పోటీల నిర్వహణ ఒకే సమయంలో జరగకుండా విద్యా శాఖాధికారులు ప్రత్యామ్నాయం ఆలోచించాలని పలువురు కోరుతున్నారు.

క్రీడా షెడ్యూల్ దెబ్బతింటుంది...


● కడారి రవి, పెటా టీఎస్ జిల్లా అధ్యక్షుడు



అన్ని ఉన్నత పాఠశాలల్లో చివరి 3 పీరియడ్స్‌ను 60 రోజుల పాటు 3 ఆర్స్‌కు కేటాయించడం బాధాకరమైన విషయం. విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు ముఖ్యమే అన్న విషయం ప్రభుత్వం గమనించాలి. చివరి మూడు పీరియడ్స్‌లో విద్యార్థి చదువుతూ రాస్తూ ఉంటే మరి ఆటలెప్పుడు ఆడాలి. విద్యార్థులు ఆటల్లో శిక్షణకు దూరం అవుతున్నారు. దీంతో ఈ సంవత్సరం పూర్తిగా క్రీడా షెడ్యూల్ దెబ్బతింటుంది. విద్యార్థులు పోటీల్లో పాల్గొనలేరు.

విద్యార్థులు ఎస్‌జీఎఫ్ క్రీడలకు దూరం...

● డి ప్రభాకర్‌రెడ్డి, తెలంగాణ పెటా జిల్లా అధ్యక్షుడు



విద్యలో భాగమైన క్రీడలను విద్యార్థులకు దూరం చేయడం శోచనీయం. చివరి మూడు పీరియడ్స్‌లో విద్యార్థులకు 3 ఆర్స్‌లో శిక్షణ ఇవ్వడంతో వారు పాఠశాల స్థాయిలో క్రీడా శిక్షణకు దూరం అవుతున్నారు. దీంతో ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులు ఎస్‌జీఫ్ క్రీడలకు దూరం అయ్యేట్లు ఉన్నారు. ఫలితంగా జాతీయస్థాయిలో రాష్ట్ర జట్ల ప్రతిభ తగ్గుతుంది. ప్రభుత్వం ఆలోచించి సమయంలో మార్పు చేయాలి.



ఏనుగులు చాలా తెలివైనవి. వాటికి జ్ఞాపకశక్తి ఎక్కువ. మనుషుల్లానే వాటికీ భావోద్వేగాలుంటాయి. మనుషులతో చాలా స్నేహంగా ఉంటాయి. కానీ రోజు రోజుకూ వాటి సంఖ్య తగ్గిపోతోంది. దంతాల కోసం, శరీర భాగాల కోసం అమానుషంగా వాటిని కొందరు చంపేస్తున్నారు. అయినా ఆ భారీ జంతువులకు మనుషుల మీద కోపం రాలేదు. ఆకారం భారీగా ఉన్నా అందరితో ప్రేమగా మెదిలే ఏనుగులను కాపాడాలనే ఉద్దేశంతో 'ప్రపంచ ఏనుగుల దినోత్సవం' మొదలైంది.



ఏనుగమ్మ.. ఏనుగు

ఏనుగులు మనుషులతో ఇట్టే కలిసిపోతాయి. భారతీయ సంస్కృతిలోనూ ఏనుగులకు విశిష్ట స్థానం ఉంది. నాలుగు వేల సంవత్సరాల నుంచి మానవులతో మైత్రి కొనసాగిస్తున్న గజరాజులకు.. మానవుల వల్లే ప్రమాదం పొంచి ఉంది. గత పది సంవత్సరాల్లో ఏనుగుల సంఖ్య 62 శాతం తగ్గింది. ప్రతిరోజు దాదాపు 100కు పైగా ఏనుగులు చనిపోతున్నాయి. ఏనుగు మాంసం, శరీర భాగాలు, దంతాల కోసం వేటగాళ్లు వాటిని చంపుతున్నారు. ఇది ఇలానే కొనసాగితే మరో పదిహేను, ఇరవై సంవత్సరాల్లో ఏనుగులు అంతరించిపోతాయని అంటున్నారు పర్యావరణవేత్తలు. అరణ్యంలో దొరికిన అనాథ ఏనుగుల్ని 'టూరిజమ్ ఇండస్ట్రీ', 'సర్కస్', 'టూరిస్ట్ పార్కు'లకు విక్రయించడంతో పాటు, అడవుల సంఖ్య తగ్గడం వల్ల కూడా వీటి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఇది గమనించిన కెనడియన్ ఫిల్మ్‌మేకర్ ప్యాట్రిసియా సిమ్స్, 'థాయ్‌లాండ్ రీ ఇంట్రడక్షన్ ఫౌండేషన్' సాయంతో ఆగస్టు 12న 'ప్రపంచ ఏనుగుల దినోత్సవా'న్ని జరుపుకోవాలని పిలుపునిచ్చాడు. ఏనుగులను కాపాడుకోవటం అందరి బాధ్యతంటూ సిమ్స్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాడు.

రక్షించుకుందాం!

WORLD elephant DAY August 12th

- అరణ్యాల్లో పోలీసుల సంఖ్య పెంచడం వల్ల వేటగాళ్ల నుంచి ఏనుగులను రక్షించుకోవచ్చు.
- గాయపడ్డ ఏనుగులకు ప్రత్యేక చికిత్సలను అందిస్తే, ఎన్నో ఏనుగులను కాపాడుకోవచ్చు.
- అనాథ ఏనుగులను టూరిజం ఇండస్ట్రీకి ఇవ్వకుండా ప్రత్యేక చట్టాలను రూపొందించడం ద్వారా కూడా వీటిని రక్షించుకోవచ్చు.
- ఏనుగుల శరీర భాగాలను స్మగ్లింగ్ చేస్తున్న వారికి కఠిన శిక్షలు విధించడం వల్ల కూడా గజరాజులను కాపాడుకోవచ్చు.



ఎన్నెన్నో ఏనుగులు

ఆసియా ఏనుగులు:

- ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏనుగుల్లో కేవలం పది శాతం మాత్రమే ఆసియా ఏనుగులున్నాయి. జన్యు వ్యత్యాసాల ఆధారంగా ఏనుగులను మూడు ఉప జాతులుగా విభజించారు. ఇవి ఇంచుమించు నాలుగు వేల నుంచి ఐదు వేల వరకు ఉన్నాయి.
- **శ్రీలంక ఏనుగు :** ఆసియా ఏనుగులన్నింటిలోనూ పెద్దది. ఇవి శ్రీలంకలో మాత్రమే ఉన్నాయి.
- **ఇండియన్ ఎలిఫెంట్ :** ఇవి భారత దేశం నుంచి ఇండోనేషియా వరకు విస్తరించి ఉన్నాయి. వీటి సంఖ్య దాదాపు 35 వేల వరకు ఉండొచ్చు.
- **సుమత్రా ఏనుగు :** ఇవి అన్నింటికన్నా చిన్న పరిమాణంలో ఉంటాయి.

ఆఫ్రికా ఏనుగులు :

- ఆఫ్రికా ఖండంలో 37 దేశాల్లో ఇవి విస్తరించి ఉన్నాయి.
- ఇవి ఆసియా ఏనుగులకంటే పెద్దవిగా ఉంటాయి. వీటి చెవులు చాలా విశాలంగా, చెవులు చూడటానికి ఆఫ్రికా ఖండం ఆకారంలో ఉండటం విశేషం.

టంగ్ ట్విస్టర్స్

1. I see a sea down by the seashore.But which sea do you see down by the seashore?
2. There those thousand thinkers were thinking where did those other three thieves go through.
3. Five frantic frogs fled from fifty fierce fishes.

నవ్వుల్ నవ్వుల్


తండ్రి : ఏరా! గౌరీ! ఆవుకి ఆ కళ్లద్దాలు ఎందుకు పెట్టావు రా?
గౌరి : ఈ రోజు పచ్చగడ్డి దొరకలేదు. అందుకే ఆవుకు ఎండుగడ్డి వేసి పచ్చ కళ్లద్దాలు పెట్టాను.
తండ్రి : !!!!!!!!!!!!

సుత్తివేలు : అరేయ్! నువ్వు నిద్రపోయి లేచేసరికి నీకో కోటి రూపాయలు వచ్చాయనుకో! ఏం చేస్తావ్?
మిస్టర్ మేధావి : మళ్లీ పడుకుని ఇంకో కోటి రూపాయలు వస్తాయేమో చూస్తా!
సుత్తివేలు : !!!!!!!!!!!!!!

ఆరంగులేద్దాం



చుక్కలు కలపండి



సూక్తి

మనిషికి వివేకాన్ని సంపాదించి పెట్టేవి అతనికి తగిలే ఎదురుదెబ్బలే.

చెప్పగలరా?


పదిలో ఉన్నాను కానీ గదిలో లేను
గర్వంలో ఉన్నాను కానీ సర్వంలో లేను
వాలులో ఉన్నాను కానీ వారులో లేను
అయితే నేనెవర్నో చెప్పగలరా?

ఔనా!

- గోల్డెన్ ఈగల్ గంటకు 250 కిలో మీటర్ల వేగాన్ని కూడా అందుకోగలదు.
- ఇది ఆరు వేల అడుగుల ఎత్తు వరకు ఎగరగలదు.



దారి కనుక్కోండి



పదాలు గుర్తించండి

R	B	Z	B	V	S	W	W	H	K	F	C	T	Q	C
R	S	G	U	O	C	A	W	F	M	O	E	S	F	L
Y	H	M	T	N	K	T	V	X	R	O	B	I	N	K
W	O	Y	T	O	Q	G	R	E	E	N	Y	Q	W	Z
O	W	Z	E	C	T	T	O	X	T	L	A	Z	P	A
T	E	Y	R	L	I	K	R	O	E	V	H	M	W	Y
G	R	Z	F	E	P	D	J	Z	A	T	V	O	Y	K
A	S	D	L	A	Q	A	Y	S	P	P	B	A	G	T
R	I	M	Y	N	G	N	W	E	Y	N	L	J	V	B
D	K	W	K	I	S	D	T	S	I	Q	Y	D	L	L
E	P	A	Z	N	M	E	M	A	Y	F	A	I	W	O
N	G	N	V	G	V	L	R	S	B	I	E	S	H	S
U	L	I	O	Y	K	I	K	J	B	I	Y	T	Y	S
Z	Y	N	R	F	L	O	W	E	R	S	C	K	E	O
Y	Q	K	P	I	C	N	I	C	W	O	B	N	U	M

జంతర్‌మంతర్

1. కచిలు ▸ ....
2. రుపుమ ▸ ....
3. పిపులు ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. STEA ▸ ....
2. RHUS ▸ ....
3. SLEA ▸ ....

జవాబులు

చెప్పగలరా? : పగలు జంతర్‌మంతర్ : 1. చిలుక 2. మరుపు 3. పిలుపు జంబ్లింగ్ వర్డ్స్ : 1. EAST/SEAT 2. RUSH 3. SALE/ SEAL

HIT.. SUPERHIT.. నేడే చూడండి



ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.00,2.15,6.00,9.15

ASIAN MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40

ASIAN CINEMAS అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30

ASIAN RADHIKA కాప్రా 10.40,1.25,4.30,10.30

ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00

ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 9.00,11.00, 12.00,5.00,5.15,7.45,10.30,10.45

PVR INORBIT MALL 10.20,11.25,1.30,4.40,7.50,11.00

PVR RK COMPLEX ఎ/సి - 10.00,4.10,7.40,11.10

PVR CENTRAL MALL 10.10,1.20,4.20,7.50,11.00

PVR FROUM MALL 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00

INOX 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40

INOX 10.00,1.00,4.05,7.10,10.15

Cinemas AMEERPET 10.00,1.00,4.10,7.15,10.25

Cinemas SHAMEERPET ఎ/సి - 10.00,1.00,7.10,10.20

Cinépolis KUKATPALLY 10.00,1.05,4.10,5.00,7.15,10.20

Cinépolis CCPL - MALKAJGIRI 10.00,1.05,4.10,7.15,8.00,10.20

Cinépolis ATTAPUR 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00

TIVOLI SECUNDERABAD ఎ/సి - 10.40,1.50,4.40,10.50

Cine Planet కోంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30

MIRAJ CINEMAS 10.50,1.50,8.00,11.00

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00

BVK MULTIPLEX L.B.NAGAR 10.45,1.45,4.45,10.30

ASIAN CINEMAS - హన్మకొండ 10.30,4.25,10.15

GEETHA ASIAN - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30

- వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25

SVC ప్రతిమా - కరీంనగర్ 1.50,4.40

శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00

శ్రీరామ - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

సంతోష్ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15

స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45

వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15

కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15

సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

యాదగిరి - సంతోష్‌నగర్ 11.30,2.30,6.00,9.00

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

SUPERHIT.. నేడే చూడండి



PRASADS 9.00,11.45,2.30,5.00,8.15,11.00
PVR INORBIT MALL 10.30,1.35,4.20,7.05,10.10
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.25,4.05,11.00
PVR CENTRAL MALL 10.55,2.00,4.25,7.15,10.25
PVR FROUM MALL 10.20,11.35,1.25,4.30,7.35,10.40
INOX GVK 10.05,1.10,4.10,7.15,10.20
INOX - 9.50,12.50,4.20,7.20,10.20
BIG Cinemas AMEERPET - 10.30,4.30,7.40,10.30
BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20,4.20,10.40
Cinépolis KUKATPALLY - 10.30,1.30,4.30,7.30,10.30
Cinépolis CCPL - MALKAJGIRI - 10.30,1.30,4.30,7.30,10.30
Cinépolis ATTAPUR - 10.10,1.10,4.10,7.10,10.10
ASIAN SPR MULTIPLEX KUKATPALLY 10.25,4.20,7.40,10.20
ASIAN CINEMAS 10.25,1.20,1.40,4.15,7.15,10.15
ASIAN RADHIKA 10.30,4.20,7.20,10.20
ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,1.45,4.40,7.25,10.40
Cine Planet 10.35,1.15,4.30,7.20,10.15
MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.30,7.30,10.20
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,6.00
BVK MULTIPLEX L.B.NAGAR 10.45,4.15,7.15,10.15
ASIAN CINEMAS 10.40,1.40,4.35,4.45,7.30,10.25
GEETHA ASIAN 10.35,1.25,4.20,7.20,10.20
SVC కరీంనగర్ - 11.15,7.40,10.25
S2 CINEMAS 9.40,10.00,12.40,3.50,6.55,10.00

సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,6.00

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 6.00,9.00
తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00
భ్రమరాంబ ఎ/సి- కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 10.45,1.30,4.40,7.50,10.50
సినీటౌన్ - మియాపూర్ 11.15,2.15,6.15,9.15
గంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.15,9.00
షా 70 ఎ/సి - చింతల్ 11.15,2.30,6.15,9.30
కుమార్ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న - ఆబిడ్స్ 11.15,2.15,6.15,9.15
రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజ - సూరారం 11.30,2.30,6.30,9.30
స్వప్న 35 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి - కీసర 12.00,3.00,7.00,10.00
లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00

BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 35 ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM,2.00PM

SVC **సంగీత** - రామచంద్రాపురం 11.30,2.30,6.30,9.30

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 10.15,1.15,4.15,7.15,10.15

PVR CINEMAS INORBIT MALL 10.05,12.50,4.00,7.10,10.20

PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 1.20,1.05,7.45

PVR CINEMAS CENTRAL MALL ఎ/సి - 10.00,4.10,7.20,10.30

PVR CINEMAS FROUM MALL 10.00,11.15,1.10,4.20,7.30,10.40

INOX GVK One Mall 10.10,1.10,4.10,7.10,10.15

INOX M.P. Mall Kachiguda ఎ/సి - 10.10,4.05,10.00

BIG Cinemas AMEERPET 10.50,1.30,7.50,10.50

BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.10,4.20,7.20

Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి 11.00,1.30,7.55

Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 11.00,1.15,7.35

Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,4.30,7.35,10.40

ASIAN GPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.30,1.20,4.30,7.30

ASIAN CINEMAS ATTAPUR 10.45,1.40,4.25,7.25,10.40

ASIAN RADHIKA MOVIEPLEX KAPRA 10.50,1.35,7.30,10.40

ASIAN CINE SQUARE UPPAL 10.25,1.35,4.25,7.25,7.35,10.20

Cine Planet 10.30,1.20,4.15,7.30,10.20

MIRAJ CINEMAS - దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.30,7.40,10.40

T² ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.15,9.15

BVK MULTIPLEX L.B.NAGAR 11.00,1.30,4.30,7.00,10.00

ASIAN CINEMAS 10.40,1.30,7.20,10.35

GEETHA ASIAN 10.30,1.40,4.30,7.30

SVC - కరీంనగర్ 11.00,7.45,10.40

S2 CINEMAS WARANGAL - వరంగల్ 9.30,10.25,1.25,4.30,7.35,10.40

పద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.15,6.30,9.15

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30

లక్ష్మీకళ - మూసాపేట 11.30,6.20,9.30

సినీటౌన్ - మియాపూర్ 11.00,2.30,6.00,9.30

శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15

షా ఎ/సి - చింతల్ 11.30,2.15,6.30,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

లక్ష్మీకళ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

సెలక్ట్ - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

రామకృష్ణ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00

SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00

మెట్రో - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00

శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00

స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30

జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా - ఆలియాబాద్ 11.15,2.15,6.15,9.15

మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

న్యాయం కోసం పోరాటం..

● కరీంనగర్ జైల్లో చనిపోయిన రిమాండ్ ఖైదీ వెంకటేశ్ భార్య పోరుబాట

ఎల్లారెడ్డిపేట : పోలీసుల చర్యలను నిరసిస్తూ మరో కుటుంబం రోడ్డు మీదకు వచ్చి న్యాయం కోసం పోరాటానికి సిద్ధపడింది. భర్తను కోల్పోయిన ఓ అభాగ్యురాలు పిల్లలు, అత్తమామలతో కలిసి దీక్షకు శ్రీకారం చుట్టింది. దొంగతనం కేసులో ఎల్లారెడ్డిపేట పోలీసులు జూన్ 13న కడమంచి వెంకటేష్ జైలుకు పంపారు. కరీంనగర్ జైల్లో తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందగా పోలీసు దెబ్బలతోనే మృతిచెందాడనే ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే వేములవాడ పట్టణం సాయినగర్‌కు చెందిన వెంకటేష్ కుటుంబ సభ్యులు ఎమ్మార్పీఎస్ సహకారంతో శుక్రవారం ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్ సమీపంలో టెంట్ వేసి నిరవధిక దీక్షకు దిగారు. ఈ సంఘటనకు బాధ్యుడైనా ఎస్సై శ్రీనివాస్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ రీలే నిరహార దీక్ష చేపట్టారు. మృతుని తల్లిదండ్రులు లచ్చవ్వ, నర్సింహులు, భార్య రేణుక, ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీరాం రాజక్క, సాగర్, లక్ష్మణ్, ప్రభాకర్, థామస్, ఓదేమ్మ, కొమురమ్మ పాల్గొన్నారు.

నాకు ఏ సంబంధం లేదు... - ఎస్ఐ శ్రీనివాస్, ఎల్లారెడ్డిపేట

చట్టం ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్ చేశాం. కరీంనగర్ జైల్లో 23 రోజులు ఉన్నాడు. ఆ తరువాత జ్వరం రావడంతో ఆసుపత్రికి తరలించారు. ఇందులో నాకు ఎలాంటి సంబంధం లేదు.. దొంగతనం కేసులో రిమాండ్ చేశాం.

పోలీసోల్లు పది రోజులు నా పెనిమిటికి నరకం చూపించిండ్రు...
- రేణుక, వెంకటేశ్ భార్య

ఊరూరా మంచాలు అమ్ముకొని బతుకుతం.. చెయ్యని నేరానికి నాభర్తను ఎల్లారెడ్డిపేట పోలీసోల్లు పట్టుకుని దొంగకేసులు పెట్టారు. పది రోజులు పోలీసోల్లు ఠేషన్‌ల వేసి రోకలిబండలు ఎక్కించి నేరాన్ని ఒప్పుకొమ్మని కొట్టారట. ఠాణాకు పోగానే నా పెనిమిటి చెప్పులను చూసి మా ఆయన ఎక్కడున్నాడు అని అడిగితే పోలీసోల్లు ఈడలేడుపో అని ఈసడించుకున్నారు. చూపించండి సారూ అని కాల్మొక్కినా కనికరించలేదు. బూటుకాళ్లతో తన్ని నన్ను అక్కడి నుండి వెళ్లగొట్టడానికి చేతిలోని కట్టెతో గెదుముతూ గేటు బయటకు నూకేశ్రు. జూలై 13వ తారీఖునాడు పోతే జైలుకు పో అని పోమన్నారు. కరీంనగర్ జైలుకు వెళ్లి ములాఖత్ పెట్టా. మా ఆయన నన్ను చూసి ఏడ్చిండు పోలీసోల్లు కొట్టిన సంగతంతా నాకు చెప్పిండు. మళ్లీ కొద్దిరోజులైనంక ఆసుపత్రిలో ఉన్నాడంటే వెళ్లిన. ఆయనకు బేడీలు పెట్టే ఉంచారు. మలద్వారం నుండి రక్తం కారుతుందంటూ ఏడ్చినాడు. పోలీసోల్ల దెబ్బలకే ఇట్టయినది అన్నడు. నాకిద్దరు పిల్లలు నా పెనిమిటి సంపాదిస్తేనే పూటగడిచేది. న్యాయం జరిగేంత వరకు ఊరుకోను.


వెంకటేశ్ భార్య రేణుక


1976 మే 25 ఏ వారం అవుతుంది?

మెంటల్ ఎబిలిటి

1. 200 కిమీ పొడవైన రహదారిపై రెండు కార్లు చెరోవైపు నుంచి ప్రయాణిస్తున్నాయి. మొదటి కారు 40 కిమీ ప్రయాణించిన తరవాత కుడివైపునకు తిరిగి 20 కిమీ ప్రయాణించింది. మరల ఎడమవైపునకు తిరిగి 35 కిమీ ప్రయాణించింది. తదుపరి ఎడమవైపునకు తిరిగి మెయిన్ రోడ్డుకు చేరుకొంది. రెండో కారు చిన్న లోపంతో కేవలం 55 కిమీ మాత్రమే ప్రయాణించింది. అయితే ప్రస్తుతం ఆ రెండు కార్ల మధ్య దూరం ఎంత?
ఎ) 60 కిమీ బి) 80 కిమీ సి) 75 కిమీ డి) 70 కిమీ
2. 6842109357 సంఖ్యలో మొదటి అంకెను రెండో స్థానంలోకి, రెండో అంకెను మొదటి స్థానంలోకి, మూడో అంకెను నాలుగో స్థానంలోకి, నాలుగో అంకెను మూడో స్థానంలోకి ఇలా అన్ని అంకెలు మారగా ఏర్పడిన కొత్త సంఖ్యలో ఎడమ నుంచి అయిదో అంకెకు గల మూడో కుడి అంకె?
ఎ) 9 బి) 5 సి) 3 డి) 4
3. కింది సంఖ్యలను ముందుగా వ్యతిరేక దిశలో రాసి తరవాత ఆ సంఖ్యలను అవరోహణ క్రమంలో రాస్తే మధ్య సంఖ్య మధ్య అంకె?
853, 942, 687, 439, 924, 168, 316
ఎ) 8 బి) 2 సి) 1 డి) 4
4. 80 మంది విద్యార్థులు ఉన్న ఒక వరసలో కిరణ్ ఎడమ నుంచి 32వ స్థానంలోను, తరుణ్ కుడి నుంచి 28వ స్థానంలోను ఉన్నారు. అయితే ప్రస్తుతం వారిద్దరి మధ్య గల విద్యార్థుల సంఖ్య?
ఎ) 20 బి) 40 సి) 28 డి) 26
5. ఒక వరసలో అచ్యుత్ ఎడమ నుంచి పదో స్థానంలోను, కుడి నుంచి ఆరోస్థానంలోను ఉన్నాడు. ఆ వరసలో మొత్తం సభ్యుల సంఖ్య 34 ఉండాలంటే ఎంతమంది వ్యక్తులు అవసరం?
ఎ) 12 బి) 19 సి) 21 డి) 18
6. వివేక్‌కు అతని సోదరి పుట్టిన రోజు ఆగస్టు 20, 25 మధ్య అని గుర్తు. అతని తండ్రికి తమ కుమార్తె పుట్టిన రోజు సెప్టెంబరు 23, 28 మధ్య అని గుర్తు అయితే వివేక్ సోదరి పుట్టిన రోజు ఎప్పుడు?
ఎ) ఆగస్టు 24 బి) సెప్టెంబరు 24
సి) చెప్పలేం డి) ఏదీకాదు
7. పాట్నాకు ఒక రైలు ప్రతి 80 నిలకు ఉంది. విచారణాధికారి తనను కలసిన ప్రయాణి కుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాతి రైలు గం.10.15నిలకు అని చెప్పాడు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పాడు?
ఎ) గం. 9.10 ని. బి) గం. 10.20 ని.
సి) గం. 9.30 ని. డి) ఏదీకాదు
8. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల సరి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏమీ లేవు
9. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి

8	5	961
7	8	522
9	3	?

ఎ) 843 బి) 441 సి) 924 డి) 462
10. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి





Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

ఎ) 65 బి) 92 సి) 48 డి) 64
11. ఒక అంకె 3 కన్నా పెద్దది 7 కన్నా చిన్నది. అదే అంకె 5 కన్నా పెద్దది, 9 కన్నా చిన్నది. అయితే ఆ అంకె?
ఎ) 8 బి) 4 సి) 6 డి) 9
12. 1976 మే 25 ఏ వారం అవుతుంది?
ఎ) గురువారం బి) మంగళవారం
సి) బుధవారం డి) సోమవారం
13. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల బేసి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 2 5 6 8 5 2 7 3 4 6 8 7 9 2 1 4 8 9 3
ఎ) నాలుగు బి) మూడు సి) రెండు డి) ఏమీలేవు
14. ఇంటర్వ్యూ నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 11.00 కంటే 15 ని.లు ముందుగా వచ్చారు. ఈయన చైర్మన్ కంటే 25ని.లు ముందు వచ్చారు. చైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 20 నిలు ముందు వచ్చారు. అయితే ఇంటర్వ్యూని ఎప్పుడు నిర్వహించాలనుకొన్నారు?
ఎ) గం. 11.00 ని. బి) గం. 11.30 ని.
సి) గం. 11.15 ని. డి) ఏదీకాదు
15. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్యలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Mobile 2. Master 3. Manner
4. Market 5. Minister
ఎ) Master బి) Minister
సి) Market డి) Mobile
16. అపసవ్యదిశ వర్ణమాల ప్రకారం కుడి నుంచి 12 వ అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరం?
ఎ) P బి) R సి) Q డి) J
17. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను సవ్య దిశలో రాసి రెండో సగం అక్షరాలను అపసవ్య దిశలో రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల అయిదో కుడి అక్షరం?
ఎ) Z బి) Y సి) X డి) W
18. సవ్యదిశ వర్ణమాలలో కుడి ఆరో అక్షరం నుంచి పది అక్షరాలను అపసవ్యదిశలో రాసి మిగిలిన అక్షరాలను యధాతథంగా రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల నాలుగో కుడి అక్షరం?
ఎ) U బి) R సి) T డి) S
19. 1956 ఆగస్టు 2న ఏవారమవుతుంది?
ఎ) శుక్రవారం బి) శనివారం
సి) గురువారం డి) బుధవారం
20. ఈ రోజు ఆగస్టు 19 గురువారం. ఇది లీపు సంవత్సరమయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?
ఎ) ఆదివారం బి) శనివారం
సి) సోమవారం డి) బుధవారం
21. 2001 జనవరి 1 శుక్రవారం అయితే తదుపరి వచ్చే ఏ సంవత్సరంలో జనవరి 1 శుక్రవారమవుతుంది?
ఎ) 2001 బి) 2007 సి) 2008 డి) ఏదీకాదు
22. ఈ రోజు నవంబరు 14 గురువారం. ఇది లీపు సంవత్సరం. అయితే అయిదేళ్ల తరవాత ఇదే తేదీకి ఏ వారమొస్తుంది?
ఎ) బుధవారం బి) మంగళవారం
సి) గురువారం డి) ఏదీకాదు
23. గడియారంలో సమయం గం.1.30ని. అయితే నిముషాల ముల్లు, గంటల ముల్లు మధ్య కోణం?
ఎ) 180° బి) 120° సి) 135° డి) 140°
24. విక్రం 50 మీ ఉత్తరానికి నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 40 మీ నడిచాడు. మరల కుడివైపునకు తిరిగి 35 మీ నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 25 మీ నడిచాడు. చివరగా ఎడమవైపునకు తిరిగి 15 మీ నడిచాడు. అయితే ప్రస్తుతం విక్రం బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ తూర్పు బి) 15 మీ పడమర
సి) 15 మీ ఉత్తరం డి) 15మీ దక్షిణం
25. గడియారంలో సమయం గం.12.00 అయింది. గంటల ముల్లు తూర్పును చూపిస్తోందనుకొంటే గం3.30నిల సమయంలో నిముషాల ముల్లు ఏ దిక్కును సూచిస్తోంది?
ఎ) తూర్పు బి) ఉత్తరం సి) దక్షిణం డి) పడమర

26 - 30
A, B లు భార్యాభర్తలు. X, Y లు సోదరులు. A కుమార్తె K. Y తల్లి B. M తండ్రి Y. Z కుమార్తె M. F భార్య K. T కుమారుడు A. K కుమారుడు N. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి?
26. T కి B ఏమవుతారు?
ఎ) కోడలు బి) అత్తగారు
సి) మామగారు డి) ఏదీకాదు
27. M కి K ఏమవుతారు?
ఎ) మేనల్లుడు బి) మేనత్త
సి) మేనమామ డి) మేనకోడలు
28. Z కి A ఏమవుతారు?
ఎ) అత్తగారు బి) కోడలు
సి) అల్లుడు డి) మామగారు
29. X కి N ఏమవుతారు?
ఎ) మేనకోడలు బి) మేనమామ
సి) మేనల్లుడు డి) మేనత్త
30. B కి F ఏమవుతారు?
ఎ) అల్లుడు బి) కోడలు
సి) మేనల్లుడు డి) మేనకోడలు

31 - 35
1. ఒక కళాశాలలో A, B, C, D, E, F, G, H, I, J అనే పది పరీక్షలను వారం రోజుల్లో నిర్వహించదలిచారు. ఆదివారం సెలవు. ప్రతి రోజు ఒకటి/ రెండు పరీక్షలు జరుగుతాయి.
2. B పరీక్షతోపాటు మరో పరీక్ష ఉంటుంది. కాని గురువారం కాదు.
3. A తో పరీక్షలన్నీ మంగళవారం మొదలౌతాయి
4. చివరి రోజు, శుక్రవారంనాడు ఒక పరీక్ష మాత్రమే ఉంటుంది. శుక్రవారం నాడు J పరీక్ష నిర్వహిస్తారు.
5. H పరీక్ష, D తరవాత ఉంటుంది. D పరీక్ష, F తరవాత ఉంటుంది.
6. చివరి రోజున E పరీక్ష ఉంటుంది. J పరీక్ష తరవాతి రోజు G, సెలవు రోజుకి ముందు రోజు I పరీక్ష ఉంటాయి. ఈ సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి
31. సెలవు రోజుకి ముందు నిర్వహించే పరీక్షలు?
ఎ) D, B బి) G, I సి) H, C డి) ఏదీకాదు
32. H పరీక్ష రోజున ఉన్న మరో పరీక్ష?
ఎ) B బి) F సి) C డి) ఏదీకాదు
33. బుధవారం రోజున ఉన్న పరీక్ష?
ఎ) C, H బి) B, D సి) G, I డి) ఏదీకాదు
34. C పరీక్ష తరవాతి రోజు ఉండే పరీక్ష?
ఎ) E బి) F సి) J డి) ఏదీకాదు
35. మొదటి రోజు జరిగే పరీక్షలు?
ఎ) A, F బి) C, H సి) G, I డి) D, B
36. వినయ్ పడమరకు 80 మీ నడచిన తరవాత ఎడమవైపునకు తిరిగి 30 మీ నడిచాడు. మరల ఎడమకు తిరిగి 20 మీ నడిచాడు. చివరగా ఉత్తరానికి 110 మీ నడిచాడు. అయితే ఇప్పుడు వినయ్ బయలు దేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 100 మీ నైరుతి బి) 100 మీ వాయవ్యం
సి) 100 మీ ఈశాన్యం డి) 100 మీ ఆగ్నేయం

37 - 38
కింది పదాలకు అర్థవంతమైన రీతిలో సరైన క్రమాన్ని meaningful sequence of order తెలపండి
37. 1. Walls 2. Windows 3. Foundation
4. Roof 5. Room 6. Floor
ఎ) 3, 2, 5, 4, 1, 6 బి) 3, 1, 2, 4, 6, 5
సి) 3, 1, 2, 6, 4, 5 డి) 3, 1, 2, 4, 5, 6
38. 1. Rain 2. Rainbow 3. Child
4. Sun 5. Happy
ఎ) 1, 4, 2, 3, 5 బి) 1, 2, 3, 4, 5
సి) 1, 2, 4, 5, 3 డి) 1, 3, 4, 2, 3

సమాధానాలు

1) డి	7) ఎ	13) ఎ	19) సి	26) ఎ	33) బి
2) ఎ	8) సి	14) బి	20) ఎ	27) బి	34) సి
3) సి	9) బి	15) ఎ	21) బి	28) డి	35) ఎ
4) ఎ	10) ఎ	16) సి	22) ఎ	29) సి	36) బి
5) బి	11) సి	17) బి	23) సి	30) ఎ	37) బి
6) సి	12) బి	18) డి	24) ఎ	31) బి	38) ఎ
			25) డి	32) సి	

ఉద్యోగాలు

టిఎస్‌సిఎబి

తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ (టిఎస్‌సిఎబి)- ఆర్‌బిఐ/ నాబార్డ్ సహకారంతో కింది అయిదు డిసిసిబి బ్యాంకుల్లో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
డిసిసిబి బ్యాంకులు: హైదరాబాద్, మహబూబ్‌నగర్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.
వయసు: 55 ఏళ్లు మించరాదు
అర్హత: పీజీ/ సీఏ/ డిగ్రీ + సిఏఐఐబి/ డిబిఎఫ్/ డిప్లొమా(కో ఆపరేటివ్ బిజినెస్ మేనేజ్‌మెంట్)/ పీజీడిసిఆర్‌ఎస్ పూర్తిచేసి ఉండాలి. బ్యాంకింగ్ రంగంలో కనీసం ఎనిమిదేళ్లు మిడిల్/ సీనియర్ మేనేజ్‌మెంట్ కేడర్‌లో పనిచేసి ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తుఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు డౌన్‌లోడింగ్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
చిరునామా: Managing Director, TSCAB, Head Office, Troop Bazar, Hyderabad- 500001
వెబ్‌సైట్: www.tscab.org

స్కాలర్‌షిప్

టైమ్-క్యాట్ మాక్ టెస్ట్

మేనేజ్‌మెంట్ ఎంట్రెన్స్ టెస్ట్‌లకు శిక్షణ ఇచ్చే ప్రముఖ సంస్థ 'టైమ్' క్యాట్ ఔత్సాహికుల కోసం దేశ వ్యాప్తంగా ఆగస్టు 13న ఆల్ ఇండియా ఫ్రీ మాక్ టెస్ట్‌ను నిర్వహించనుంది. ఇన్విజిలేట్, నాన్ ఇన్విజిలేట్ పద్ధతుల్లో ఈ మాక్ టెస్ట్ ఉంటుంది. ఈ టెస్ట్‌లో చక్కని ప్రతిభ చూపిన వారికి 2017/18 క్యాట్ క్లాస్ రూమ్ ప్రోగ్రామ్, టెస్ట్ సిరీస్‌లపై ఫీజులో రాయితీ ఇస్తారు. అయితే ఈ అవకాశం ఇన్విజిలేట్ మోడ్‌ను ఎంపిక చేసుకున్న వారికి మాత్రమే వర్తిస్తుంది. రియల్ టైమ్ ఎగ్జామ్ ఎక్స్‌పీరియెన్స్ కల్పించేలా ఈ మాక్ టెస్ట్‌ను రూపొందించినట్లు టైమ్ క్యాట్ కోర్స్ డైరెక్టర్ రామనాథ్ కనకదండి తెలిపారు.
రిజిస్ట్రేషన్ లింక్:
http://www.time4education.com/local/articlecms/page.php?id=1030
వెబ్‌సైట్: www.time4education.com

మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

మానవ శరీరం


1. మానవ శరీరంలోని అతిపెద్ద గ్రంథి ఏది?
ఎ) అవటు గ్రంథి బి) క్లోమ గ్రంథి
సి) కాలేయం డి) పీయూష గ్రంథి
2. మానవ దేహంలోని అతి పెద్ద అవయవం ఏది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) అవటు గ్రంథి డి) గుండె
3. మానవ శరీరంలోని అంతర్గత అవయవాల్లో పెద్దది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) గుండె డి) పీయూష గ్రంథి
4. మానవ దేహంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) మూత్రపిండాలు బి) ప్లీహం
సి) క్లోమం డి) కాలేయం
5. మానవ శరీరంలో పొడవైన ఎముక ఏది?
ఎ) స్టెపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
6. మానవ శరీరంలోని చిన్న ఎముక ఏది?
ఎ) స్టపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
7. వయోజన మానవునిలో ఉండే మొత్తం ఎముకలెన్ని?
ఎ) 180 బి) 306 సి) 156 డి) 206
8. మానవునిలో ఉండే పక్కటెముకల సంఖ్య?
ఎ) 33 బి) 26 సి) 12 జతలు డి) 14
9. వయోజన మానవుని వెన్నుముకలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 33 బి) 26 సి) 22 డి) 14
10. మానవుని కపాలంలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 22 బి) 14 సి) 8 డి) 18
11. మానవుని పుర్రెలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 14 బి) 8 సి) 22 డి) 26
12. మానవుని ముఖ భాగంలో ఉండే ఎముకలు ఎన్ని?
ఎ) 14 బి) 22 సి) 8 డి) 30
13. మానవ శరీరంలోని థర్మోస్టాట్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైమస్ బి) కాలేయం
సి) హైపోథాలమస్ డి) ప్లీహం
14. మానవ శరీరంలో రక్తనిధి అని దేన్ని పిలుస్తారు?
ఎ) కాలేయం బి) ప్లీహం సి) గుండె డి) ఎముక
15. ఎర్రరక్త కణాల శ్మశానవాటిక అని దేన్ని అంటారు?
ఎ) ఎముక బి) గుండె సి) కాలేయం డి) ప్లీహం
16. మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
17. జ్ఞాపకశక్తిని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
18. కోపాన్ని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) ద్వారగోర్థం బి) హైపోథాలమస్
సి) అనుమస్తిష్కం డి) మస్తిష్కం
19. మెదడులోని ఏ భాగాన్ని అనుమస్తిష్కం అని అంటారు?
ఎ) ముందు భాగం బి) మధ్య భాగం
సి) వెనుక భాగం డి) హైపోథాలమస్
19. పోరాట, పలాయన హార్మోన్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైరాక్సిన్ బి) ఎపినెఫ్రిన్
సి) పారాథైరాక్సిన్ డి) ఇన్సులిన్
21. మాస్టర్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) పీయూష గ్రంథి బి) అవటు గ్రంథి
సి) క్లోమ గ్రంథి డి) అధివృక్క గ్రంథి

పోటీ పరీక్షల ప్రత్యేకం - బయాలజీ

22. ఆడమ్స్ ఆపిల్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) అవటు గ్రంథి(థైరాయిడ్) బి) పీయూష గ్రంథి
సి) అధివృక్క గ్రంథి డి) క్లోమం
23. కింది వాటిలో మిశ్రమ గ్రంథి ఏది?
ఎ) క్లోమం బి) కాలేయం సి) థైమస్ డి) పైవన్నీ
24. మూత్రపిండాలపై ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) క్లోమం
సి) అధివృక్క గ్రంథి డి) అవటు గ్రంథి
25. ఇన్సులిన్ హార్మోన్‌ను స్రవించే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) ప్లీహం డి) పీయూష గ్రంథి
26. మరుగుజ్జుల్లో తక్కువగా ఉండే హార్మోన్ ఏది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) పెరుగుదల హార్మోన్ డి) పైవన్నీ
27. 'క్రెటినిజం' వ్యాధి ఉన్న పిల్లల్లో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) థైరాక్సిన్ బి) ఇన్సులిన్
సి) వాసోప్రెసిన్ డి) ఎపినెఫ్రిన్
28. ప్రసవ సమయంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ ఏది?
ఎ) ఆక్సిటోసిన్ బి) ప్రొజెస్టిరాన్
సి) ప్రోలాక్టిన్ డి) ఈస్ట్రోజన్
29. రక్తంలో ఉండే పాస్ఫేట్ల స్థాయిని నియంత్రించే గ్రంథి?
ఎ) అవటు గ్రంథి బి) పార్శ్వ అవటు గ్రంథి
సి) పీయూష గ్రంథి డి) క్లోమ గ్రంథి
30. ఉరఃకుహరంలో ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) పీయూష గ్రంథి
సి) అవటు గ్రంథి డి) ఏదీకాదు
31. పేస్ మేకర్ ఏ అవయవానికి సంబంధించింది?
ఎ) గుండె బి) మూత్రపిండం
సి) కాలేయం డి) మెదడు
32. లింఫోసైట్ కణాలను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) థైమస్ డి) జఠర గ్రంథి
33. లాలాజల గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) టైలిన్
34. జఠర గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) అమైలేజ్
35. ఎంజైములు, హార్మోన్‌లను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) పీయూష గ్రంథి బి) కాలేయం
సి) క్లోమం డి) జఠర గ్రంథి
36. క్లోమ గ్రంథి స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) లైపేజ్ సి) అమైలేజ్ డి) పైవన్నీ
37. డయాబెటిస్ ఇన్ సిపిడస్ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) వాసోప్రెసిన్ డి) గ్లూకగాన్
38. టిటనీ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ లోపిస్తుంది?
ఎ) పారాథైరాక్సిన్ బి) థైరాక్సిన్
సి) ప్రోలాక్టిన్ డి) ఇన్సులిన్
39. మెదడులోని ఏ భాగాన్ని చిన్న మెదడు అని అంటారు?
ఎ) మస్తిష్కం
బి) అనుమస్తిష్కం
సి) హైపోథాలమస్
డి) ద్వారగోర్థం



40. వ్యాధికారక బ్యాక్టీరియాను చంపే రక్తకణాలు?
ఎ) రక్త ఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) తెల్లరక్త కణాలు డి) పైవన్నీ
41. వయోజన మానవుని శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 18 సి) 72 డి) 10
42. మెదడు : మెనింజెస్ :: ఊపిరితిత్తులు : ....
ఎ) వాయుగోణులు బి) క్షయ
సి) ప్లూరా డి) వృక్కాలు
43. హిమోసైటోమీటర్‌ను దేని కోసం ఉపయోగిస్తారు?
ఎ) రక్త పీడనం కొలిచేందుకు
బి) రక్తకణాలను లెక్కించేందుకు
సి) రక్తాన్ని శుద్ధి చేయడం కోసం
డి) గుండె పనితీరు తెలుసుకోవడం కోసం
44. ఎర్రరక్త కణం సగటు జీవితకాలం ఎన్ని రోజులు?
ఎ) 180 బి) 90 సి) 120 డి) 13
45. మానవునిలో ఉండే జ్ఞానదంతాలు ఎన్ని?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
46. కింది ఏ జంతువులో రథనికలు క్షీణించి ఉంటాయి?
ఎ) పులి బి) గేదె సి) కుక్క డి) ఏదీకాదు
47. మానవ శరీరంలోని అతిచిన్న కణం?
ఎ) అండం బి) నాడీకణం
సి) ఎర్రరక్తకణం డి) శుక్రకణం
48. ఏ అవయవం పనిచేయనప్పుడు డయాలసిస్ చేస్తారు?
ఎ) గుండె బి) ఊపిరితిత్తులు
సి) మూత్రపిండాలు డి) కాలేయం
49. పైత్య రసాన్ని స్రవించే గ్రంథి ఏది?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) థైమస్ డి) ప్లీహం



50. కింది వాటిలో జ్ఞానేంద్రియం కానిది?
ఎ) చర్మం బి) కన్ను సి) నాలుక డి) ఉండుకం
51. ఫారన్ హీట్ డిగ్రీల్లో మానవుని సాధారణ ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 37 బి) 72 సి) 98.4 డి) 104
52. ఎలర్జీ ఉన్న వ్యక్తి రక్తంలో ఏ కణాలు పెరుగుతాయి?
ఎ) రక్తఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) ఇసినోఫిల్స్ డి) లింఫోసైట్లు
53. ఆరోగ్యవంతుడైన మానవుని నాడీ పీడనం ఎంత?
ఎ) 72 బి) 120 సి) 40 డి) 18
54. బ్లడ్ బ్యాంకుల్లో రక్తాన్ని నిల్వ చేసేందుకు రక్తంలో కలిపే పదార్థం?
ఎ) సోడియం క్లోరైడ్ బి) సోడియం సిట్రేట్
సి) అమ్మోనియం క్లోరైడ్ డి) పైవన్నీ
55. మానవ గర్భావధి కాలం?
ఎ) 360 రోజులు బి) 270 రోజులు
సి) 180 రోజులు డి) 240 రోజులు

సమాధానాలు

		17) ఎ	27) ఎ	37) సి	47) డి
1) సి	9) బి	18) ఎ	28) ఎ	38) ఎ	48) సి
2) బి	10) సి	19) సి	29) బి	39) బి	49) ఎ
3) ఎ	11) సి	20) బి	30) ఎ	40) సి	50)డి
4) డి	12) ఎ	21) ఎ	31) ఎ	41) బి	51) సి
5) బి	13) సి	22) ఎ	32) సి	42) సి	52) సి
6) ఎ	14) బి	23) ఎ	33) డి	43) బి	53) సి
7) డి	15) డి	24) సి	34) బి	44) సి	54) బి
8) సి	16) డి	25) ఎ	35) సి	45) ఎ	55) బి
		26) సి	36) డి	46) బి	

JOBS ఉద్యోగాలు

పిజెటిఎస్‌ఎయు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్(ఎస్సీ& ఎస్టీ బ్యాక్‌లాగ్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 18
విభాగాలవారీ ఖాళీలు: అగ్రికల్చర్ 10, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ 5, హోం సైన్స్ 3
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

ఐటిబిపి

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపి)- సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21 (మహిళలకు 3, పురుషులకు 18)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.iitbpolice.nic.in
www.itbpolice.nic.in


విఎస్‌ఎస్‌సి

ఇస్రో ఆధ్వర్యంలోని విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్ (విఎస్‌ఎస్‌సి)- **టెక్నీషియన్ అప్రెంటిస్‌**ల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
మొత్తం ఖాళీలు: 158
విభాగాలవారీ ఖాళీలు: ఆటొమొబైల్ 8, కెమికల్ 25, సివిల్ 8, కంప్యూటర్ సైన్స్ 15, ఎలక్ట్రికల్ 10, ఎలక్ట్రానిక్స్ 40, ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీ 6, మెకానికల్ 46
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో మూడేళ్ల డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. అయితే 2015 ఏప్రిల్ తరవాత డిప్లొమా పూర్తిచేసినవారు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. శాండ్‌విచ్ డిప్లొమాస్/ ప్రైవేట్ డిప్లొమాస్/ షార్ట్ టర్మ్ కోర్సులు/ సర్టిఫికెట్ కోర్సులను పరిగణనలోకి తీసుకోరు.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 30 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నెలకు రూ.3542
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **ఇంటర్వ్యూ:** ఆగస్టు 19
వేదిక: Govt.polytechnic College, kalamassery, Ernakulam District, Kerala
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా www.mhrdnats.gov.in/ www.sdcentre.org వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలి.
వెబ్‌సైట్: http://www.vssc.gov.in/VSSC V4/images/

కొచ్చిన్ షిప్‌యార్డ్

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అప్రెంటిస్‌**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ **ఖాళీలు:** 72
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 12, మెకానికల్ 27, ఎలక్ట్రానిక్స్ 6, సివిల్ 12, కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి 8, సేఫ్టీ 3, మెరైన్ 2, నేవల్ ఆర్కిటెక్చర్ & షిప్ బిల్డింగ్ 2
అర్హత: సంబంధిత విభాగంలో బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.8,000
టెక్నీషియన్ అప్రెంటిస్ **ఖాళీలు:** 100
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 22, మెకానికల్ 28, ఎలక్ట్రానిక్స్ 8, ఇన్‌స్ట్రుమెంటేషన్ 7, సివిల్ 9, కంప్యూటర్ 6, కమర్షియల్ ప్రాక్టీస్ 20
అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.7,000
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.cochinshipyard.com/ career/ Notification

స్వచ్ఛతకు మారుపేరు


పరిశుభ్రంగా ఉన్న మరుగుదొడ్డి


నల్లాల వద్ద శుభ్రత

జాతీయ స్థాయి అవార్డుకు అంబారిపేట పాఠశాల

కథలాపూర్: అంబారిపేట ఉన్నత పాఠశాల జిల్లాకే ఆదర్శంగా నిలిచింది. స్వచ్ఛతకు మారదర్శిగా జాతీయ స్థాయి అవార్డుకు ఎంపికైంది. సర్వశిక్షణ అభియాన్ పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న స్వచ్ఛ పాఠశాల అవార్డును సొంతం చేసుకుంది. మారుమూల ప్రాంతంలో ఉన్న ఈ పాఠశాలలో 280 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధుల ప్రత్యేక చొరవ నేపథ్యంలో స్వచ్ఛతకు బాటలు పడ్డాయి. మరుగుదొడ్లు, తాగునీటి వసతి, పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచడంతోపాటు వృథా నీటి కోసం ఇంకుడు గుంత తవ్వి భూగర్భజలాల ఆవశ్యకతను గుర్తించి శభాష్ అనిపించుకుంటున్నారు.

మూడు సార్లు రాష్ట్ర, కేంద్ర బృందాల పర్యటన

అంబారిపేట పాఠశాలను రాష్ట్ర సర్వశిక్ష అభియాన్‌కు సంబంధించిన అధికార బృందం పలుమార్లు సందర్శించింది. పది నిమిషాల నిడివితో ఆడియో, వీడియో రూపొందించారు. విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయుల సమక్షంలో పాఠశాల పరిస్థితులను క్షుణ్ణంగా అధ్యయనం చేసి గతంలో రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపిక చేశారు. అయితే కేంద్ర స్థాయిలోనూ ఈ స్వచ్ఛ పాఠశాల అవార్డులు ఇస్తున్న క్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన విద్యాశాఖ రాష్ట్ర వ్యాప్తంగా 40 పాఠశాల ప్రతిపాదనలను కేంద్రానికి అందించారు. డీఈవో, సర్వశిక్షణ అభియాన్ ఎక్స్‌అఫిషియో ప్రాజెక్టు ఆఫీసర్ క్షేత్ర స్థాయి ఉన్న పరిస్థితులను నివేదించడంతో పాఠశాల జాతీయ స్థాయి అవార్డుకు ఎంపికైంది.

అందరి ప్రోత్సాహంతోనే అవార్డు

-రాజేంద్ర ప్రసాద్, హెచ్‌ఎం



పాఠశాల ఆవరణ పూర్తిగా పరిశుభ్రంగా ఉంచి ఆహ్లాదకర వాతావరణం కల్పించాలనే లక్ష్యం ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో నెరవేరింది. చెత్త లేకుండా విద్యార్థులు స్వచ్ఛందంగా అలవాటు చేసుకున్నారు. మధ్యాహ్న భోజనం, మరుగుదొడ్ల నిర్వహణ, శుద్ధజలం, ఇంకుడుగుంతల నిర్మాణం, మొక్కల పెంపకంపై అవగాహన కల్పించాం. అవార్డుకు ఎంపిక కావడం ఆనందంగా ఉంది.

● స్పీకర్ కుమారుడి వివాహ వేడుకల్లో చీఫ్‌విప్


స్వామివారి శేష వస్త్రం, ప్రసాదం అందజేస్తున్న చీఫ్‌విప్

ధర్మపురి: హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన రాష్ట్ర శాసనసభ స్పీకర్ సిరికొండ మధుసూధనాచారి కుమారుడి వివాహానికి ప్రభుత్వ చీఫ్ విప్, ధర్మపురి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్, దేవస్థానం చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు వధూవరులకు స్వామివారి శేషవస్త్రం, చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

● ప్రభుత్వ బాలికల కళాశాలలో 'ఫ్రెషర్స్' హంగామా



కోరుట్లలో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

కోరుట్ల: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఫ్రెషర్స్ వేడుకలు అలరించాయి. ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి ముగ్దుం మనోహర్, బాలుర కళాశాల ప్రిన్సిపాల్ జాఫర్ అలంఖాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ రఫియొద్దీన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ శైలజ, చేయూత స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు సనావోద్దీన్, రేగుల భూమానందం పాల్గొన్నారు.

● జగిత్యాల 108కు ఉత్తమ పురస్కారం

జగిత్యాల టౌన్: ఉత్తమ సేవలకు గుర్తింపు లభించింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జగిత్యాల 108 అందించిన సేవలకు ఉత్తమ పురస్కారం అందుకుంది. ప్రోగ్రాం మేనేజర్ పురస్కారాన్ని శుక్రవారం 108 సిబ్బందికి అందజేశారు. హైదరాబాద్‌లోని 108 కార్యాలయంలో రాష్ట్ర వ్యాప్తంగా 108 సేవలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 108 ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు, ఎమర్జన్సీ కేసులు, అంబులెన్స్‌ల పనితీరుపై పవర్‌పాయింట్ ప్రజెంట్ చేశారు. రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాతో పాటు రాజన్న సిరిసిల్ల జిల్లా సిబ్బంది పనితీరు బాగుందని గుర్తించారు. జగిత్యాలతో పాటు రాజన్న సిరిసిల్ల జిల్లాలకు పురస్కారాలను అందజేశారు. ప్రోగ్రాం మేనేజర్ ప్రభాకర్, చీఫ్ ఆపరేటర్ బ్రహ్మానందరావు, చీఫ్ రిజనల్ మేనేజర్ ఖలీద్ జగిత్యాల 108 కోఆర్డినేటర్ వసంతకుమార్‌కు పురస్కారాలను ప్రదానం చేశారు. రానున్న రోజుల్లో జిల్లాలో 108 సేవలను మరింత మెరుగుపరుస్తామని వసంత్‌కుమార్ పేర్కొన్నారు.

ధర్మపురిలో భక్తజన సందడి


సంతోషిమాత ఆలయంలో ఉద్యాపన పూజలు


మహాలక్ష్మి ఆలయంలో మహిళల కుంకుమ పూజలు

ధర్మపురి: ధర్మపురి క్షేత్రంలో శ్రావణ శుక్రవారం భక్తజన సందడి నెలకొంది. నవ దంపతులు గోదావరి నది పౌరోహితులతో సంకల్పాది పూజలు చేయించుకున్నారు. అనంతరం నదీ తీరాన సంతోషిమాత దేవాలయంలో ఉద్యాపన పూజలు జచేశారు. పురాతన మహాలక్ష్మి ఆలయంలో మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. వేంకటేశ్వరస్వామికి క్షీరాభిషేకం చేశారు. ఆలయం ఆవరణలో యాగశాల వద్ద కొందరు భక్తులు కుటుంబ సౌభాగ్యం కోసం లక్ష్మీ హవనం పూజల్లో పాల్గొన్నారు. స్థానిక లక్ష్మీ నృసింహస్వామి, అనుబంధ దేవాలయాలను సందర్శించిన భక్తులు స్వామి వారికి భక్తి శ్రద్ధలతో పూజలు జరిపి మొక్కులు చెల్లించుకున్నారు. . ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్‌శర్మ, అభిషేక్ పౌరోహితులు బొజ్జ సంపత్‌కుమార్, సంతోష్‌కుమార్, ఆలయ ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, ఆలయ ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి, నరసింహమూర్తి, యజ్ఞాచార్యులు కందాలై పురుషోత్తమాచార్యులు, అర్చకులు నేరెళ్ల శ్రీధరాచార్య, కొరిడె బాలకృష్ణ, మధ్వాచారి కపిల్ పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకరించండి..


నీటి పారుదల శాఖ మంత్రికి సమస్యలు వివరిస్తున్న సర్పంచులు

మేడిపల్లి: అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలని జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ నేతృత్వంలో మేడిపల్లి మండల సర్పంచులు రాష్ట్ర మంత్రులను కలిశారు. ఎత్తిపోతల పథకం ద్వారా మేడిపల్లి పెద్ద చెరువు నుంచి ఊర చెరువు నింపాలని, ఎల్లంపెల్లి ఎత్తిపోతలతో గోవిందారంలోని ఇందిరమ్మ చెరువు, గోవిందరాజుల చెరువు, ఒడ్యాడ్ ప్రాజెక్టు, వెంకట్రావుపేట, కాచారం, రంగాపూర్ ప్రాజెక్టులు నింపాలని నీటి పారుదలశాఖ మంత్రి హరీష్‌రావును కోరారు. వెంకట్రావుపేట ప్రాథమిక పాఠశాల భవనం, ఉన్నత పాఠశాలకు ప్రహరీ, రంగాపూర్, మేడిపల్లిలో పాఠశాల భవనాల నిర్మణానికి నిధులు మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఒడ్యాడ్ గ్రామ పంచాయతీ భవనం, మండలంలో సీసీ రోడ్ల నిర్మాణానికి కోటి రూపాలయలు మంజూరు చేయాలని పంచాయితీరాజ్ శాఖ కమిషనర్ నీతుకుమారి ప్రసాద్‌ను కోరారు. తమ విన్నపాలను మన్నించి మంజూరుకు సంబంధిత మంత్రులు హామీ ఇచ్చారని సర్పంచులు తెలిపారు. సర్పంచులు బొంగోని రాజాగౌడ్, అంగడి అనంద్, తోకల నర్సయ్య, దువ్వాసి ప్రమాల గంగధర్, బొయినిపెల్లి రాంమోహన్‌రావు, మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.